సంక్షుభిత వ్యవసాయానికి సమగ్ర సస్య చికిత్స

అగ్రిక్లినిక్ SM

సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 12 మే, 2016 పేజీలు: 64 వెల: ₹30/-

మామిడి కోత - అనంతరం తీసుకోవాల్సిన చర్యలు

పలు పంటలు, అంతర పంటలతో అలరిస్తున్న రైతు లక్ష్మణుడు

తిరుపతి డెయిరీ కళాశాల పాల ఉత్పత్తుల కేంద్ర విజయగాథ

ఆదర్శం... అంకిత భావంతో ఆకాశమే హద్దుగా 'నోవా' ఎదగాలి

వ్యవసాయ శాఖా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆకాంక్ష



అన్ని పంటలలో నాణ్యమైన అధిక దిగుబడికి

నోవా అగ్రిటెక్ వారి అద్భుత ఉత్పాదన

మిత్ర™

Mithr™

An ISO 9001:2008 Certified Company

తయారు చేయువారు మరియు మార్కెట్ చేయువారు:

నోవా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్

హైదరాబాద్ - 11

E-mail : info@novaagritech.com

...for better HARVEST

అగ్రిక్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
RNI APTEL / 2010 /34567

సంపుటి :6 సంచిక : 12 మే, 2016

ఎడిటర్
వీలూరి సాంబశివరావు, M.Sc., (Hort),
శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్

అసోసియేట్ ఎడిటర్
వై.వి. నరసింహారావు

బ్యూరో చీఫ్
ఎమ్. హేమసుందర్

డిజైనింగ్ & డి.టి.పి.
ఎమ్. ఆదినారాయణ (బాబు)
ఎమ్. మధుబాల

Printer, Publisher, and Owned by :
Yeluri Sambasiva Rao, M.Sc., (Hort)
MLA, Andhra Pradesh

Printed at Prajasakthi Daily Printing Press
M.B. Bhavan, RTC 'X' Roads, Hyderabad - 20.

Published at :
Plot No. 5, MJR Residency, Vittal Nagar,
Chinatokatta, New Bowenpally,
Secunderabad - 11. A.P. India

Editor :
Yeluri Sambasiva Rao, M.Sc., (Hort)
MLA, Andhra Pradesh

Editorial & Marketing Office :
Kisan Media Innovations Pvt. Ltd.
Plot No. 5, MJR Residency, Vittal Nagar,
Chinatokatta, New Bowenpally,
Secunderabad - 11. A.P. India
Phone : 040-40206238, Fax :040-27957081
E-mail : agriclinic.org@gmail.com
kisanmediainnovations@gmail.com

No Part of this magazine can be reproduced, limited or transmitted in any form, including electronic, mechanical, photo copying, recording or any information stage retrieval system or extracted in any way without permission from the publisher. Views expressed in the magazine need not necessarily be those of the Editor / Publisher

చదవండి! చదివించండి!!

అగ్రిక్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

Visit us at : www.agriclinic.org

సంపాదకీయం

నీటి నిల్వపై నిర్లక్ష్యాన్ని భవిత క్షమించదు

మానవ మనుగడకు అత్యవసరమైనది నీరు. తాగు, సాగు నీరు లేని ప్రకృతి నరక ప్రాయమైనదని మార్చి, ఏప్రిల్ నెలల్లో అనుభవిస్తున్న భూతాపాన్ని బట్టి ఎవరైనా ఇట్టే గ్రహించగలరు. మే నెల ప్రారంభం కాలేదు. రోహిణి ఇంకా ఎంతో దూరంలో ఉంది. ఇప్పుడే రోళ్ళు పగలడం కాదు, రైలు పట్టాలు సైతం ఉష్ణతాపానికి కరిగిపోతున్నాయి. నిన్న, మొన్న వరంగల్ జిల్లాలో ప్రధానమైన జాతీయ రైల్వే రహదారిలో భయంకరమైన ఉష్ణతాపానికి నిటారుగా ఉండే రైలు పట్టాలు కరిగి వంకర తిరిగిపోయాయంటే ఇక మానవ శరీరాలకు ఎంత హాని జరుగుతుందో ఎవరైనా ఇట్టే గ్రహించగలరు. ప్రళయ భయంకరమైన వడ గాడ్పులు, ఊపిరాడనంతగా ఉక్కపోత మానవ శరీరాలకు పెడుతున్న పరీక్షలు ఇంకా ఎంతకాలం భరించాలి. చెట్లను నాశనం చేసి, అడవులను మన అవసరాలకు నరికి వేసి, పంట పొలాలను మౌలిక సౌకర్యాలకు, విమానాశ్రయాలకు, నగరాలు, పట్టణాల అవసరాలకు బలి చేస్తూ, కాంక్రీట్ జనారణ్యాన్ని విస్తరింపచేస్తూ ఎన్నాళ్ళు ఈ జీవ వైవిధ్యాన్ని కలుషితం చేసే ప్రకృతితో పరిహాసాలను ఆడుకుందాం. సకలజనులారా! మేల్కొనండి. పచ్చదనం కోసం, ఆకు పచ్చ విప్లవం కోసం భుజం భుజం కలిపి నడిచే రోజు వచ్చింది. పదండి పోదాం! మరో ఆకు పచ్చ నవలోకం నిర్మాణం కొరకు. ప్రకృతిని ఆరాధిస్తూనే, అన్వేషిస్తూనే ఇంతకాలం మానవుడు తన గమనాన్ని, మనుగడను కాపాడుకుంటున్నాడు. గుక్కెడు మంచినీళ్ళకు కరువు ఏర్పడిన నేపథ్యంలో ప్రకృతి మాత వరమైన వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు, ప్రతి చుక్కను పొలాలు, జనాల దాహార్తిని తీర్చడానికి వినియోగించుకోవడంలో నైపుణ్యం, చిత్తశుద్ధిని ప్రదర్శించాలి. 'నీరు పల్లమెరుగు.. నిజం దేవుడెరుగు' అనే నానుడిని సార్థకం చేసుకునేందుకు ఇంకుడు గుంతలను వీలైనచోట్ల వీలైనన్ని ఏర్పాటు చేసుకోవాలి. 'పొలాలనన్ని... హలాలదున్ని ఇలాతలంలో హేమం పిండేందుకు' నీటి కుంటలు, ఫాంపాండ్స్ లేదా రిజర్వాయర్లను నిర్మించుకోవాలి. ప్రకృతి ప్రకోపాన్ని చల్లబరచి గంగమ్మ తల్లి...రా.... లేచిరా అంటూ జలం ఉప్పొంగి పాతాళ గంగ పైపైకి ఉబికివచ్చేటట్లు కరువును జయించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న పథకాలను రైతులు సకల జనాలు వినియోగించుకోవాలి. కాంటూరు కందకాలు, వీలైన చోటల్లా చెక్ డ్యాంలు, ఒకే నీటి వనరుతో అనేక పంటలు, చేపల చెరువుల్లో సంచార పంటలు వంటి అనేక విధానాల ద్వారా వ్యవసాయాన్ని సుజల సాయంగా దిద్దు కోవాలి. తక్కువ నీటితో, తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట పండించేందుకు వీలైన ప్లాస్టిక్ కల్చర్, బిందు, తుంపరల సేద్యంపై అవగాహనకు రావాలి. వర్షాధార పంటలను, ఎడారి పంటలను అందుబాటులోకి తెచ్చుకోవాలి. జల కాలుష్యాన్ని, వాయు కాలుష్యాన్ని, భూమి స్వభావాన్ని హరించే రసాయనాల కాలుష్యాన్ని నివారించడానికి ప్రయత్నాలు తీవ్రతరం కావాలి. భూమిలో నీటి నిల్వలు పెరగడానికి, మొక్కలు సహజ సిద్ధంగా పచ్చగా ఉండేందుకు తమ బలిష్టమైన వేరు వ్యవస్థ ద్వారా నీటిని సంగ్రహించడానికి, నీటి వనరును దాచి పెట్టడంతో పాటు కోతను నివారించడం, మనకు కావలసిన ఆక్సిజన్ అందించేందుకు ఏర్పాటు చేసుకున్న వ్యవస్థను కలిగి ఉండడం ద్వారా మానవ మనుగడకు వాటి అవసరమెంత ఉందో గుర్తింపచేయడానికి ప్రయత్నాలు జరగాలి. మొక్కలు ఉన్న చోటే జీవవైవిధ్యం కలిగి ఉండడం, పచ్చదనానికి, వేసవి తాపం తీరడానికి ఉష్ణోగ్రత నియంత్రణకు మొక్కల అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకునే చైతన్యాన్ని కలిగించాలి. ఎల్‌నినో ఇతర వాతావరణ పరిస్థితులపైన అవగాహన కలిగిఉండేందుకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛందసంస్థలు కృషి చేయాలి. క్యుములో నింబస్ మేఘాల వల్ల చెన్నైలో జరిగిన బీభత్సం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో భూమి కుంగిపోవడం వంటి వైపరీత్యాలను మరెన్నింటినో చూడవలసిన పరిస్థితులు ఏర్పడక ముందే అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని, తగిన సంఖ్యలో చెట్లు నాటుకొని పర్యావరణ హితానికి నేను సైతం సమిధనవుతానని ఆకుపచ్చ సమాజ నిర్మాణానికి అంకితమవుదాం...

వీలూరి సాంబశివరావు

విషయ సూచిక

1. పండ్ల తోటల్లో సూక్ష్మ పోషకాల లోపాలు – సవరణ 5
2. వేసవి దుక్కులతో రైతులకు కలిగే ప్రయోజనాలు 8
3. భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానం 9
4. మొక్కజొన్న గింజలు ఒలిచే యంత్ర పరికరాలు 12
5. పందిరి (తీగ) కూరగాయల్లో పురుగుల సమస్య వాటి నివారణ పద్ధతులు 13
6. వేసవి తాపం – పాడికి శాపం 15
7. 'సోర్‌సాప్' (యాంటీ క్యాన్సర్ ఫ్రూట్) సాగులో మెలకువలు 17
8. మామిడి కోత – అనంతరం తీసుకోవాల్సిన చర్యలు 19
9. నిమ్మ ధర పోటెత్తింది – రైతు ఆనందం వెల్లివిరిసింది 24
10. ఆక్వా సాగులో నూతన విధానాలు 25
11. చింత చెట్టు – వైద్య పరమైన ఉపయోగాలు 30
12. సమస్య – పరిష్కారం 32
13. తిరుపతి డెయిరీ కళాశాల పాల ఉత్పత్తుల కేంద్ర విజయగాథ 'చదువుతోనే సంపాదన' కార్యక్రమంతో విద్యార్థులకు ఊరట 35
14. మిరపలో చీడపీడల నివారణ 39
15. జాతీయ ఇ-ట్రేడింగ్‌లోకి 44 తెలంగాణ మార్కెట్లు నేరుగా నిజామాబాద్ మార్కెట్‌తో మోది ముచ్చట్లు 44
16. నేల ఎంత మంచిదో... నీరంత గొప్పది! 46
17. అన్నీ ఉన్నా... అల్లుడి నోట్లో శని ఉన్నట్లుగా... మామిడి రైతుకు అన్నీ కష్టాలే 48
18. ఆయిల్ పామ్‌కు కేంద్ర మద్దతు ధర సాగులో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం శుభ సూచకమా? 53
19. పలు పంటలు, అంతర పంటలతో అలరిస్తున్న రైతు లక్ష్మణుడు 55
20. ఔషధ మొక్కల నగరిగా అమరావతి కేంద్ర మంత్రిని కలిసిన విజయవాడ ఆయుర్వేద అధ్యాపక బృందం 58
21. ఆదర్శం... అంకిత భావంతో ఆకాశమే హద్దుగా 'నోవా' ఎదగాలి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆకాంక్ష 59

నేలలో సహజంగా కొన్ని పోషక పదార్థాలు ఉంటాయి. వీటితో పాటుగా నేలలో మనం వేసిన సేంద్రియ ఎరువులు, రసాయనిక ఎరువుల్లోని పోషకాలను కూడా మొక్కలకు అందచేసి పంట దిగుబడిని పెంచడానికి దోహదపడతాయి. కాబట్టి నేలలోని భూసారాన్ని తరచూ తెలుసుకోవడం అవసరం.

9 భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానం

సోర్‌సాప్ అనోనా ప్రజాతిలోకెల్లా అతి పెద్ద ఫ్రూట్‌ను ఉత్పత్తి చేస్తుంది. సోర్‌సాప్ ఫ్రూట్‌ను గుజ్జు రుచి ఆధారంగా తియ్యని, పుల్లని రకాలుగా, కాయ ఆకారం ఆధారంగా గుండ్రని హార్ట్, ఒబ్లాంగ్ రకాలుగా వర్గీకరించవచ్చు.

17 'సోర్‌సాప్' (యాంటీ క్యాన్సర్ ఫ్రూట్) సాగులో మెలకువలు

2009 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఇచ్చిన అనుమతి మేరకు కోస్టల్ ఆక్వా అథారిటీ పర్యవేక్షణలో సాగును నియంత్రిస్తూ దీనిపై కాకినాడలోని మత్స్య పరిశోధనా స్థానంలో పరిశోధనలు జరిపేందుకు నిర్ణయించారు. ఆ పరిశోధనా సంస్థ అధిపతి డాక్టర్ చాముండేశ్వరీ దేవి ఆధ్వర్యంలో రొయ్యల సాగుపై సూచనలను ప్రచురిస్తున్నాం.

25 ఆక్వా సాగులో నూతన విధానాలు

భారీ పెట్టుబడి, అధిక సంఖ్యలో కూలీలకు ఉపాధి కల్పించే మిరప పంటను రైతులు లక్షలు ఖర్చుపెట్టి సాగు చేస్తారు. అయితే తరచుగా చీడపీడలు, తెగుళ్ళు సోకి, చివరిలో కోత సమయంలో అప్లోటాక్సిన్ అనే బూజు పురుగు వల్ల రైతులు విపరీతంగా నష్టపోతున్నారు.

39 మిరపలో చీడపీడల నివారణ

ఒకవైపు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో మామిడి దిగుబడి బాగా తగ్గిపోయింది. మరోవైపు కాయలు పండేందుకు కాల్షియం కార్బైడ్‌ను వినియోగించడం పై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఇటు రైతులు, అటు కొనుగోలు దారులు ఆందోళన చెందుతున్నారు.

48 అన్నీ ఉన్నా... అల్లుడి నోట్లో శని ఉన్నట్లుగా... మామిడి రైతుకు అన్నీ కష్టాలే

రైతు సంక్షేమమే ధ్యేయంగా, వాణిజ్యాన్ని ప్రజాహితంగా నిర్వహిస్తున్న నోవా గ్రూపు సంస్థలు 9 సంవత్సరాల్లో అనూహ్యరీతిలో అభివృద్ధి చెందడం ముదావహమని వ్యవసాయ శాఖా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏప్రిల్ 17న నోవా అగ్రిసైన్సెస్ ప్రై. లిమిటెడ్ ఉత్పత్తులను ప్రారంభిస్తూ జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

59

పండ్ల తోటల్లో సూక్ష్మపోషకాల లోపాలు-సవరణ

పండ్ల చెట్ల పెరుగుదలకు ప్రధాన పోషకాలతోపాటు సూక్ష్మపోషకాలు చాలా ముఖ్యం. అయితే సూక్ష్మపోషకాలు చాలా తక్కువ మోతాదులో అవసరమవుతాయి. తక్కువ మోతాదే కదా అని చాలా వరకు వీటిని వదిలేస్తారు. అందుకే ఎన్ని ప్రధాన పోషకాలు వాడినాగాని దిగుబడులు పెరగకపోవచ్చు. ప్రధాన పోషకాలు అందుబాటులో ఉన్నా సూక్ష్మపోషకాల లోపాలు ఉంటే దిగుబడులు తగ్గుతాయి. అందువల్ల సూక్ష్మ పోషకాల లోపాలు ఉంటే వాటిని సాధ్యమైనంత వరకు నేలల్లోనే వాటికి సంబంధించిన ఎరువులు వేసుకొని లోపాలు పంటలపై రాకుండా నివారించుకోవాలి. జింకు, ఇనుము, బోరాన్, మాలిబ్డినం, మాంగనీసు, రాగి, క్లోరిన్ ధాతువులు సూక్ష్మపోషకాల కోవకు చెందుతాయి.

అరటిలో సూక్ష్మపోషకాల లోపాలు - సవరణ

1. జింకు ధాతు లోపం :

ఆకుల ఈనెల వెంబడి తెల్లని చారలు ప్రారంభమై ఆకులు వాలిపోయినట్లు కనపడతాయి. ఆకుల అడుగు భాగాన ముదురు ఊదా రంగు ఏర్పడుతుంది.

సవరణ :

ఒక్కో మొక్కకు 10 గ్రా. జింకు సల్ఫేటు భూమిలో వేయాలి. ఆకులపై 2 గ్రా. జింకు సల్ఫేటును లీటరు నీటిలో కలిపి 10 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలి.

2. బోరాన్ ధాతు లోపం :



ఆకులు ఈనెలు ఉబ్బెత్తుగా ఉండి ఆకులు బిరుసుగానూ, పెళుసుగాను ఉంటాయి. ఆకులపై నిలువుగా పెద్ద ఈనెకు సమాంతరంగా చారలు ఏర్పడతాయి.

సవరణ :

0.1శాతం బొరాక్సు మందును ఆకులపై 10 రోజుల తేడాతో రెండుసార్లు పిచికారి చేయాలి.

3. ఇనుము ధాతు లోపం :

లేత ఆకులు తెలుపు చారలతో ఉంటాయి. ధాతు లోపం అధికంగా ఉన్నపుడు లేత ఆకులు పూర్తిగా తెలుపు రంగుకు మారి క్రమేపి ఎండిపోతాయి. ఎదుగుదల తగ్గిపోతుంది.

సవరణ :

అన్నబేధి 5 గ్రా. + నిమ్మ ఉప్పు 2.5 గ్రా చొప్పున 1 లీ. నీటికి కలిపి అరటి ఆకులు పూర్తిగా తడిచేలా 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

4. మాంగనీసు ధాతు లోపం :

ముదురు ఆకులపై నిర్ణీత ఆకారం లేని పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. రోజులు గడిచిన కొద్దీ పసుపు రంగు మచ్చలు మధ్యలో ఎండిపోతాయి. లోపం తీవ్రమైనపుడు ఆకులు పూర్తిగా ఎండిపోతాయి. పిలకల లేత ఆకులు ఆకుపచ్చ చారలతో కూడిన తెలుపు వర్ణం కలిగి ఉంటాయి. లోపం తీవ్రమైనపుడు లేత తెలుపు రంగు ఆకులు ఎండిపోతాయి, పిలక, తల్లి చెట్టు ఎదుగుదల ఆగిపోతుంది.

మామిడిలో సూక్ష్మపోషక లోపాలు - సవరణ

1. జింకు ధాతు లోపం :

ఆకులు చిన్నగా మారి సన్నబడి, పైకి లేదా కిందకి ముడుచుకు పోతాయి. కణుపుల మధ్య దూరం తగ్గిపోయి ఆకులు గుబురుగా తయారవుతాయి. సమస్య తీవ్రమైనపుడు మొక్క పెరుగుదల క్షీణించి, పాలిపోయి, చనిపోతాయి. జింక్ లోపం సాధారణంగా చౌడు నేలల్లో ఎక్కువగా ఉంటుంది.

సవరణ :

జింకు సల్ఫేట్ 1-2 శాతం పూత సమయంలో ఒకసారి, తిరిగి ఒక నెల తర్వాత పిచికారి చేయాలి.

2. ఇనుము ధాతు లోపం :

ఆకులు పత్ర హరితాన్ని కోల్పోయి తెల్లగా పాలిపోతాయి. ఆకులు చిన్నవిగా వస్తాయి. లోపం తీవ్రమైన కొలది ఆకులు పైనుండి కిందకు ఎండి పోతాయి. ఇది సున్నపు నేలల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

సవరణ :

ఐరన్ సల్ఫేటు 2.5 గ్రా చొప్పున లీటరు నీటికి కలిపి 2 వారాల వ్యవధిలో పిచికారి చేయాలి.

3. బోరాన్ ధాతు లోపం :

ఆకులు కురుచగా, పెళుసుబారుతాయి. కాయదశలో కాయలు పగుళ్ళు చూపుతాయి. పూత రాలిపోయి దిగుబడులు తగ్గుతాయి.

సవరణ :

ప్రతి మొక్కకు 100 గ్రా బొరాక్స్‌ని భూమిలో వేయాలి.

4. రాగి ధాతు లోపం :

ఇది ఎక్కువగా చిన్న మొక్కలలో కనపడుతుంది. నత్రజని అధికంగా వాడటం వల్ల కూడా ఈ లోపం వస్తుంది. పెద్దగా వేలాడుతూ ఉండే కొమ్మలపై వచ్చిన లేత చిగురు కొమ్మలు బలహీనంగా ఉంటాయి. క్రమేపి ఆకులు రాలిపోతాయి.

సవరణ :

కాపరు ఆక్సిక్లోరైడ్ 0.3 శాతం 2 వారాల వ్యవధిలో పిచికారి చేయాలి.

ద్రాక్షలో సూక్ష్మపోషకాల లోపాలు - సవరణ

1. జింకు ధాతు లోపం :

దీని లోపం ముఖ్యంగా లేత ఆకుల మీద కనిపిస్తుంది. ఆకులు చిన్నవిగా, సన్నగా ఉండి ఈనెల మధ్య పచ్చదనాన్ని కోల్పోతాయి.

లోపం తీవ్రంగా ఉన్నపుడు ఆకుల తొడిమలు వెడల్పుగా తయారవుతాయి. ద్రాక్ష గుత్తులలో పరిపక్వతకు రాని చిన్న చిన్న పండ్లు ఏర్పడతాయి.

సవరణ :

2 గ్రా జింకు సల్ఫేటు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

2. ఇనుప ధాతు లోపం :



ఈనెల మధ్య పత్రహరితాన్ని కోల్పోతాయి. తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు ఆకులు పాలిపోతాయి. కొమ్మలు పొట్టిగా వస్తాయి. ద్రాక్ష గుత్తులు పలుచుగాను, చచ్చు పండ్లతో ఉంటాయి.

సవరణ :

ఐరన్ సల్ఫేట్ 2.5 గ్రా. 1 లీటరు నీటికి, నిమ్మ ఉప్పు 0.5 గ్రా చొప్పున కలిపి పిచికారి చేయాలి.

3. బోరాన్ ధాతు లోపం :

దీని లోపం ముఖ్యంగా లేత ఆకులపైన కన్పిస్తుంది. దీనివల్ల ఆకులు వంకరగాను, పెళుసుగాను తయారవుతాయి. పూల గుత్తులు ఎండిపోతాయి. ద్రాక్ష గుత్తులు గిడస బారిన పండ్లుగా ఉంటాయి.

సవరణ :

బొరాక్స్ 1–2 గ్రా. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

4. మాంగనీసు ధాతు లోపం :

ముందుగా ఈనెల మధ్య పత్రహరితాన్ని కోల్పోతాయి. లేత ఆకులు పసుపు పచ్చగా మారతాయి. ముదురు ఆకులు ఎర్రగా మారతాయి. ఆకులపై పసుపు / ఎర్రని మచ్చలు కనిపిస్తాయి. గుత్తులు ఆలస్యంగా పక్వానికి వస్తాయి.

సవరణ :

మాంగనీస్ సల్ఫేటు 0.2 – 0.5 శాతం పూతకు ముందు ఒకసారి, పూత తర్వాత రెండు సార్లు పిచికారి చేయాలి.

జామలో సూక్ష్మపోషకాల లోపాలు – సవరణ

1. జింకు ధాతు లోపం :

ఈనెల మధ్య పత్రహరితం కోల్పోయినట్లు కనపడి, ఆకులు మరీ చిన్నవిగా వస్తాయి.

సవరణ :

లీటరు నీటికి 2 గ్రా. జింకు సల్ఫేటు కలిపి పిచికారి చేయాలి.

2. బోరాన్ ధాతు లోపం :

పెరుగుదల తగ్గిపోతుంది. లేత ఆకుల మీద ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఆకులు మందంగా అవుతాయి. ఆ తరువాత వంకరగా తిరిగి, పలుచగా అవుతాయి.

సవరణ :

బొరాక్సు 0.5 శాతం రెండు వారాల వ్యవధిలో పిచికారి చేయాలి.

చీని, నిమ్మలో సూక్ష్మపోషకాల లోపాలు – సవరణ

1. బహు ఉప పోషక పదార్థ లోపాలు :

సున్నం అధికంగా గల నేలల్లో చీని, నిమ్మ పండ్ల తోటలకు జింకు, ఇనుము, బోరాన్ ఇత్యాది బహు ఉప పోషక పదార్థ లోపాలు ఉమ్మడిగా ఒకేసారి పంట మీద కనిపిస్తాయి.

సవరణ :

10 లీ. నీటికి 50 గ్రా. జింకు సల్ఫేటు, 20 గ్రా. అన్నబేధి, 20 గ్రా. మాంగనీసు సల్ఫేటు, 10 గ్రా బొరాక్స్, 60 గ్రా. కాల్షియం కార్బొనేట్ కలిపి సంవత్సరంలో నాలుగు సార్లు (జూన్–జులై, జనవరి–ఫిబ్రవరి మాసాల్లో) పిచికారి చేయాలి.

– బి. మంజువాణి, బి. విమల,
ఉద్యానశాఖ, రాజేంద్రనగర్, హైదరాబాద్,
ఫోన్ : 8985191057

వేసవి దుక్కులతో రైతులకు కలిగే ప్రయోజనాలు

ఖరీఫ్, రబీ దాదాపు ముగియడంతో రైతులకు పంటలన్నీ చేతికందడం, వేసవి కాలం ప్రారంభమవడంతో పాలం పనుల్లో కాస్తంత ఉపశమనం కలుగుతుంది. ఇలాంటి తరుణంలో చాలా ప్రాంతాల్లో రైతు సోదరులు ఖరీఫ్ లేదా రబీ పంట తీసుకున్న తర్వాత మళ్ళీ వర్షాకాలం వరకు భూమిని దున్నకుండా వదిలివేయడం వల్ల కలుపు మొక్కలు పెరిగి భూమిలోని నీటిని, పోషక పదార్థాలను గ్రహించి భూమిలో సత్తువ లేకుండా చేస్తున్నాయి. దీనివల్ల భూసారం తగ్గిపోవడమే కాకుండా నీరు భూమిలోని లోపలి పొరల నుండి గ్రహించబడి ఆవిరైపోతుంది.

ప్రయోజనాలు :

పంటకోత అనంతరం పొలాన్ని అలా వదిలివేయకుండా వర్షాలకు ముందే భూమిని దున్నడం వల్ల తొలకరి వర్షాలు పడగానే నీరు భూమిలోకి ఇంకి భూమి కోతకు గురికాకుండా ఉంటుంది. లోతు దుక్కుల వల్ల భూమి పై పొరలు కిందికి, కింది పొరలు పైకి తిరగబడి నేల సారవంతంగా మారుతుంది. ఇలా చేయడంవల్ల భూమిలో తేమ శాతం పెరిగి, భూసార అభివృద్ధి, పురుగులు, తెగుళ్ళ యాజమాన్యం, కలుపు మొక్కల నివారణ వగైరా ప్రయోజనాలు సమకూరుతాయి.

భూసారాభివృద్ధి, తేమశాతం పెరుగుదలలో కీలకపాత్ర :

వేసవి దుక్కులు లోతుగా, వాలుకు అడ్డంగా దున్నుకోవాలి. వాలుకు అడ్డంగా దున్నుకోవటం వల్ల వాన నీరు భూమిలోకి ఇంకేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడడంతోపాటు భూమి తక్కువ తేమను గ్రహించి నిల్వ చేసుకొనే సామర్థ్యం పెరుగుతుంది. దీని ప్రభావం పంట దిగుబడి మీద కేంద్రీకృతమవుతుంది.

వేసవి దుక్కులు దున్నేముందు పొలంలో గొర్రెలను, పశువుల మందలు తోలటం వల్ల అవి విసర్జించే వ్యర్థాలు భూమిలోకి చేరి సేంద్రియ పదార్థం తయారై అది భూసార వృద్ధిలో ఎంతగానో ఉపయోగపడుతుంది.

వేసవి దుక్కులు దున్నే ముందు పశువుల పెంట పోగు, కంపోస్టు ఎరువు, చెరువులోని మట్టిని వెదజల్లడం వల్ల సారవంతమైన పంట దిగుబడి పెరగడంతోపాటు తేమ శాతం కూడా పెరుగుతుంది.

సాధారణంగా రైతులు పంట చేతికందగానే పంటల నుండి వచ్చే ఎండు ఆకుల చెత్త, చెదారం వల్ల కాల్చివేయకుండా అవకాశమున్నవారు లోతు దుక్కులు చేయడం వల్ల పంట చెత్త, చెదారం, ఎండు ఆకులు నేల పొరల్లో కలిసిపోయి చీకి ఎరువుగా మారి భూసారం పెరిగి పంటకు కావాల్సిన పోషక పదార్థాలు పుష్కలంగా లభిస్తాయి.

వేసవి దుక్కులతో పురుగులు, తెగుళ్ళ నివారణ :

వేసవి కాలంలో చాలా వరకు భూమి ఖాళీగా ఉంటుంది. అలాంటి సమయంలో పంటలను ఆశించే అనేక రకాల పురుగులు పంటకోత దశల్లో వాటి నిద్రావస్థ దశలను నేలలో, చెత్తచెదారంలో, కొయ్యకాడల్లో గడుపుతాయి. తెగుళ్ళను కలుగజేసే శిలీంధ్రాలు మొదలైనవి భూమి లోపల ఆశ్రయం పొందుతాయి.

వీటి శిలీంధ్ర బీజాలు భూమిలో నిల్వ ఉంటాయి. వేసవి లోతు దుక్కుల వల్ల నిద్రావస్థ దశలో భూమిలో ఉన్న చీడ పురుగుల కోశాలు గుడ్లు, లార్వాలు, గుడ్లను పక్షులు, కొంగలు, కాకులు తిని నాశనం చేస్తాయి. అదే విధంగా వేసవి దుక్కులవల్ల భూమి లోపల పొరల్లో ఉన్న శిలీంధ్ర బీజాలు మట్టితోపాటు నేలపైకి వస్తాయి. ఇవి అధిక ఉష్ణోగ్రతకు గురై వ్యాధి కలుగజేసే శక్తిని కోల్పోతాయి.

వేసవి దుక్కులతో కలుపు నిర్మూలన :

సాధారణంగా పంట లేని సమయంలో కలుపు మొక్కలు పెరుగుతాయి. ఈ కలుపు మొక్కలు నేలలోని నీరు, పోషకాలను ప్రత్యక్షంగా గ్రహించి పంట దిగుబడిని తగ్గిస్తాయి. అదేవిధంగా అనేక రకాల పురుగులకు, శిలీంధ్రాలకు ఆశ్రయాన్ని కల్పించడం ద్వారా పరోక్షంగా పంట నష్టానికి కారణమవుతాయి. కాబట్టి వేసవి లోతు దుక్కుల వల్ల లోతుకు పాతుకుపోయిన కలుపు మొక్కలు వాటి విత్తనాలు నేలపై పొరల్లోకి చేరటం వల్ల అధిక ఉష్ణోగ్రతకు గురై నశిస్తాయి. దానివల్ల తదుపరి పంటలో కలుపు తాకిడి తక్కువగా ఉంటుంది.

- డా. ఆర్. శ్రీనివాసరావు, శాస్త్రవేత్త, డా. జె. హేమంత కుమార్, కో ఆర్డినేటర్
డాట్ సెంటర్, ఖమ్మం, 9989623813

భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానం

వివిధ పంటల్లో అధిక దిగుబడులు పొందడానికి యాజమాన్య పద్ధతులతో పాటు, సిఫార్సుచేయబడిన మోతాదులో రసాయనిక ఎరువులను వాడాలి. రైతులు తాము పండించవలసిన పంటలకు సరిపడే మోతాదులో ఎరువు వేయకపోవడం, తక్కువగా కానీ లేదా ఎక్కువగా కానీ ఎరువులు వేస్తున్నారు. పంటకు కావలసిన పోషక పదార్థాలు భూసార పరీక్ష చేయకుండానే వేయడం అంటే డాక్టరు వద్ద పరీక్ష చేయించుకోకుండానే మందులు తీసుకోవడం లాంటిది. అందువల్ల రైతులు పంటలు వేసే ముందు తమ తమ పొలాల భూసార వివరాలు తెలుసుకొని, పంటకు తగిన మోతాదులో రసాయనిక ఎరువులను సిఫార్సు ప్రకారం సరైన పద్ధతిలో సరైన సమయంలో వేసుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు పొందవచ్చు.

భూసార పరీక్ష అంటే ఏమిటి ?

నేలలో సహజంగా కొన్ని పోషక పదార్థాలు ఉంటాయి. వీటితో పాటుగా నేలలో మనం వేసిన సేంద్రియ ఎరువులు, రసాయనిక ఎరువుల్లోని పోషకాలను కూడా మొక్కలకు అందచేసి పంట దిగుబడిని పెంచడానికి దోహదపడతాయి. కాబట్టి నేలలోని భూసారాన్ని తరచూ తెలుసుకోవడం అవసరం. భూసారాన్ని తెలుసుకోవడానికి చేసే పరీక్షలనే భూసార పరీక్షలంటారు.

భూసార పరీక్ష చేయడం వల్ల లాభం ఏమిటి ?

నేల స్వభావం, నేలలో సారం ఎప్పుడూ మారుతూ ఉంటుంది. ఒక్కోసారి ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులను పంటకు వాడినప్పటికీ దిగుబడులు తక్కువగా వస్తూ ఉంటాయి. దీనికి ముఖ్యకారణం నేలలోని పోషకాలు, సూక్ష్మపోషకాలు మొక్కలకు కావలసినంత పరిమాణంలో అందకపోవడం, భూసార పరీక్ష ద్వారా నేలలోని మొక్కకు అందుబాటులో ఉండే పోషకాలను, తక్కువ దిగుబడి రావడానికి గల కారణాలను తెలుసుకోవచ్చు.

సమస్యాత్మక నేలలను గుర్తించడానికి, నేలలో సమస్యలను అధిగమించడానికి తగిన నివారణ చర్యలు చేపట్టడానికి భూసార పరీక్షలు ఎంతో అవసరం. నేలలో వేసినటువంటి ఎరువులకు సరైన లేదా లాభదాయకమైన దిగుబడి వస్తుందో లేదో భూసార పరీక్ష చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. భూసార పరీక్ష చేయడం వల్ల మన పొలంలోని భూసారం ఎంత కాలం సుస్థిరమైన దిగుబడిని ఇస్తుందో తెలుసుకోవచ్చు.

భూసార పరీక్ష ఎలా చేయించుకోవాలి ?

భూసార పరీక్షలో అన్నింటికన్నా ముందు తెలుసుకోవలసింది మట్టి నమూనాలను సేకరించడం. భూసార పరీక్ష కొరకు తీసిన నమూనా సరైనది కాకపోతే, మట్టి భౌతిక, రసాయనిక, జీవ లక్షణాలు మన పొలంలో ఉన్న భూసార పరిస్థితిని ప్రతిబింబించేలా ఉండవు. కనుక మట్టి నమూనాల సేకరణలో జాగ్రత్తలు పాటించాలి.

మట్టి నమూనాలను ఎప్పుడు ఎలా సేకరించుకోవాలి?

- ఏడాదిలో పండించే వివిధ పంటలను బట్టి ఒక పంట పండించే భూముల్లో ఫిబ్రవరి-మే మధ్యలో, రెండు పంటలు పండించే చోట్ల ఏప్రిల్-మే నెలలో నమూనాలు సేకరించడానికి అనువుగా ఉంటుంది.
- ప్రతి రెండు లేదా మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పని సరిగా భూసార పరీక్ష చేయించుకోవాలి.

భూసార పరీక్ష ఫలితాలు రైతుకు సరైన రీతిలో ఉపయోగపడాలంటే సాంకేతిక పరిజ్ఞానంతో సేకరించిన మట్టి నమూనాల మీద ఆధారపడి ఉంటుంది. కనుక మట్టి నమూనాలను ఈ కింద సూచించిన విధానంలో సేకరించాలి.

1. రైతు పొలం



2. మట్టి నమూనాలను రైతు తన పొలంలో ఒకేచోట నుండి కాక 10-12 చోట్ల ఎగుడు, దిగుడు (జిగ్-జాగ్) పద్ధతిలో తీయాలి.
3. మట్టిని సేకరించే ప్రదేశంలోని చెత్తా చెదారం తీసివేయాలి.

4. పొలంలో 'V' ఆకారంలో 20-30 సెం.మీ (లేదా ఒక్క అడుగు లోతుల) వరకు పారతో గుంత తీయాలి.

5. పై నుంచి కింది వరకు ఒకే మందంలో పలుచని పొర వచ్చేలా మట్టిని తీసుకోవాలి.

6. ఎకరా పొలంలో 10-12 చోట్ల సేకరించిన మట్టిని ఒక దగ్గర చేర్చి బాగా కలపాలి.

7. బాగా కలిపిన మట్టిని నాలుగు భాగాలుగా చేయాలి. అందులో ఎదురుగా ఉన్న భాగాలను తీసుకొని, మిగతా భాగాలు తీసివేయాలి. ఈ విధంగా మట్టి అర కిలో వచ్చే వరకు చేయాలి.



8. ఇలా సేకరించిన మట్టిలో రాళ్ళు పంట వేర్ల మొదళ్ళు లేకుండా చూసుకొని నీడలో ఆరబెట్టాలి. ఆరిన తరువాత ప్లాస్టిక్ సంచిలో వేసుకొని, రైతు పేరు, చిరునామా కావలసిన పరీక్ష, ముందు వేసిన పంట, దానికి వాడిన ఎరువులు వేయబోయే పంట మొదలైన వివరాలను పెన్సిల్‌తో రాసి జతచేసి దగ్గరలో ఉన్న భూసార పరీక్షా కేంద్రంలో ఇవ్వాలి.

పండ్ల తోటల్లో భూసార పరీక్ష కోసం మట్టి నమూనా సేకరించే విధానం:

పండ్ల తోటల్లో భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలను ఈ కింద సూచించిన విధానంలో సేకరించాలి.

1. మట్టి నమూనాలను రైతు తన పండ్ల తోటలో ఒకే చోట నుండి కాక 2-3 చోట్ల తీయాలి.
2. మట్టిని సేకరించే ప్రదేశంలో 100 సెం.మీ. (లేదా మూడు అడుగుల లోతు) వరకు గుంత తీయాలి.



3. చిత్రంలో సూచించినట్లుగా పలుచని పొర వచ్చేలా మట్టిని ఒకటి, రెండు మరియు మూడు అడుగుల్లో వేరు వేరుగా తీసుకోవాలి.
4. పండ్ల తోటలో 2–3 చోట్ల సేకరించిన మట్టిని ఒకటి, రెండు, మూడు అడుగు మేరకు వేరు వేరుగా చేర్చి బాగా కలపాలి.
5. బాగా కలిపిన మట్టిని నాలుగు భాగాలుగా చేయాలి.
6. అందులో ఎదురుగా ఉన్న భాగాలను తీసుకొని మిగతా భాగాలు తీసివేయాలి. ఈ విధంగా మట్టి అరకిలో వచ్చే వరకు చేయాలి.
7. ఇలా సేకరించిన మట్టిలో రాళ్ళు, పంట వేర్ల మొదళ్ళు లేకుండా చూసుకొని నీడలో ఆరబెట్టాలి.
8. మట్టి బాగా గాలికి ఆరిన తరువాత ప్లాస్టిక్ సంచిలో వేసుకొని రైతు పేరు, చిరునామా, కావలసిన పరీక్ష, ముందు వేసిన పంట, దానికి వాడిన ఎరువులు, వేయబోయే పంట మొదలైన వివరాలను పెన్సిల్‌తో రాసి జత చేసి దగ్గరలో ఉన్న భూసార పరీక్షా కేంద్రంలో ఇవ్వాలి.

మట్టి నమూనాల సేకరణలో పాటించవలసిన జాగ్రత్తలు ఏంటి?

1. చెట్ల కింద, గట్ల పక్కన, పంట కాలువల్లో, కాలి బాటల వద్ద నమూనాలను సేకరించకూడదు.
2. పశువుల ఎరువు, కంపోస్టు కుప్పలు నిలువ ఉంచిన చోట నమూనాలను సేకరించకూడదు.
3. బాగా సారవంతమైన లేదా నిస్సారమైన చోట్ల మట్టిని కలిపి తీయకూడదు.
4. చౌడు భూములు, ఇతర సమస్యాత్మక భూముల్లో విడివిడిగా నమూనాలను తీసుకోవాలి.
5. రసాయన ఎరువులు వేసిన 45 రోజుల వరకు నమూనాలు తీయకూడదు.
6. నీరు నిలిచి బురదగా ఉన్న చోట నమూనాలు తీయకూడదు.
7. పైరు పొలంలో ఉన్నప్పుడు నమూనా తీయవలసి వస్తే వరుసల మధ్యలో నమూనా సేకరించాలి.
8. పండ్ల తోటల్లో 3 అడుగుల గుంటను తీసి ప్రతి అడుగుకు పై నుండి కిందకు ఒక మట్టి నమూనాను సేకరించి పరీక్షకు పంపాలి.
9. పంట పూర్తయిన వెంటనే భూములు ఖాళీగా ఉన్న సమయంలో మట్టి నమూనాలు సేకరించి పంపడం వల్ల భూసార పరీక్షా ఫలితాలు రైతులకు సకాలంలో అంటే పంట వేసుకునే ముందుగానే అంది, ఎరువుల యాజమాన్యం కోసం ఉపయోగపడతాయి.

– కె.సి. నటరాజ్, శాస్త్రవేత్త (సాయిల్ సైన్సు),
డా॥ యమ్. విజయశంకర్ బాబు, సీనియర్ శాస్త్రవేత్త (సాయిల్ సైన్సు),
డా॥ యస్. యన్ మల్లీశ్వరి సాదినేని, శాస్త్రవేత్త (అగ్రనామి),
డా॥ బి. సహదేవ రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త (మెట్ట వ్యవసాయం),
వ్యవసాయ పరిశోధనా స్థానం,
ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ కళాశాల,
అనంతపురం, ఫోన్ : 765 980 4499

మొక్కజొన్న గింజలు ఒలిచే యంత్ర పరికరాలు

మొక్కజొన్న ముఖ్యంగా రబీ కాలంలో సాగు చేస్తారు. అంతేకాకుండా ఇది ముఖ్యమైనటువంటి రబీ పంట అని కూడా పేర్కొనవచ్చు. దీన్ని రబీలో సాగు చేయడం వల్ల దీని కోత కాలం వేసవిలో వస్తుంది. వేసవిలో రావడం వల్ల అధిక ఉష్ణోగ్రతల వల్ల కూలీల కొరత అధికంగా ఉంటుంది. కాబట్టి మొక్కజొన్న గింజలను ఏకకాలంలో తీయడం కష్టంతో కూడుకున్న పని. అందువల్ల ఈ కింద చెప్పిన పరికరాల ద్వారా మొక్కజొన్న గింజలను తక్కువ కూలీలతో, తక్కువ కాలంలో, తక్కువ ఖర్చుతో తీయవచ్చు. మొక్కజొన్న కండెల నుండి గింజలను వేరు చేసే యంత్రాన్ని మొక్కజొన్న తీసే యంత్రం అంటారు. ఇందులో రెండు రకాల యంత్రాలున్నాయి.

1. చేతితో తిప్పే యంత్రం
2. యంత్ర సహాయంతో పనిచేసే యంత్రం

చేతితో తిప్పే యంత్రం :

ఇది 15 సెం. మీ పొడవు ఉండి, మందపాటి ఇనుప రేకుతో తయారుచేసిన గొట్టం. దీని ముఖద్వారం వద్ద వ్యాసమెక్కువగా ఉండి పోను పోను తక్కువగా ఉంటుంది. వీటి లోపల 3 లేక 43 రెక్కలు బిగించి ఉండి అరలవలె ఉంటాయి. ఈ పరికరాన్ని ఒక చేతితో పట్టుకుని మరొక చేతితో మొక్కజొన్న కండెను దీని ముఖద్వారం వద్ద ఉంచి గుండ్రంగా తిప్పాలి. అలా తిప్పేటప్పుడు గింజలకు, రెక్కలకు మధ్య రాపిడి వల్ల గింజలు వేరవుతాయి. దీని ద్వారా రోజుకు 40-50 కిలోల గింజలను వేరు చేయవచ్చు. ఈ పరికరాన్ని ఉపయోగించి ఒక మనిషిచేత ఒక రోజులో అరచేతిపై ఎటువంటి భారం పడకుండా రోజుకు 1000-1200 కిలోల గింజలను వేరు చేయవచ్చు.

యంత్ర సహాయంతో పని చేసే యంత్రం :

ఈ యంత్రంలో భాగాలు అన్ని ఇనుప చట్రంలో అమర్చబడి ఉంటాయి. దీనిలో ఉపయోగించే సిలిండర్ ఉపరి తల భాగాన చిన్న చిన్న ముళ్ళ వంటి పళ్ళు ఉంటాయి. మోటర్ నుండి సిలిండర్‌కు బెల్టు సహాయంతో యంత్రశక్తి లభిస్తుంది. మొక్కజొన్న కండెలు వేగంగా తిరుగుతున్న సిలిండర్ పై పడి, సిలిండర్ కాంకేవ్‌ల మధ్య ఒత్తబడుతుంది. మొక్కజొన్న కండెల మధ్య కలిగే రాపిడి మూలాన గింజలు కండె నుండి వేరు చేయబడతాయి. ఆ విధంగా పడునప్పుడు పక్కగా అమర్చమడిన బ్లోయర్ ద్వారా వీచే గాలి ద్వారా పొట్టు, గింజలు లేని కండెలను బయటకు నెట్టబడును. ఈ విధంగా మంచి గింజలు ఒక వైపు నుండి తరువాత మిగిలిన గింజలు వేరొకవైపు నుండి వేరు చేస్తారు. దీన్ని ఉపయోగించి గంటకు 3 వేల కేజీల వరకు మొక్కజొన్న ఒలవవచ్చు.

– ఆర్. స్వామి, డి. శ్రీగిరి, కె. కిషన్, డి. అనిల్ కుమార్,
వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, సంగారెడ్డి,
వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, బాపట్ల, ఫోన్ : 9491126432

పందిరి (తీగ) కూరగాయల్లో పురుగుల సమస్య వాటి నివారణ పద్ధతులు

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీర, దోస, కాకర, ఆనప, గుమ్మడి, పొట్ల, పంటను పందిరి కూరగాయలుగా సాగు చేస్తున్నారు. వీటి సాగుకు వేడి వాతావరణం, నీటిని నిలుపుకునే తేలికపాటి బంకమట్టి నేలలు అనుకూలమైనవి. ఈ పంటలను వివిధ రకాల పురుగులు ఆశించి నష్టాన్ని కలిగిస్తున్నాయి. అందులో ముఖ్యమైనవి.

పండు ఈగ :

ఈగ జాతికి చెందిన పెద్దపురుగులు పసుపు రంగులో ఉండే మచ్చలను శరీరం ముందు భాగంలో కలిగి ఉంటాయి. పెద్ద పురుగులు చలి వాతావరణంలో సుప్తావస్థలో ఉండి, వేడి వాతావరణంలో చురుకుగా ఉంటుంది. ఈ తల్లి పురుగు పూత దశలో పువ్వులపై, పండ్లపై గుడ్లను పెడతాయి. గుడ్ల నుంచి వెలువడిన పిల్ల పురుగులు (లార్వాలు) పూత, పిందెలలోనికి చేరి కాయలను తిని నష్టపరుస్తాయి. అందువల్ల కాయలు ముందుగానే రాలి కిందపడతాయి. అలాగే ఈ పురుగు నష్టపరిచిన కాయలని బాక్టీరియాలాంటి సూక్ష్మ క్రిములు ఆశించి కాయలని పూర్తిగా కుళ్లేటట్లు చేసి నష్టాన్ని తీవ్రతరం చేస్తాయి. ఈ పురుగు ఆశించిన కాయలు చివరగా కుళ్ళిపోయి నష్టం ఎక్కువవుతుంది వేసవిలో పిల్ల పురుగు దశ 2 వారాలు, చలికాంలో 3 వారాలు ఉంటుంది. పెరిగిన పిల్ల పురుగులు కాయల నుంచి బయటకు వచ్చి, భూమి లోపల కోశస్థ దశకి చేరుకుంటాయి.

నివారణ :

W ఈ పురుగు ఆశించిన కాయల్ని ఏరి నాశనం చేయాలి.

W ఈ పురుగు పక్వానికి వచ్చిన కాయల్ని నష్టం చేస్తుంది. కాబట్టి, కాయల్ని పక్వ దశకి రాకముందే కోసి, ఈ పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.

W పంట పూర్తి అయిన తర్వాత లోతు దుక్కులు చేయాలి.

W 100 మి.లీ. మలాథియాన్ + 100 గ్రా. చక్కెర లేదా బెల్లం పాకం లీటరు నీటిలో కలిపి, మట్టి ప్రమిదల్లో పోసి పొలంలో అక్కడక్కడ పెట్టాలి. ఇది విషపు ఎరగా పని చేస్తుంది.

W నివారణకు పూత, పిందె దశలో మలాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

గుమ్మడి పెంకు పురుగులు :

మూడు రకాల పెంకు పురుగులు ఈ పంటల్ని ఆశించి నష్టం కలుగజేస్తాయి. ఈ పురుగులు, ఆకులను, పూలను కొరికి తింటాయి.



తీవ్ర దశలో ఆకులను, పూలను పూర్తిగా తిని నష్టాన్ని కలుగ జేస్తాయి. వీటివల్ల ఆకుల మీద చిన్న చిన్న రంధ్రాలు చాలా ఎక్కువ సంఖ్యలో ఉంటాయి.

నివారణ :

వీటి నివారణకు పెంకు పురుగులను ఏరి, చంపి వేయాలి. బూడిదని మొక్కల మీద చల్లినట్టయితే ఈ పురుగుల నష్టాన్ని కొంతవరకు అరికట్టవచ్చు. కార్బరిల్ పొడి మందును భూమి మీద, మొక్కల మీద చల్లి ఈ పురుగు ఉధృతిని తగ్గించవచ్చు. అలాగే పిచికారి మందులైన కార్బరిల్ 3 గ్రా. లేదా మలాథియాన్ 2 మి.లీ. లేదా మిథైల్ పెరాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి ఈ పురుగును నివారించవచ్చు.

పొట్ల ఆకు పురుగు :

ఈ పురుగు పొట్ల కాయను ఆశించి తీవ్ర నష్టం కలుగచేస్తుంది. తల్లి రెక్కల పురుగు లేత ఆకుపచ్చ రంగులో ఉండే గుడ్లు ఆకు కింద భాగంలో ఒక్కొక్కటిగా ఉంటుంది.

4- 5 రోజుల్లో గుడ్ల నుంచి లార్వాలు బయటికి వస్తాయి. ఈ పిల్ల పురుగులు (లార్వాలు) పంట పెరుగుదల దశలో, పూత దశలో ఆకులను కొరికి తిని వేస్తాయి. ఈ పిల్ల పురుగులు ఆకుపచ్చ రంగులో ఉండి, శరీరంపై నన్నటి వెంట్రుకలని కలిగి ఉంటాయి. ఈ లార్వా దశ 2-3 వారాల్లో పూర్తవుతుంది.

నివారణ :

- నివారణకు లార్వా పురుగులు, కోశస్థ దశలని ఏరి నాశనం చేయాలి.
- అలాగే నివారణకు క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ., మలాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పూతకి ముందు దశలో పిచికారి చేయాలి.

- ఆర్. శ్రవణ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఎంటమాలజీ),
కె. గోపాలకృష్ణమూర్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ప్లాంట్ బ్రీడింగ్),
జె. రాజేందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ప్లాంట్ పాథాలజీ),
డా. కె. నాగస్వాతి, సహాయ ఉపాధ్యాయురాలు,
టి. వేణుమాధవ్, సహాయ ఉపాధ్యాయుడు,
వ్యవసాయ కళాశాల, అశ్వారావుపేట

వేసవి తాపం-పాడికి శాపం

వేసవి కాలంలో ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. వడగాలులు కూడా ఎక్కువగా వస్తుంటాయి. అలాగే పచ్చిమేత లభ్యత కూడా దాదాపు ఉండదు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులు పశుపోషణలో ఆచరించవలసిన యాజమాన్య పద్ధతులు తెలుసుకోవడం చాలా శ్రేయస్కరం. వేసవి కాలంలో అధిక వాతావరణ ఉష్ణోగ్రత, సూర్యరశ్మిని పశువులు అసలు తట్టుకోలేవు. ఆవులకంటే గేదెలు ఎక్కువ ఉష్ణతాపానికి గురవుతాయి. గేదెల శరీరం నలుపు రంగులో ఉండడం, శరీరం కింద కొవ్వు ఉండడం, స్వేద గ్రంధుల సంఖ్య తక్కువగా ఉండడం మొదలగు కారణాలవల్ల ఆవుల కంటే గేదెలు అధిక ఉష్ణతాపానికి లోనవుతాయి. గేదెలు మేత తక్కువ తింటాయి.

నీరు ఎక్కువగా తీసుకుంటాయి. అందువల్ల జీర్ణక్రియ కుంటుబడిపోతుంది. పెద్ద పొట్టలో అసిటిక్ ఆమ్లం ఉత్పత్తి తగ్గి పాలల్లో వెన్నశాతం, పాల ఉత్పత్తి శాతం తగ్గుతుంది. వేసవికాలంలో పశువులు వడదెబ్బకు గురవుతాయి. వాటి శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. శ్వాస, నాడి వేగం పెరుగుతుంది. చెమట ఎక్కువగా బయటకు వస్తుంది. అధిక దాహం, బలహీనమవడం, తూలుతూ నడుస్తూ పడిపోవడం, శ్వాస కష్టమవడం మొదలగు లక్షణాలలో అపస్మారక స్థితిలోకి వెళ్ళి మరణిస్తాయి. అలాంటి ప్రమాదకరమైన పరిస్థితుల్లో పశువుల్ని గాలివీచే నీడ ప్రదేశంలోకి మార్చాలి. తాగునీరు ఇచ్చి వెంటనే చికిత్స చేయించాలి.

వేసవిలో పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. గొంతువాపు, జబ్బవాపు వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా

ఉండి, ముందే టీకాలు వేయించాలి. బాహ్యపరాన్న జీవులు, వాటి కాటుద్వారా సంభవించే వ్యాధుల నివారణకు బాహ్యపరాన్న జీవుల నిర్మూలన మందుల్ని పిచికారీ చేయాలి. దూడల వెంట్రుకలు కత్తిరించాలి. పశువుల పొడవాటి వెంట్రుకల్ని తొలగించాలి. దాహార్తి ఉన్న పశువులు మురికి నీళ్ళు సంగ్రహించడం వల్ల "పారుడు" వంటి జీర్ణకోశ సమస్యలు ఉత్పన్నమవుతాయి. కాబట్టి గ్రామాల్లో నీటి తొట్లు శుభ్రపరిచి, పరిశుభ్రమైన తాగు నీళ్ళను అన్నివేళలా అందుబాటులో ఉంచాలి. అంతర పరాన్న జీవుల నిర్మూలనకు నట్టల మందులు తాగించాలి.

ఈ కాలంలో పునరుత్పత్తి ప్రక్రియ కుంటుపడుతుంది. అధిక వేడిమివల్ల ఎఫ్.ఎస్.హెచ్. హార్మోను ఉత్పత్తి కుంటుపడుతుంది. శరీరంలో గ్లూకోజు పరిమాణం తగ్గుతుంది. అందువల్ల అండాశయాల్లో స్థబ్దత, అండోత్పత్తిలో వ్యత్యాసాలు సంభవించి పశువులు తిరిగి పొర్లుతుంటాయి. వేసవిలో ఎక్కువగా ఎండుగడ్డి సంగ్రహించడం వల్ల కూడా విటమిన్ 'ఎ', కాల్షియం, కాపర్, మాగ్నిషియం మొదలగు ఖనిజ లవణాల లోపం కూడా ఏర్పడి, పశువుల్లో తాత్కాలిక వంధత్వం ఏర్పడుతుంది. పశువులు ఎదల లక్షణాల్ని వేసవి తాపం వల్ల ప్రస్ఫుటంగా బహిర్గతం చేయలేవు. కాబట్టి పశువుల్ని జాగ్రత్తగా గమనిస్తూ, టీజర్‌బుల్ సహాయంతో ఎద గుర్తించి వీర్యదానం చేయాలి.

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆవులకంటే గేదెల సంఖ్య ఎక్కువ.

గేదెలకు సంవత్సరం పొడవునా ఎదకొచ్చి పొర్లే స్వభావం ఉన్నప్పటికి, వేసవివల్ల పునరుత్పత్తి ప్రక్రియకు విఘాతం కలుగడం వల్ల ఈతల మధ్య వ్యవధి పెరిగి వేసవిలో చాలా గేదెలు ఈనకపోవడం వల్ల వేసవి వచ్చేసరికి కొన్ని పాడి గేదెల్లో అత్యధిక పాల దిగుబడి కాలం పూర్తవడం వల్ల వేసవిలో పాలకు కొరత ఏర్పడుతుంది. కాబట్టి డిమాండ్ అధికంగా ఉండే వేసవిలో పాలు ఉత్పత్తి చేయాలంటే, రైతులు పశువులపై వేసవి ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నాలు చేయాలి.

వేసవిలో పశువులు దాహంతో ఎక్కువ నీళ్ళు తాగి, 30-40 శాతం తక్కువ ఆహారం తీసుకుంటాయి. తద్వారా పోషకాలన్నీ అందక పాలదిగుబడి తగ్గుతుంది. కాబట్టి ఎక్కువ పోషకాల్ని తక్కువ పరిమాణంగల దాణాలో అందే విధంగా చూడాలి. మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, శక్తి, విటమిన్లు, ఖనిజ లవణాలు సక్రమంగా అందాలి. వేసవిలో కూడా పచ్చిగడ్డి అందించే విధంగా జాగ్రత్త వహించాలి. లభ్యంకాని సమయాల్లో మాగుడు గడ్డి, యూరియాగడ్డిని పశువులకందించాలి. సుబాబుల్, ఆవిశ, ఆకులు రెమ్మల్ని దాణాలో కలిపి ఇవ్వాలి. ఎండుమేత మేపినపుడు విటమిన్ 'ఎ' అదనంగా అందివ్వాలి. ఎండుగడ్డిని ఎప్పుడూ రాత్రివేళ్ళల్లో మేపాలి. ఖనిజ లవణ మిశ్రమాన్ని ప్రతి రోజు అందివ్వాలి.

పశువులు 38^0 సె వద్ద సౌకర్యంగా, హాయిగా ఉంటాయి. కాబట్టి అంతకంటె ఎక్కువ వాతావరణ ఉష్ణోగ్రత సందర్భాల్లో పశువులకు శీతలస్థితి కల్పించాలి. అందుకు గాను పశువుల కొట్టాలు 14-16 లేదా 10-12 అడుగుల ఎత్తు తూర్పు, పడమరలు ఎండపడకుండా నిర్మించాలి. గాలి వీయడానికి పక్క గోడను 60 శాతం కప్పి వేయకుండా వదిలి వేయాలి. వెలుతురు ధారాళంగా వీచేలా చూడాలి. వేసవిలో తాటాకుల షెడ్డు పశువులకు చాలా అనుకూలంగా

ఉంటుంది.సిమెంటు రేకుల షెడ్డుపై వేసవిలో గడ్డి పరచి, మధ్యాహ్నం వేళ్ళల్లో నీళ్ళు చిలకరిస్తుండాలి. వడగాలుల నిరోధానికి షెడ్డు ఒక పక్క పరదాలు కట్టి నీళ్ళు చల్లుతుండాలి. పాకల చుట్టూ త్వరగా ఎదిగి నీడను, పశుగ్రాసాన్నిచ్చే చెట్లు పెంచాలి. అవసరమైతే షెడ్డు లోపల ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలి.



పశువులపై మధ్యాహ్నం వేళల్లో 2-3 సార్లు నీళ్ళు చల్లుతుండాలి. తడిచిన గోనె సంచుల్ని కప్పి ఉంచాలి. పాకల్లో పశువుల్ని కిక్కిరిసి ఉంచకూడదు. ప్రతి ఆవుకు 3 చ.మీటర్ల కనీస స్థలం ఉంచాలి. పశువుల్ని పచ్చని చెట్లకింద నీడలో ఆరుబయట కట్టివేసి కూడా ఉంచవచ్చు. పశువులు ఈదడానికి నీళ్ళట్యాంకులు ఏర్పాటు చేయాలి. గేదెలు అధికంగా అంటే 80 శాతం ఎండ వేడిమి స్వీకరించి, 20 శాతం వేడిని మాత్రమే తట్టుకుంటాయి. కాబట్టి పశువుల్ని మేతకు మండుటెండల్లో పంపించడం వల్ల మేత లభ్యంకాకపోగా, చాలా దూరం నడవడం వల్ల శక్తి కోల్పోయి నీరసపడతాయని కూడా రైతులు గమనించి తగిన జాగ్రత్త వహించాలి.

ముగింపు :

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పశు సంవర్థకశాఖ, ఇతర విభాగాల అధికారులు ఈ వేసవి కాలంలో పశువులకు కలిగే నష్టాల్ని దృష్టిలో వుంచుకొని రైతాంగాన్ని అప్రమత్తం చేయాలి. కరపత్రాల ద్వారా, ప్రచార మాధ్యమాల ద్వారా వివరాల్ని రైతాంగానికి చేరువయ్యేలా చూడాలి. సమయానుకూలంగా విస్తరణ అధికారులు స్పందించి రైతాంగాన్ని అప్రమత్తం చేసి అవగాహన కల్పించడం ద్వారా పశువుల్లో మరణాల సంఖ్యను తగ్గించడానికి వీలౌతుంది. అలాగే రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచవచ్చు.

- డా. యం. భరద్వాజ కృష్ణ, పి.జి.స్కాలర్,
డా. జి. ఆర్. కె. శర్మ ఆచార్యులు, విభాగాధిపతి,
పశు వైద్య విస్తరణ విభాగం, పశు వైద్య కళాశాల,
తిరుపతి, ఫోన్ : 9494515813, 8374211765

'సోర్‌సాప్' (యాంటీ క్యాన్సర్ ఫ్రూట్) సాగులో మెలకువలు

"సోర్ సాప్"ను శాస్త్రీయంగా అనోనా మ్యూరికేట అంటారు. సోర్‌సాప్ ఫ్రూట్ స్వస్థలం దక్షిణ అమెరికా. ఇది అనోనేషి కుటుంబానికి చెందినది. సోర్‌సాప్ ఫ్రూట్ దక్షిణ అమెరికా దేశాల్లో వ్యాపార సరళిలో సాగులో ఉంది. ప్రస్తుతం మన దేశంలో అతి తక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు.

ఉపయోగాలు :

^ ఈ సోర్‌సాప్ ఫ్రూట్ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలుగ చేస్తుంది.

^ ఆకుల, చిన్న కొమ్మల నుండి తీసిన కషాయం డయేరియా, డిసెంట్రీ, అజీర్తి, దగ్గుకు విరుగుడుగా ఉపయోగిస్తారు.

^ ఈ ఫ్రూట్ క్యాన్సర్ కణజాలాన్ని చంపుతుంది. అందువల్ల ఈ ఫ్రూట్ గిరాకీ పెరుగుతుంది.

^ ఈ ఫ్రూట్‌ను ఐస్‌క్రీమ్స్, జామ్, జెల్లీ తయారీలో ఉపయోగిస్తారు.

^ స్కర్వ్‌ని నిరోధిస్తుంది.

నేల, వాతావరణం :

చౌడు, క్షార నేలలు తప్ప సోర్‌సాప్ ఫ్రూట్‌ను అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు. సేంద్రీయ పదార్థం ఎక్కువగా ఉన్న ఇసుక నేలలు, ఇసుక ఒండ్రు నేలలు అనుకూలంగా ఉంటాయి. ఉదజని సూచిక 6.0-6.5 మధ్య ఉండాలి. మురుగు నీరు పోయే సదుపాయం కలిగి ఉండాలి. ఇది ఉష్ణమండలపు పంట. ఎక్కువ చలి, మంచును తట్టుకోగలదు. పుష్పించే దశలో పొడి వాతావరణం, కాయ దశలో అధిక తేమ (80 శాతం) మధ్యస్థ ఉష్ణోగ్రత (25-30^0 సెం.) అనుకూలం.

రకాలు :

సోర్‌సాప్ అనోనా ప్రజాతిలోకెల్లా అతి పెద్ద ఫ్రూట్‌ను ఉత్పత్తి చేస్తుంది. సోర్‌సాప్ ఫ్రూట్‌ను గుజ్జు రుచి ఆధారంగా తియ్యని, పుల్లని రకాలుగా, కాయ ఆకారం ఆధారంగా గుండ్రని హార్ట్, ఒబ్లాంగ్ రకాలుగా వర్గీకరించవచ్చు.

ప్రవర్ధనం :

సాధారణంగా విత్తన వృద్ధి ద్వారా ప్రవర్ధనం చేస్తారు. విత్తనాలను, పండ్ల నుండి తీసిన వెంటనే విత్తుకోవాలి. ఈ విత్తనాలు మొలకెత్తడానికి 15-30 రోజుల సమయం తీసుకుంటాయి. సోర్‌సాప్ ఫ్రూట్

ప్రవర్ధనానికి కొమ్మ కత్తిరింపులు, అంటుకట్టుట సాధారణంగా ఉపయోగిస్తారు. ఈ సోర్‌సాప్ మొక్కలను సీతాఫలం ప్రవర్ధనంలో రూట్‌స్టాక్‌గా ఉపయోగిస్తారు.

నాటుట :

పొలం బాగా దుక్కి చేసిన తరువాత 60×60×60 సెం.మీ గుంతలను 4×4 మీ., 5×5 మీ. లేదా 6×6 మీ. దూరంగా తీసి ఆ గుంతలను తవ్విన మట్టి, కంపోస్ట్ ఎరువును 3:1 నిష్పత్తిలో కలిపి నింపాలి. మొక్కలను వర్షాకాల ప్రారంభంలో నాటుకోవాలి.

కత్తిరింపులు :

సోర్‌సాప్ చెట్టు సాధారణంగా శంకు ఆకారంలో కెనోపీని ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల సెంట్రల్ లీడర్ సిస్టమ్ లాగ కత్తిరింపులు చేసుకోవాలి. సోర్‌సాప్ చెట్ల వల్ల భూమి నుండి 20-25 మీ. దగ్గర టాపింగ్ చేసి మాష్రూమ్ ఆకారంలో ఉండేటట్లు చూసుకోవాలి. తెగుళ్ళు సోకిన అనవసర కొమ్మలను కత్తిరించి తీసివేయాలి.

పుష్పించుట, పరాగ సంపర్కం :

సోర్‌సాప్ చెట్లు, ఏప్రిల్-మే, అక్టోబరు-నవంబరు మాసాల్లో పుష్పిస్తాయి. సోర్‌సాప్‌లో పరపరాగ సంపర్కం ద్వారా ఫలదీకరణ జరుగుతుంది. ఇది ముఖ్యంగా బీటల్స్ ద్వారా జరుగుతుంది.

ఎరువుల యాజమాన్యం :

ఒక సంవత్సరం వయసు కలిగిన చెట్లకు 40 గ్రా., ఫాస్ఫరస్ 60 గ్రా., పొటాషియం అందించాలి. ఈ డోస్‌ను మొక్క వయసును బట్టి పెంచుకోవాలి. నాలుగు సంవత్సరాల తరువాత 180 గ్రా., నత్రజని 120 గ్రా., ఫాస్ఫరస్, 180 గ్రా. పొటాషియం ప్రతీ చెట్టుకు అందించాలి.

ఫాస్ఫరస్ ఎరువులను ఒకేసారిగా జూన్-జూలైలో వేసుకోవాలి. నత్రజని, పొటాషియంలను దఫాలుగా వర్షాకాల ప్రారంభదశలో, మధ్య దశలో, చివరి దశల్లో వేసుకోవాలి.

నీటి యాజమాన్యం :

సోర్‌సాప్ కరువు పరిస్థితులను తట్టుకుంటుంది. పుష్పించే దశలో నీరు తక్కువ కాకుండా చూసుకోవాలి. డ్రిప్ పద్ధతి పాటించి నీరు సమృద్ధిగా పారిస్తే పెరుగుదల, దిగుబడి అధికంగా ఉంటుంది. ఎండిన ఆకులు, గడ్డి వంటివి మల్చింగ్ చేసుకోవడం ద్వారా నీటిని ఆవిరి అవ్వడం తగ్గించవచ్చు.

దిగుబడి :

సోర్‌సాప్ నాటిన మూడు లేదా నాలుగో ఏట నుండి కాపునిస్తుంది. ఒక్కో చెట్టుకు 12-24 కాయల వరకు పొందవచ్చు. ఆధునిక యాజమాన్య పద్ధతులు పాటించి ఒక హెక్టారుకు 5.8 టన్నులు దిగుబడి పొందవచ్చు.

పక్వదశ :

కాయలు పూర్తిగా అభివృద్ధి చెంది, కొంచెం పసుపు ఆకు పచ్చ రంగుకు మారినప్పుడు కోసుకోవాలి.

సస్యరక్షణ :

ఆంత్రాక్నోస్ తెగులు, డిప్లోడియా కుళ్ళు తెగులు, సిలోడ్రోక్లాడియా ఆకుమచ్చ తెగులు, పిండినల్లి, పండుఈగ సోర్‌సాప్‌ని ఆశిస్తాయి. అందువల్ల రైతులు తగిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి.

- యమ్. కిషోర్ కుమార్, సైంటిస్టు, ఉద్యాన శాస్త్ర విభాగం,
సి.హెచ్.ఇ.ఎస్. భువనేశ్వర్, ఒరిస్సా, ఫోన్ : 09482637228
ఫిరోజ్ హుస్సేన్, పి.హెచ్. డి., ఉద్యాన శాస్త్ర విభాగం,
డా॥ వై.ఎస్.ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ, వెంకటరామన్నగూడెం.
యమ్. ఉషారాణి, ఎమ్.ఎస్.సి (ఉద్యాన శాస్త్ర విభాగం),
డా॥ వై. ఎస్. ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ, వెంకటరామన్నగూడెం.

మామిడి కోత అనంతరం తీసుకోవాల్సిన చర్యలు

ఉష్ణమండల పండ్లకు చెందిన మామిడిపండ్లు తొందరగా చెడిపోతాయి. సాధారణ పరిస్థితుల్లో వాటి నిల్వ కొద్ది రోజులు మాత్రమే. శీతల గిడ్డంగుల్లో వాటిని రెండు, మూడు వారాల వరకు పాడవకుండా నిల్వ చేయవచ్చు. ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ జరిపిన సర్వేలో భారతదేశంలో ఉత్పత్తి అయ్యే పండ్లలో 30 శాతం కోత, కోత అనంతరం కుళ్ళి, ఎండి, పగిలి, పండక వినియోగదారునికి అందడం లేదనే వాస్తవం బయటపడింది. ఇంత ఎక్కువగా పండ్లు నష్టపోవడానికి కారణాలు అనేకం. అందులో ప్రధానంగా చెప్పుకోదగ్గవి...

- శాస్త్రోక్తంగా కాయకోత కోయకుండటం.
- చెట్టులో ముదిరిన కాయలతోపాటు, ముదరని వాటిని ఒకేమారు కోయటం.
- కోసిన కాయల్ని జాగ్రత్తగా చూసుకోక పోవడం.
- పనికిరాని వాటిని వేరుచేయక పోవడం.
- గ్రేడింగ్ చేయకపోవడం.
- సరైన పద్ధతిలో ప్యాకింగ్ చేయక పోవడం.
- లోప భూయిష్టమైన రవాణా.
- నిల్వలో లోపాలు, అపరిశుభ్రత.

పై నష్టాన్ని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మేలైన యాజమాన్యం ద్వారా తగ్గించి పండ్ల నాణ్యత, పరిమాణాన్ని కాపాడుకొనే వీలుంది. ఇందుకుగాను కాయ కోతకు ముందునుండే ఈ కింది చర్యలు చేపట్టాలి.

- తోటలో తెగుళ్ళను సమగ్రంగా యాజమాన్యం చేయాలి.
- సరైన దశలో కాయలను కోయాలి.
- కాయల్ని చల్లని సమయంలో కోయాలి.
- సరైన పనిముట్లతో, సక్రమమైన పద్ధతిలో కాయల్ని కోయాలి.
- మేలైన ప్యాక్ హౌస్ చర్యలు-కాయల్లో సొన తీసివేయడం, నీటితో శుభ్రపరచుట, పనికిరాని వాటిని వేరుచేయుట, సైజులవారీగా గ్రేడింగ్ చేయటం, శిలీంధ్ర నాశినితో కాయల్ని శుద్ధిచేయడం లాంటివి విధిగా ఆచరించాలి.
- సరైన పద్ధతిలో అనువైన పెట్టెల్లో ప్యాకింగ్ చేయుట.
- నిర్దిష్టమైన వాతావరణంలో అంటే సరైన ఉష్ణోగ్రత, తేమలో ప్రీ కూలింగ్ చేయడం.
- శీతల గిడ్డంగుల్లో నిల్వచేయుట.
- కంట్రోల్డ్ వాతావరణంలో ఉంచుట.
- రీఫర్ వ్యాన్‌లలో శీతల వాతావరణంలో కాయల్ని రవాణా చేయడం.
- రైపనింగ్ ఛాంబర్స్‌ను ఉపయోగించి కాయల్ని పండించుట.
- మార్కెట్ ఇంటెలిజన్స్, సమాచారంతో మార్కెటింగ్ చేయుట.

కాయ కోత, కోత అనంతర సమగ్ర యాజమాన్య చర్యలు



మామిడిపండ్ల ఉత్పత్తిలో భారత దేశం ప్రపంచంలో ప్రథమస్థానంలో ఉంది. అయితే మామిడికాయలు తోటల నుండి వినియోగదారునికి చేరే లోపల అనేక చేతులు మారడం జరుగుతుంది. ఈ క్రమంలో సుమారు 33 శాతం కాయలు చెడిపోవడం వల్ల దేశవ్యాప్తంగా కొన్ని వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో బంగినపల్లి రకంలో ఈ నష్టం 29.7 శాతం ఉన్నట్లు అంచనా. విదేశాలలో ఈ నష్టం కేవలం 3-4 శాతంతో చాలా తక్కువగా ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి.

మామిడి కాయలను కోసిన తరువాత వివిధ దశల్లో జరిగే నష్టశాతం :

ఎక్కడ	సర్కారు జిల్లా	రాయలసీమ	తెలంగాణా
కోత సమయంలో తోటలో	5.0	8.5	6.5
మండీలలో	5.0	5.0	5.0
హోల్‌సేల్ మార్కెట్లలో	17-5	20.0	17.5
రిటైల్ దుకాణాల్లో	12.5	20.0	17.5
మొత్తం	**40.0**	**53.5**	**40.5**

శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఉద్యాన విభాగం, 1999 మామిడి సీజనులో చేసిన సర్వే ఫలితాలు

మామిడిలో ఈ నష్టాన్ని తగ్గించి కాయల్ని ఎక్కువ కాలం నాణ్యంగా నిల్వ చేసేందుకు కోత ముందు, కోత తరువాత, సిఫార్సు మేరకు శాస్త్రీయ పద్ధతుల్ని ఆచరించాల్సి ఉంటుంది.

కోతకు కాయ పరిపక్వ దశ :

నాణ్యమైన పండ్లు కావాలంటే కాయలు అవసరం మేరకు అనువుగా ముదిరినప్పుడే కాయల్ని కోయాలి. ముదిరిన కాయలు పండవు. ఒకవేళ పండినా నాణ్యంగా ఉండవు. ఉదా: నీలేషాన్ సంకర రకం మామిడికాయలు సీజన్‌లో ఆలస్యంగా ముదురుతాయి. తొందరగా కోసి మగ్గబెడితే సమంగా పండవు. పండు తినడానికి అంత అనువుగా ఉండదు. ఎక్కువ ముదిరి రంగు వచ్చిన కాయలు తొందరగా పండి నిలువ అంతగా ఉండవు. మామిడి కాయలు కోసేప్పుడు కింది లక్షణాలు గుర్తుంచుకోవాలి.

- X కాయకు భుజాలు బాగా ఏర్పడి, తొడిమ వద్ద గుంట ఉంచాలి.
- X కాయ తోలు గాఢ ఆకు పచ్చ రంగు నుండి లేత ఆకు పచ్చకు మారి ఉండాలి.
- X శ్వేద గ్రంథులు ప్రస్ఫుటంగా కన్పించాలి
- X ఆల్ఫాన్సో, పైరి, ఆంగ్రాలాంటి రకాల్లో స్పెసిఫిక్ గ్రావటీ 1 కంటే ఎక్కువ ఉండాలి. అంటే నీటిలో వేసినప్పుడు కాయ మునగాలి.
- X కాయలోని కండ ఆకు పచ్చ తెలుపు నుండి లేత పసుప్పచ్చ రంగుకు మారి ఉండాలి.
- X రిఫ్రాక్టో మీటరు అను పరికరంతో పరిపక్వ దశను సులభంగా తెలుసుకోవచ్చు.

కాయ కోసే పద్ధతి :

కాయల్ని చేతికి అందే ఎత్తులో ఉంటే చేతితో కోయడం శ్రేయస్కరం. కొంత తొడిమతో సహా కత్తిరించుకోవాలి. అది వీలుకానప్పుడు మహారాష్ట్రలోని దాపోలి కృషి విద్యాపీఠంవారు రూపొందించిన "దాపోలి" చిక్కం ద్వారా తొడిమతో మామిడి కాయల్ని కోయవచ్చు.

ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐ.ఎ.ఆర్.ఐ), న్యూఢిల్లీ వారు తయారుచేసిన "పూసా" చిక్కంతో ఎత్తులో ఉన్న కాయల్ని దెబ్బ తగల కుండా కోయవచ్చు. ఎత్తుకు తగినట్లు దోటిని అడ్జస్ట్ చేసుకోవచ్చు. అలాగే లక్నోలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ ఫర్ నార్తరన్ ప్లెయిన్స్ వారు రూపొందించిన చిక్కం చాలా బాగుంది. అలాంటి చిక్కాలు అందరికీ అందుబాటులోకి రావాలి. కాయలు కోసిన తరువాత ప్లాస్టిక్ క్రేట్స్‌లో చల్లని ప్రాంతాలకు తరలించాలి. ఎండలో ఉంచరాదు. కాయల్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ మట్టిపై ఉంచరాదు. మట్టి రేణువులు అంటుకుంటే కదిలించినప్పుడు తోలు కొంత దెబ్బతిని కుళ్ళు కలిగించే సూక్ష్మజీవులు కాయలోనికి చేరుతాయి.

ముదరని చిన్న సైజు, పగిలిన, నలిగిన నొక్కులు, సొట్టలు ఉన్నవి, పండిన కాయల్ని ఏరివేసి నాణ్యత సైజున్నకాయల్ని ప్లాస్టిక్ క్రేట్స్‌లో ఉంచాలి. కాయలు పెట్టేముందు ప్లాస్టిక్ క్రేట్స్ అడుగున పేపర్ కటింగ్ లేదా మెత్తటి గడ్డిని కుషన్‌గా పలుచగా పరచాలి. కాయల్ని గోనెసంచుల్లో లేదా యూరియా సంచుల్లాంటి ప్లాస్టిక్ సంచుల్లో వేయరాదు. ఈ విధంగా సంచుల్లో వేయడం వల్ల కాయలు ఒకదానికొకటి రాసుకొని నొక్కుకొని యాంత్రిక నష్టం జరుగుతున్నది. పండ్లు సరిగా మాగవు.

ప్యాక్ హౌస్‌కు కాయల రవాణా :

కాయలున్న ప్లాస్టిక్ క్రేట్‌లను జాగ్రత్తగా శుద్ధమైన వాహనాల్లో ఎండ తగలకుండా ప్యాక్‌హౌస్‌కు రవాణా చేయాలి. ప్యాక్‌హౌస్ చాలా దూరంగా ఉంటే శీతల వాహనాల్లో పంపాలి. కాయలున్న క్రేట్స్ లోడ్ చేసేప్పుడు, రవాణాలోనూ, అన్‌లోడ్ చేసేప్పుడు ఎలాంటి దెబ్బలు తగలకుండా రాపిడికి గురి కాకుండా చూడాలి.

ప్యాకింగ్ షెడ్లు నిర్మించుకొనుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యాన మిషన్ రాయితీ ఇస్తుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని నాణ్యతా ప్రమాణాల్ని పెంపొందించుకోవాలి. వృధాను అరికట్టాలి.

కాయల్లో సొనతీయుట :

కాయలపై సొనపడిన భాగం కమిలి నల్లగా మారి పాడవుతుంది. కనుక ప్యాకింగ్ కేంద్రం వద్ద కాయలకున్న కాడను ఒక అర సెం.మీ ఉంచి, కత్తిరించి ప్రత్యేకమైన వెదుర్లతో తయారుచేసిన మంచెలపై జీడిసొన పూర్తిగా కారేటట్లు తలకిందులుగా 2–3 గంటలు ఉంచాలి.

కాయల్ని శుభ్రపరచుట :

తొడిమ నుండి సొన పూర్తిగా కారిన తరువాత కాయల్ని లీటరు నీటికి 1 గ్రా. సబ్బు పొడిని కలిపిన ద్రావణంలో ముంచిన మెత్తటి ముఖమల్ గుడ్డతో మెల్లగా రుద్ది తరువాత లీటరు నీటికి అరగ్రాము బెన్‌లేట్ లేదా ప్రొక్లోరాజ్ కలిపిన ద్రావణంలో 3 నిమిషాలు ఉంచాలి. ఆ తరువాత కాయలకున్న తేమను పొడి మఖమల్ గుడ్డతో తుడిచి వేయాలి. లేదా వేడిగాలిలోనైనా ఆరబెట్టి గ్రేడింగ్ చేసేందుకు పంపవచ్చు.

సైజుల వారీగా గ్రేడింగ్ :

ప్యాక్ చేయుటకు ముందు కాయలపై మచ్చ, మసి, మంగు, తామర, దెబ్బలు, మరకలు, ఎర్రకొస ఉన్న వాటిని వేరుచేయాలి. నాణ్యమైన కాయల్ని సైజుల లేదా బరువు లేదా వ్యాసం ఆధారంగా గ్రేడ్ చేసి దానికి ఒక కౌంట్ నంబరుతోపాటు దేశీయ మార్కెటింగ్ గురించి పూర్తి ముదిరినవి లేదా కమర్షియల్‌గా ముదిరినవి అనే గుర్తు వేసి, పూర్తి ముదిరిన వాటిని వేరే ప్యాక్‌లో, కమర్షియల్‌గా ముదిరినవాటిని ఒక ప్యాక్‌లో ఉంచాలి. పూర్తిగా ముదిరిన కాయలు తొందరగానూ, కమర్షియల్‌గా ముదిరిన కాయలు ఆలస్యంగాను పండుతాయి.

ఒక కార్టన్‌కు	మరొక విధంగా గ్రేడింగ్
8 కాయలు 500 గ్రా.	గ్రేడ్ 'ఎ' 400 గ్రా. , 500 గ్రా.
10 కాయలు 400 గ్రా.	గ్రేడ్ 'బి' 290 గ్రా. 330 గ్రా.
12 కాయలు 330 గ్రా.	
14 కాయలు 290 గ్రా.	

విదేశాల ఎగుమతికి తీసుకోవల్సిన జాగ్రత్తలు :

విదేశాలకు మామిడిపండ్లను ఎగుమతి చేయాలంటే పూత దశ నుండే జాగ్రత్తలు తీసుకోవాలి. అవి ముఖ్యంగా....

1. చీడలకు, తెగుళ్ళకు స్ప్రే చేసే పురుగు మందులు విదేశాలలో నిషేధించినవి వాడరాదు.
2. కోతకు ఒక నెల ముందు నుండి నీరు పెట్టడం ఆపాలి.
3. వీలైనంత వరకు వృక్ష సంబంధమైన బొటానికల్ పెస్టిసైడ్స్ వాడాలి
4. కోతకు ఒక నెల ముందు నుండి పురుగు మందులు స్ప్రే చేయరాదు
5. సింథటిక్ పైరిత్రాయిడ్స్ స్ప్రే చేయరాదు
6. బాగా తయారైన కాయలు మాత్రమే కోయాలి. లేత కాయలు కోయరాదు
7. తొడిమ దగ్గర భుజాలు బాగా ఉబ్బినట్లు కనబడినప్పుడు కాయతయారైనట్లుగా భావించాలి.
8. కోసిన కాయలు సముద్రంపై ఓడలలో పంపేటట్లయితే ఆకుపచ్చ రంగు ఉన్నప్పుడే కోయాలి. విమానం అయితే కాయరంగు పసుపు ఆకుపచ్చ రంగు మారేటప్పుడు కోయాలి.
9. పురుగు మందుల అవశేషాలు విదేశాలు అనుమతించిన శాతం కంటే ఎక్కువ ఉండరాదు.
10. మామిడి కాయలను చెట్టులో ఒకదానికొకటి తాకుతూ గీసుకునేటట్లు చిరుకొమ్మల, ఆకులు వంటి వాటిని కత్తిరించాలి.
11. చెట్టులో రెండు కాయలు పక్క పక్కన తగులుతూ ఉంటే మధ్య మెత్తటి పేపరు పెట్టాలి.
12. కాయలకు ఎండ పొడ నుండి రక్షణకు 2 శాతం సున్నపు నీరు కాయలపై స్ప్రే చేసి, కోసిన తరువాత చల్లటి నీటితో కడగాలి.
13. 250-500 గ్రా. ఉన్న కాయలు మాత్రమే ఎగుమతికి అనుకూలం
14. ఒక కార్టన్‌లో ఒకే సైజు కాయలను ప్యాక్ చేయాలి
15. అంతర్జాతీయ మార్కెట్‌లో పురుగు మందుల అవశేషాల పరిమితి

ప్రకటించి ఉన్నారు. విదేశాలకు ఎగుమతి చేసే మామిడి పండ్లలో యం.ఆర్.ఎల్ (మాగ్జిమం రెసిడ్యువల్ లిమిటెడ్) నిర్ణయించిన పరిమితి కంటే తక్కువ స్థాయిలో ఉండాలి

16. మందుల స్ప్రేకి, పంట కోతకు మధ్య విరామం ఒక్కో రకంగా పిహెచ్ఎల్ (ప్రిహార్వెస్టు ఇంటర్వెల్) ఉంది. ఆ ప్రకారం విరామం ఇచ్చి కాయలు కోయాలి.

సాధారణంగా మన ప్రాంతంలో ఉపయోగించే మందుల పిహెచ్ఎల్ పీరియడ్ ఈ కింద ఇవ్వబడింది.

నెం.	క్రిమిసంహారక మందు పేరు	కనీస విరామ రోజులు
1.	మోనోక్రోటోఫాస్	15
2.	మిథైల్ డెమిటాన్	15
3.	క్వినాల్‌ఫాస్	10
4.	డైక్లోరోవాస్	10
5.	డైమిథోయేట్	15
6.	ఎండో సల్ఫాన్	42
7.	క్లోరిపైరిఫాస్	13
8.	కార్బొరిల్	10
9.	మలాథియాన్	10
10.	మిథైల్ పెరాథియాన్	15
11.	ఫాసలోన్	15
12.	కార్బండిజమ్	50
13.	కాపర్ ఆక్సీక్లోరైడ్	42
14.	కాపర్ హైడ్రాక్సైడ్	42
15.	మాంకోజెబ్	66
16.	జైరమ్	66
17.	డినో కేప్	21
18.	హెక్సాకొనజోల్	18
19.	ట్రైడిమార్ఫ్	21
20.	ప్రొపికొనజోల్	21

విదేశాలకు విమానం లేదా ఓడల ద్వారా ఎగుమతి చేసేటప్పుడు ఎగుమతి చేస్తున్న మామిడిపండ్లు నాణ్యమైనవి, ఆయా దేశాల చట్టాలకు అనుగుణమైనవని మన ఉద్యానశాఖ ఇచ్చే ధృవీకరణ పత్రాన్ని కస్టమ్స్ అధికారులకు అందించాల్సి ఉంటుంది.

– అగ్రిక్లినిక్ డెస్క్

NOVA™
AGRI SCIENCES PVT. LTD

వరిలో కలుపు మొక్కలకు సమాధానం
వాడండి నోవా వారి అద్భుత

బ్రూమ్

Nova Agri Sciences Pvt Ltd.,

Survey No. 251/A, Singannaguda Gram Panchayat (Village),
Mulugu (Mandal), Medak Dist-502279, Telangana State, India
Phone: 08454 253446, e-mai: info@novagrisciences.com

.....for Better Protection

An ISO 9001-2015, ISO 14001:2004 & OHSAS 18001:2007 Certified Company

Designed by SSB/2016/9849585219

నిమ్మ ధర పాటెత్తింది
రైతు ఆనందం వెల్లివిరిసింది

ఎన్నో చీడపీడలు, వేరుకుళ్ళు వంటి తెగుళ్ళు ఆపైన ధరలేక ఇన్నాళ్ళు ఇక్కట్లుపడుతున్న నిమ్మ రైతులకు మంచి రోజులు వచ్చాయి. ఎన్నో ఏళ్ళుగా మార్కెట్లో ధరల స్థిరీకరణ లేకపోవడం, గత రెండేళ్ళ నుండి ఒక మాదిరిగా ధర రావడం, ప్రస్తుతం డిమాండ్ పెరగడంతో, వేసవి తాపంతో దేశమంతా నిమ్మరసంపై దృష్టి సారించడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద నిమ్మ మార్కెట్‌గా పేరొందిన ఏలూరు, వెంకటగిరి, గూడూరు, తెనాలి మార్కెట్లలో కాపు ఇబ్బడి ముబ్బడిగా తరలి వస్తుండడం, ఎగుమతి ఊపందుకోవడం ఈ స్థితికి కారణమైంది. ఉత్తర భారతదేశంలో నిమ్మకాయలకు డిమాండ్ రావడం, దేశ రాజధాని ఢిల్లీలో ఆన్‌లైన్ మార్కెటింగ్ బలపడడం, సంప్రదాయబద్ధంగా కలకత్తా, గుజరాత్, వారణాసి తదితర ప్రాంతాలకు ఒక్క ఏలూరు నుండే రోజుకు 50-60 లారీలు సరుకు ఎగుమతి కావడం ఆనందం కలిగిస్తుంది. 80 కిలోల బస్తా గతంలో 2500-3500 వరకు ధర పలుకగా ప్రస్తుతం ఆ ధర 4-5 వేల మధ్య ఉండడంతో రైతులు, వ్యాపారస్తుల ఆనందానికి అంతే లేకుండాపోయింది. ఒక్కోసారి కాయసైజు పెద్దగా ఉండడంతో 50 కిలోల బస్తాకే ఇంత ధర పలకడం వారికి మరింత ఊరటనిస్తుంది.

ఏప్రిల్ 19, 20 తేదీల్లో అగ్రిక్లినిక్ ప్రతినిధి ఏలూరు నిమ్మ మార్కెట్‌ను పరిశీలించినప్పుడు 80 కిలోల బస్తా రూ. 4,500-రూ. 5,000 కాయ సైజును బట్టి అమ్మకాలు జరిగాయి. అదేరోజు నెల్లూరు జిల్లా వెంకటగిరి, గూడూరు నిమ్మ మార్కెట్లలో ఒక దశలో రూ. 6 వేల వరకు పలికినట్లు సమాచారం. మార్చి నెల మాసాంతం వరకు రూ. 2,500-3,500 వరకు మాత్రమే ధర పలుకగా, ఏప్రిల్ నెలలో ఒక్కసారిగా ధరలు ఆకాశానికి ఎగిశాయి. ఏలూరు తరువాత నిమ్మ పంట బాగా పండే నెల్లూరు జిల్లా పొదలకూరు, వెంకటగిరి, గూడూరు, ఆత్మకూరులో ఉన్న నిమ్మమార్కెట్లలో బేరసారాలు ఏప్రిల్ నెలలో బాగా పుంజుకున్నాయి. కర్ణాటకలో ఈ సంవత్సరం అనూహ్యంగా ఎండలు మండిపోవడం, ఆనవాయితీకి భిన్నంగా సమశీతోష్ణ నగరంగా పేరున్న బెంగుళూరులో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదు కావడంతో వేనవి తాపంతో జనం నిమ్మరసాన్ని బాగా ఆస్వాదిస్తున్నారు. నెల్లూరు జిల్లా నుండి కలకత్తా, చెన్నై, లక్నో, కాన్పూరు తదితర ప్రాంతాలకు వెళ్ళే నిమ్మ లారీల జోరు పెరిగింది.

గుంటూరు జిల్లా తెనాలిలో గత సంవత్సరం నిమ్మకాయల ధర 50 కిలోల బస్తాకు కేవలం రూ. 9 వందలు ఉండగా ప్రస్తుత సీజన్‌లో గరిష్టంగా రూ 2,400 ధర పలుకుతుంది. ఈ అన్ని మార్కెట్‌లకు ఉత్తరాది డిమాండ్‌తో పాటు, స్థానికంగా కూడా పోటీ వాతావరణం నెలకొని నిమ్మకాయల కొనుగోళ్ళు వేగం పుంజుకున్నాయని తెలుగు రాష్ట్రాల నిమ్మ వ్యాపారుల సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి చక్రపాణి వెల్లడించారు.

- అగ్రిక్లినిక్ డెస్క్

ఆక్వా సాగులో నూతన విధానాలు

నూతన ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యామ్నాయ ఆర్థిక, వాణిజ్యంగా ఎదుగుతున్న మత్స్య పరిశ్రమలో కీలకమైనవి రొయ్యల పెంపకం. 2010 నాటికి భారతదేశంలో సుమారు లక్ష హెక్టార్ల పరిధిలో రొయ్యల సాగు విస్తరించి ఉండగా, లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడమైనది. ఆంధ్రప్రదేశ్‌లో 34 వేల హెక్టార్ల విస్తీర్ణంలో రొయ్యల సాగుబడి జరుగుతుండగా, 40 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించి దేశంలోనే మన రాష్ట్రం అగ్రస్థానం వహించింది. ఏటా 400-500 కోట్ల ఆదాయాన్ని సమకూర్చిపెట్టే రైతాంగం తరచుగా రోగాల బారిన పడి నష్టపోతున్న సమయంలో నవ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాగుకు అనుకూలమైన 1 లక్షా 50 వేల హెక్టార్లలో రొయ్యల సాగును ప్రోత్సహించి బయోసెక్యూరిటీ ద్వారా రోగ నిరోధక చర్యలు తీసుకుంటూ ఆదాయాన్ని పెంచుకునేందుకు వెన్నామీ సాగుకు ప్రోత్సాహం కల్పిస్తున్నది. 2009 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఇచ్చిన అనుమతి మేరకు కోస్టల్ ఆక్వా అథారిటీ పర్యవేక్షణలో సాగును నియంత్రిస్తూ దీనిపై కాకినాడలోని మత్స్య పరిశోధనా స్థానంలో పరిశోధనలు జరిపేందుకు నిర్ణయించారు. ఆ పరిశోధనా సంస్థ అధిపతి డాక్టర్ బాపట్ల చాముండేశ్వరీ దేవి ఆధ్వర్యంలో రొయ్యల సాగుపై సూచనలను ఈ కింద ప్రచురిస్తున్నాం. బయో సెక్యూరిటీ నిబంధనల ప్రకారం సాగును ప్రారంభించే విధానాలు, ప్రక్రియలను మీ ముందుంచుతున్నాం..

స్థలం ఎంపిక :

సముద్ర మట్టానికన్నా 1-3 మీ. ఎత్తులో ఉన్న స్థలాలు లేదా హైటైడ్ కన్నా కనీసం ఒక మీటరు ఎత్తులో ఉండాలి. ఇందువల్ల చెరువుల్లో నీటిని అవసరమైనప్పుడు భూమి ఆకర్షణ శక్తి ద్వారానే బయటికి పంపడానికి వీలవుతుంది. కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో లేని భూములు మాత్రమే రొయ్యల చెరువులకు వాడాలి. ఎంచుకొన్న స్థలంలో తగినన్ని చెట్లు, తగిన మోతాదులో వర్షపాతం, రవాణా సౌకర్యం, విద్యుత్ సరఫరా అందుబాటులో కూలీలు ఉండాలి. సంవత్సరం పొడవునా నీరు అందుబాటులో ఉండాలి. వరదలు, తుఫానులు వచ్చే ప్రాంతాల్లో చెరువుల నిర్మాణం చేయకుండా ఉండడం మంచిది. మడ అడవుల ప్రాంతాలు కూడా యాసిడ్ సల్ఫేట్ నేలలు కావడం వల్ల చెరువుల నిర్మాణానికి మంచివి కావు.

- మడ అడవులు, రక్షిత ప్రాంతాలు, వ్యవసాయ భూములు, ఉప్పునీటి కయ్యలు, మెరైన్ పార్కులు రొయ్యల చెరువులకు వాడకూడదు.
- గ్రామాల్లో మనుషులు నివసించే ప్రాంతానికి కనీసం 100 మీ. దూరంలో మాత్రమే రొయ్యల చెరువులు నిర్మించాలి.
- మంచినీటి వసతికి కనీసం 100 మీ. దూరంలో మాత్రమే నిర్మించాలి.
- చిన్న చిన్న చెరువుల మధ్య కనీసం 25 మీ. దూరం ఉండాలి.
- పెద్ద పెద్ద చెరువులు కొన్ని సమూహాలుగా నిర్మించుకొని ఇలాంటి సమూహాల మధ్య మార్గాలు ఉండేలా చూసుకోవాలి.
- వ్యవసాయ భూములకు కనీసం 50-100 మీ. దూరంలో నిర్మించాలి.
- వీలైనంత ఎక్కువగా చెట్లు నాటుకోవాలి.

F టైగర్ రొయ్యల పెంపకం చేసే క్లస్టర్‌లో వన్నామి రొయ్యల పెంపకం ఎట్టి పరిస్థితులలో అనుమతించబడదు.

చెరువుల నిర్మాణం :

F చెరువు గట్లు వరదలకు తట్టుకొనేవిగా నిర్మించుకోవాలి. గాలి దిశ, నీటి ప్రవాహం, అలల ప్రమాణం మొదలైనవి దృష్టిలో ఉంచుకోవాలి.

F అవసరమైనప్పుడు చెరువులో నీటిని పూర్తిగా బయటికి పంపేందుకు వీలుగా డ్రైనేజ్ కాలువను, చెరువు అడుగు భాగం అవుట్‌లెట్‌లకు పైగా ఉండాలి.

F ఫారంలోని ప్రతి చెరువుకు ప్రత్యేకంగా ఇన్‌లెట్, అవుట్‌లెట్ ఉండాలి.

F స్లూయిస్ గేట్లు నీటి ప్రవాహాన్ని పూర్తిగా ఆపగలిగి, నెట్ ఫిల్టర్స్‌ను కలిగి ఉండాలి.

చెరువు తయారు చేయడం :

ఇంతకు ముందు సాగులో ఉన్న చెరువులైతే, పట్టుబడి తరువాత అడుగున ఉన్న బురదను తొలగించాలి. చెరువును బీటలు వారే వరకు ఎండబెట్టి, సున్నం చల్లాలి (50-100 పి.పి.యం).

కొత్తగా తవ్వుకునే చెరువు అయితే ఎండబెట్టి, దుక్కి దున్నాలి. చెరువు గట్లను బలంగా నిర్మించుకోవాలి. పంపులు ఇన్‌లెట్ కెనాల్స్

తగినంత పెద్దవిగా, నాలుగు నుండి ఆరు గంటల సమయంలో రిజర్వాయరు లేదా చెరువులు నింపే విధంగా ఉండాలి.

నీటిని సరఫరా చేసే కెనాల్‌లు రిజర్వాయరు నుండి అన్ని చెరువులకు భూమి ఆకర్షణ ద్వారా కాని, పంపుల ద్వారా కాని నీటిని పంపించే విధంగా ఉండాలి. సప్లై కెనాల్‌ల పరిమాణం ఎంత ఉండాలి అనేది సాగునీటి చెరువుల సైజు, పంపుల సామర్థ్యం, నీటి మార్పిడి అవసరాలపై ఆధారపడి ఉంటుంది. కల్చర్ చెరువుల సైజు 0.5-1 హెక్టార్ : 1-2 హెక్టార్స్ : చెరువు గట్లు 0.3-0.5, చెరువు గట్ల వాలు ఇసుక నేల అయితే 1:1.5, బంక మట్టి నేల అయితే 1:1, 5-1 హెక్టార్ చెరువుకి రెండు గేట్లు ఉండాలి. చెరువు విస్తీర్ణంతో సంబంధం లేకుండా నీటిని శుద్ధి చేసే ETP వసతి వెన్నామి రొయ్యల పెంపకానికి తప్పనిసరిగా ఉండాలి. డ్రైనేజ్ కాలువ చెరువు లోతైన ప్రాంతానికి కనీసం 50 సెం.మీ. కిందగా ఉండాలి. దీన్ని ఇఫ్యులెంట్ ట్రీట్‌మెంట్ పాండ్‌తో కలపాలి. చెరువు అడుగు భాగం 2-5 శాతం వాలుగా ఉండాలి. కనీసం 10 శాతం కల్చర్ ఏరియాలో ETP ఉండాలి. ETP ఈ కింది వాటిని కలిగి ఉండాలి.

F సెటిల్‌మెంట్ చెరువు 90×24×1.2, మీటర్లు : 5 బఫెల్ గోడలు

F బయో చెరువులు రెండు ఉండాలి. ఒక్కొక్కటి 30×36×1.5 మీటర్లు.

F ఆపరేషన్ చెరువు 19×36×1.7 మీ. 3 EHP ఎయిరేటర్లు 2 ఉండాలి.

రొయ్య పిల్లల ఎంపిక :



రొయ్య పిల్లల నాణ్యతపైనే పెరుగుదల, బతుకుదల శాతం ఆధారపడి ఉంటుంది. రొయ్య పిల్లల సాంద్రతను బట్టి కల్చర్

సమయంలో చెరువులో తయారైన వ్యర్థాల ప్రమాణం పెరుగుతుంది. చెరువులో రొయ్య పిల్లల సంఖ్య పెరిగే కొద్దీ ఎక్కువ మేత ఇవ్వాలి. చెరువులో రొయ్య పిల్లల సంఖ్య అధికమయ్యే కొద్దీ రొయ్యలకు ఒత్తిడి ఎక్కువ అవుతుంది. ఇందువల్ల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉంది. ఇంతే కాకుండా చెరువుల నుండి బయటకు పంపించే నీరువల్ల కాలుష్యం రావచ్చు. ఈ కారణం వల్ల కింద చెప్పిన విధానాలు పాటించాలి.

- రిజిస్ట్రేషన్ చేసిన హేచరీల నుండి ఆరోగ్యకరమైన, ఎటువంటి రోగకారకాలు లేని రొయ్య పిల్లలను మాత్రమే ఎంచుకోవాలి.
- చెరువులో ప్రతిరోజు వేసే మేతను పుస్తకంలో రాసి ఉంచడం ద్వారా మేత పరిమాణం, FCR నిర్ధారించడానికి, మేత వ్యర్థం అవకుండా చూడటానికి వీలు అవుతుంది.

వైరస్ వ్యాధి రహితమైన ఒకే సైజు, పారదర్శకంగా ఉండే రొయ్య పిల్లలను ఎంపిక చేసుకోవాలి. శరీరంపైన ఎలాంటి జీవరాశులు ఉండకూడదు. నీటి గమనానికి ఎదురుగా ఈదగలిగి ఉండాలి. కండరాలు : జీర్ణనాళం 4 :1, జీర్ణ నాళం పూర్తిగా ఆహారంతో నిండి ఉండాలి. PL 10 ఆ పైన ఉన్న పిల్లలు వాడాలి.

రొయ్య పిల్లల ప్యాకింగ్, రవాణా :

రవాణా చేయాల్సిన దూరాన్ని బట్టి రూ. 1500, 2000 పిల్లలు, 5వ వంతు నీరు, మిగతాది ఆక్సిజన్ ఉండాలి. ప్యాక్ చేసేటప్పుడు ఒక రొయ్యకు 7-10 చొప్పున ఆర్టిమియ నాప్లియ కవర్‌లో వేయాలి. ప్యాకెట్‌కి 0.5 గ్రా. ఆక్టివేటెడ్ కర్బనం వేయాలి. ఎయిర్ కండిషనర్ లేదా ఇన్సులేటెడ్ వాహనం (20-25^0 సెం.)ల ద్వారా రవాణా చేసుకోవాలి.

రొయ్య పిల్లలను చెరువులో వదులుట :

తయారు చేసుకొన్న ఎయిరేషన్ ఇచ్చిన చెరువుల్లోనే ఒక గంట ఎక్లమటైజ్ చేసి పొద్దునపూట పిల్లలను వదులుకోవాలి. అలా వదిలే ముందు చెరువులో ఎయిరేటర్లు వాడాలి.

నీటి యాజమాన్యం :

నాణ్యమైన నీటిని అందించడం రొయ్యల పెంపకానికి ముఖ్య అవసరం. పెరుగుదల, బతుకుదల శాతం, ప్రత్యుత్పత్తి నీటి నాణ్యతపై ఆధారపడి ఉంటాయి. నీటి నాణ్యత భౌతిక, రసాయనిక, జీవ సంబంధిక ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది. ప్రమాణాలు తగు

మోతాదులో నీటిలో ఉండేలాగ చూడటం పంట సఫలం అవడానికి ముఖ్యకారణం. రొయ్యల ఉత్పత్తి పెరగడానికి, వ్యాధులు తగ్గించడానికి, నాణ్యమైన రొయ్యల పంట పొందడానికి నీటి నాణ్యత ముఖ్యం. వెన్నామి రొయ్యలు నీటి ఉష్ణోగ్రత, ఉప్పదనంలో వ్యత్యాసాలను బాగా తట్టుకోగలవు.

నీటి ప్రమాణాలు	అనుకూలమైన విలువ
నీటిలోతు (మీ.)	1.5 అంతకన్నా ఎక్కువ
ఉష్ణోగ్రత (^{0}సెం)	25-32
ట్రాన్స్‌ఫరెన్సీ (సెం.మీ)	35
పి.హెచ్	7.5-8.5
ఉప్పదనం (PPT)	10-25
ప్రాణ వాయువు (PPM)	4-5
అల్కలైనిటి (PPM)	100-200
నైట్రేట్ అమ్మోనియా (PPM)	1.0
అయోనైజ్ కాని అమ్మోనియా (PPM)	0.015 అంతకన్నా తక్కువ
కాల్షియం, మెగ్నీషియం (PPM)	200
హైడ్రోజన్ సల్ఫైట్ (PPM)	0.03 అంతకన్నా తక్కువ

రొయ్యలు తినగా మిగిలిన మేత అది విసర్జించిన మలినాలు, ఇతర వ్యర్థ పదార్థాల వల్ల నీటి నాణ్యతలో తేడాలు వచ్చి కాలుష్యం ఏర్పడుతుంది. ఇచ్చిన మేతలోని 35 శాతం సేంద్రీయ రూపంలో కర్బనం, 89 శాతం నత్రజని, 68 శాతం భాస్వరం చెరువుల్లో ఉండిపోతాయి.

నీటిలో కరిగిన ఆక్సిజని (5 పిపియం) :

ఇది ప్రతిరోజు చూడవలసిన ముఖ్యమైనది. కిరణజన్య సంయోగక్రియ, శ్వాస క్రియ, వృక్ష ప్లవకాల కారణంగా ఒకరోజులో దీని విలువ మారుతూ ఉంటుంది. కిరణ జన్య సంయోగ క్రియ వల్ల మిట్టమధ్యాహ్నం తరువాత ఇది అత్యధికంగా ఉండి, శ్వాస క్రియ కారణంగా సూర్యోదయానికి ముందు తక్కువగా ఉంటుంది. రొయ్యలు మేత తినడానికి, సేంద్రియ పదార్థాలు కుళ్ళి తద్వారా పోషకాలు నీటిలోకి విడుదల అవడాన్ని ఇది నియంత్రిస్తుంది. ఒక పిపియమ్ కన్నా ఆక్సిజన్ తక్కువగా ఉంటే రొయ్యలు ఆహారం తీసుకోవు. ఇందువల్ల పెరుగుదల తగ్గిపోయి కొద్ది కాలానికి రొయ్యలు చనిపోవచ్చు.

చెరువు మొత్తంలో ఆక్సిజన్ తగ్గడానికి ముఖ్య కారణాలు : మేత ఎక్కువగా ఇవ్వడం, చెరువులోకి వస్తున్న నీటిద్వారా పోషకాలు రావడం, ఈ పోషకాల వల్ల వృక్ష ప్లవకాలు ఎక్కువ సంఖ్యలో పెరగడం, అధిక ఉష్ణోగ్రతలు. ఆక్సిజన్ తక్కువగా ఉంటే ఎయిరేటర్లు వాడాలి. ప్రతి 300 కేజీల రొయ్యలకు 1 హెచ్‌పి ఎయిరేటర్లు తప్పని సరిగా వినియోగించాలి.

రొయ్యలపై ఆక్సిజన్ ప్రభావం :

ఆమ్లజని (PPM)	ప్రభావం
0.3	చనిపోవటం
1-2	ఎక్కువ కాలం ఉంటే రొయ్యలు చనిపోతాయి
2-3	పెరుగుదల తగ్గిపోవటం, మేత తినడం తగ్గటం
4-5	సరైన పెరుగుదల మంచి ఎఫ్‌సిఆర్

ప్రతివారం పి.హెచ్, ఉప్పదనం, అల్కలినిటి, అమ్మోనియా, నైట్రేట్, హైడ్రోజన్ సల్ఫైడ్ వంటివి పరీక్షించాలి. పి.హెచ్ : సున్నం వాడటం ద్వారా పి.హెచ్ వ్యత్యాసాలు తగ్గించవచ్చు. 7-8.5 పి.హెచ్ రొయ్యల పెరుగుదలకు అనుకూలం. పి.హెచ్ పగలు తక్కువగా ఉండి రాత్రి పూట ఎక్కువగా ఉంటుంది. పి.హెచ్ ఎక్కువగా ఉంటే జిప్సం వాడటం ద్వారా తగ్గించుకోవచ్చు. పి.హెచ్ ఎక్కువగా ఉంటే హానికరమైన అన్‌అయోనైజ్డ్ అమ్మోనియా పెంచుతుంది. కార్బన్ డైఆక్సైడ్ వాడకాన్ని బట్టి పిహెచ్ విలువలో వ్యత్యాసాలు వస్తాయి. సూర్యోదయం కాలంలో అతి తక్కువగా ఉండి, మిట్ట మధ్యాహ్నం తరువాత ఎక్కువగా ఉంటుంది. నీటి అల్కలినిటి మధ్యస్థంగా ఉన్నప్పుడు పిహెచ్ వ్యత్యాసాలు తక్కువగా ఉంటాయి.

పి.హెచ్	ప్రభావం
< 4	మరణం
4.5-7	తక్కువ పెరుగుదల, సరిగ్గా మేత తినకపోవడం
7-9	మంచి పెరుగుదల & FCR
9-9.5	పెరుగుదల తక్కువ, తక్కువ ఆహార వినియోగం
> 9.5	మరణం

ఉష్ణోగ్రత (25°-32° సెం.) :

జీవుల జీవన క్రియ, ఆహార వినియోగం, శ్వాస క్రియ నీటిలో కరిగిన ఆమ్లజని, అమ్మోనియా ప్రభావం ఉష్ణోగ్రతపై ఆధారపడి ఉంటాయి. నీటి ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు అందులో ఎక్కువ ఆమ్లజని ఉంటుంది. ఉష్ణోగ్రత 32° కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు రొయ్యల పెరుగుదల తగ్గుతుంది.

మేత యాజమాన్యం :

రొయ్యల పెంపకంలో ముఖ్యమైన ఇన్‌పుట్ మేత. వెన్నామి సాగు ఎక్కువ శాతం పెరుగుతున్న కొద్దీ మేతకు గిరాకీ బాగా పెరుగుతున్నది. సాగుకు అయ్యే వ్యయంలో 50 శాతం కన్నా ఎక్కువ మేతకు ఖర్చవుతుంది. నాణ్యమైన మేత, సరైన యాజమాన్య పద్ధతులు, నాణ్యమైన రొయ్య పిల్లలు ఉంటే రైతులు అధిక లాభాలు పొందవచ్చు. రొయ్యలు తినకుండా వదిలేసిన మేత కుళ్ళినప్పుడు విషవాయువులైన

అమ్మోనియా (NH_3) హైడ్రోజన్ సల్ఫైడ్ (H_2S) విడుదలవుతాయి. ఆక్సిజన్ తక్కువగా ఉన్న సమయంలో ఈ విషవాయువులు రొయ్యలపైన ప్రభావం చూపుతాయి. మోతాదుకు మించి హెచ్చు మేత వినియోగించరాదు.

మంచి మేత - లక్షణాలు :

- ఒకే రకమైన రంగు, పరిమాణం, ఆకారం
- 3 గంటల కన్నా ఎక్కువ నీటిలో కరగకుండా ఉండడం
- మేత చెరువులో జల్లినప్పుడు నెమ్మదిగా నీటిలోకి దిగడం.
- బాగా జీర్ణమవడం
- ఎఫ్.సి.ఆర్ తక్కువగా, ప్రతి రోజూ రొయ్యలు పెరిగే బరువు, ఎక్కువగా ఉండడం.

వెన్నామీ ఆహారపు అలవాట్లు :

ఇవి సర్వ భక్షకాలు జీర్ణ నాళం చిన్నదిగా ఉండడంవల్ల రోజులో ఎక్కువసార్లు (4-6) మేత ఇవ్వాల్సి ఉంటుంది. రొయ్యలు అలలకు వ్యతిరేకంగా ఈదుతూ ఉంటాయి. నీటిలో ఉన్న, నీటి అడుగుకు చేరిన మేతను రొయ్యలు తింటాయి. ఆక్సిజన్ మరీ తక్కువగా ఉన్నప్పుడు తప్పించి రొయ్యలకు ఏ సమయంలోనైనా మేత ఇవ్వవచ్చు.

రొయ్యల చెరువుల వాతావరణం - రొయ్యల మేత :

రొయ్యల చెరువుల వాతావరణం బాగా ఉంటే రొయ్యలు మేత బాగా తీసుకొని బాగా పెరుగుతాయి. నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ తక్కువగా (< 4 PPM) ఉంటే రొయ్యల ఆకలి తగ్గిపోతుంది. 2 PPM కన్నా డి.ఓ తక్కువగా ఉంటే రొయ్యలు మేత తినడం ఆపేస్తాయి. 28°-30° సెం. ఉష్ణోగ్రత రొయ్యలకు అనుకూలంగా ఉంటుంది. ఉష్ణోగ్రత ప్రతి 20° సెం. తగ్గుతూ ఉంటే రొయ్యలు తినే మేత 30 శాతం తగ్గుతుంది.

చెరువు అడుగు భాగం పాడైతే రొయ్యలు మేత తినే పద్ధతిలో మార్పు వస్తుంది. మేత ఎక్కువగా ఇవ్వడం, ఎక్కువసార్లు ప్లాంక్టన్ అకస్మాత్తుగా చనిపోవడం, డి.ఓ. తక్కువ స్థాయిలో ఉండడం, ఎక్కువ సంఖ్యలో రొయ్య పిల్లలు, చెరువులు సరిగా తయారు చేసుకోకపోవడం వల్ల చెరువు అడుగు భాగం పాడైపోతుంది. మేత జల్లే ప్రాంతం కలుషితాలు, హానికర వాయువులు లేకుండా ఉండాలి.

- సశేషం -

- డా॥ బాపట్ల చామేండేశ్వరీ దేవి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ & హెడ్
మత్స్య పరిశోధనా స్థానం, కాకినాడ, ఫోన్ : 0884-2374267

Aqua Tech

Proudly Announcing...

12th Aqua Tech Expo-2016

EXHIBITION & SEMINAR

on **7, 8 MAY** 2016

(Saturday & Sunday)

Venue :

SRI SURYA TEJA FUNCTION HALL A/c,
PALAKOLLU, Bhaggeswaram, West Godavari Dist.

ENTRANCE FREE

For Details Contact :

AQUA TECH

H.O. : # 2-92, Hy Doctor Hospital Apartment, 2nd Floor, 2/1,
AKIVIDU - 534235 (Bhimavaram), W.G. Dist.
E.O. : # 30-6-42, Likkipullayya Street, Durga Agraharam, Vijayawada-2.

9849208657, 9550541258

editoraquatech@yahoo.com joseph.kona@gmail.com

చింత చెట్టు - వైద్య పరమైన ఉపయోగాలు

చింత ఒక వృక్షం. దీన్ని 'భారత దేశపు ఖర్జూరం' అంటారు. చింతచెట్టు ఇంచుమించు 20 మీటర్ల ఎత్తు పెరుగుతుంది. ఇవి వేసవికాలంలో కూడా దట్టంగా ఉండి చల్లని నీడనిస్తాయి. దక్షిణ భారత దేశీయుల ఆహారంలోను, వైద్యంలోనూ చింతాకు, చింతకాయ, చింతపండు, చింతపిక్కలు, చింతకొమ్మ, చింతకలప, చింతచెట్టు, చింతపుష్పం, చింత చిగురు ఇలా అన్ని భాగాలూ ఉపయోగపడతాయి.

వైద్యపరంగా ఉపయోగాలు :

^ వైద్య పరంగా కూడా దీనికి ఉన్న ప్రాముఖ్యత వల్ల ఆయుర్వేదం, హోమియోపతి మొదలైన వైద్య విధానాల్లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందంటే ఆశ్చర్యం ఏమీ లేదు.

^ ఇక ఈ చింతచెట్టు నుంచి లభ్యమయ్యే అతి ముఖ్య పదార్థం చింతకాయలు, చింతపండు. వీటిని పచ్చళ్ళలో వంటకాలలో విరివిగా నిత్యం వినియోగిస్తూ ఉంటారు.

^ గింజలు, ఉట్టి తీసిన 100 గ్రాముల చింతపండు 283 కేలరీల శక్తిని ప్రసాదిస్తుంది.

^ సిట్రిక్ యాసిడ్ గుణాలు కలిగున్న చింతపండు ఆయుర్వేదపరంగా పులితేనుపులు అరికట్టడానికి, కడుపు ఉబ్బరానికి, జ్వరం, వికారం మొదలైన రోగాలకు మందులా వాడతారు.

^ ఆకలి మందగించినవారు ఉదయాన్నే 4-5 చెంచాల చింతపండు రసాన్ని సేవిస్తే మంచి ఆకలి పుడుతుంది.

^ శరీరంలోని వాపులకు, నొప్పులకు చింతపండు రసంలో ఉప్పు కలిపి మసాజ్ చేస్తే మంచి ఉపశమనం ఉంటుంది. అలాగే దెబ్బల వల్ల వచ్చిన వాపులకు, బెణుకులకు చిక్కటి చింతపండు రసం తీసి దాన్ని ఉడికించి గోరు వెచ్చగా ఉన్నప్పుడే ఆ వాపులపై పూస్తే వెంటనే తగ్గుతాయి.

^ భోజనానంతరం రసం (చారు) పోసుకోవడంలో ఉన్న మర్మం ఏమిటంటే ఇది జీర్ణశక్తిని పెంచి తిన్నది తేలికగా జీర్ణం అవుతుంది. అజీర్ణ రోగాలకు, జీర్ణ శక్తిని పెంచడానికి చింతపండు దివ్య ఔషధంగా ఉపయోగపడుతుంది.

^ గ్లాసుడు పాలలో కాచి చల్లార్చిన చింతపండు రసం 4-5 చుక్కలు వేస్తే పాలు విరిగిపోయి పైన నీళ్ళు తేలతాయి. ఆ నీటిని కనుక రోజుకు మూడు పూటలా తాగుతూ ఉంటే రోగాలనుంచి విముక్తి కలుగుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది.

^ చింత చిగురు రసంలో పటిక బెల్లం కలిపి తాగితే పచ్చ కామెర్ల వ్యాధికి నివారణ కలుగుతుంది. వాతాన్ని హరిస్తుంది. మూల వ్యాధులకు ఉపశమనాన్ని కలిగిస్తుంది.

^ చింత చిగురు ఉడికించి కీళ్ల వాపులకు రాసినట్లయితే వాపు, నొప్పి తగ్గిపోతాయి.

^ దక్షిణ భారతదేశంలో ప్రజలు ఎక్కువగా చారు, సాంబారు మొదలైనవి ప్రతిరోజూ వాడుతూ ఉంటారు కాబట్టి మూత్రకోశ వ్యాధులు, మూత్రకోశంలో రాళ్ళు మొదలైన వ్యాధులు తక్కువగా ఉంటాయి. గుండె జబ్బులకు కూడా ఇది మంచి ఉపశమనాన్ని ఇస్తుంది.

^ చింతగింజలు కూడా ఆరోగ్య విషయంలో ఆయుర్వేదపరంగా ఎంతో విలువైనవి. చింతగింజలు పొడిచేసి ప్రతిరోజు చెంచాడు పొడి నీటిలో కలిపి సేవిస్తూ ఉంటే ఆమశంక, జిగట విరేచనాలు తగ్గుతాయి. అలాగే తినే పదార్థంగా అనుపానంగా చింతగింజల పొడిని సేవిస్తూ ఉంటే రక్తస్రావం తగ్గుతుంది.

^ చింతపిక్కల పొడిలో పంచదార కలిపి వారం రోజుల పాటు తీసుకుంటే వీర్య స్కలనాన్ని నివారిస్తుంది. వీర్యాభివృద్ధి చేస్తుంది.

^ చింతచిగురులో విటమిన్ ఎ, సి, ఐరన్ పుష్కలంగా ఉన్నాయి.

^ చింత కర్ర బొగ్గుగా కాల్చి ఆ బొగ్గుల పొడిలో ఉప్పు, పిప్పర్‌మెంట్ పువ్వు కలిపి పళ్ళపొడి తయారు చేస్తారు.

^ చింత బొగ్గులపొడిలో నువ్వుల నూనె కలిపి కాలిన చోట రాస్తే కాలిన గాయాలు మానిపోతాయి.

^ అన్నకోశ వ్యాధితో బాధపడేవారు లవంగాలు, దాల్చినచెక్క నూరి 10 మి.లీ. చింతపండు రసంలో కలిపి ప్రతి 4 గంటల కొకసారి పుచ్చుకుంటూ ఉంటే మంచి గుణం కనబడుతుంది.

^ 120 మి.లీ. చింతపండు రసంలో ఆరు గ్రాముల పంచదార కలిపి సేవిస్తూ ఉంటే తలతిరగడం తగ్గుతుంది.

^ చింత గింజల పొడి డయేరియాను నివారిస్తుంది. డిసెంట్రీకి చక్కని ఔషధంగా పని చేస్తుంది.

^ చింత చెట్టు వేరు గుండె అనారోగ్యాలను నివారిస్తుంది.

^ చింత గుల్ల నుంచి చింతపండులో విటమిన్ బి, కాల్షియం అధికంగా ఉంటాయి.

^ చింతలో ఉన్న వెరైటీల్లో తీపి చింత అని ఒకటుంది. ఆ పండు గుజ్జుతో శీతల పానీయాలు తయారు చేసుకుని సేవిస్తూ ఉంటారు.

^ పులుపు చింతతో ఊర గాయలు తయారుచేసి దేశ విదేశాలలో విక్రయించడంతో చింతపండు ప్రపంచ మార్కెట్‌లో ఎంతో స్థానాన్ని పొందింది.

^ ఫిలిప్పైన్స్‌లో చింతాకుతో చేసిన టీ మలేరియా జ్వరానికి వైద్యంగా వాడతారు.

^ చింత చెట్టు పువ్వులు తెచ్చి నీడన ఆరబెట్టి దంచి నిలువ ఉంచుకుని రోజూ పూటకు 6 గ్రా. మోతాదుగా 12 గ్రా. మంచి వెన్నతో కలుపుకుని తింటూ ఉంటే రక్తం కారే రక్త మొలలు హరించి పోతాయి.

^ పశువుల్లో కడుపులో క్షారత్వాన్ని పోగొట్టడానికి చింత పండు పులుసును తాగిస్తారు.

గ్రంథోక్త ఆయుర్వేద గృహ చికిత్సలు :

^ బెల్లం కలిపిన నీళ్లను చింతపండు కరిగించిన నీళ్లకు కలిపి దాల్చిన చెక్క పొడి, యాలకుల గింజల పొడి, మిరియాలనూ కలిపి లోపలకు తీసుకోవడంతోపాటు ఇదే నీళ్లను కొంచెంసేపు నోటిలో ఉంచుకుని పుక్కిలించి ఉమ్మేయాలి (కవలం). దీంతో రుచి గ్రాహకాలు ఉత్తేజితమవుతాయి. ఆకలి పెరుగుతుంది. (వృందమాధవ)

^ చింత గింజలపై ఉండే తోలు, శొంఠి, సైంధవ లవణం, వాము వీటిని మెత్తగా దంచి సమానంగా కలిపి నిల్వ చేసుకోవాలి. దీన్ని అర టీ స్పూన్ మోతాదుగా తాజా మజ్జిగతో కలిపి తీసుకుంటే నీళ్ల విరేచనాలు వెంటనే తగ్గుతాయి. (వైద్య మనోరమ)

^ లేత చింతాకులను ముద్దగా దంచి రసం పిండి, కొద్దిగా ఉప్పు కలిపి తీసుకుంటే రక్తస్రావంతో కూడిన ఆర్శమొలలు తగ్గుతాయి. (సిద్ధోషజ మణిమాల)

^ చింతాకులను నువ్వులనూనె, నెయ్యిలో వేయించి, పెరుగు, దానిమ్మ గింజలతో కలిపి ఉడికించి ధనియాల పొడిని శొంఠి పొడినీ చిలకరించి కూరగా తయారు చేసి తింటే రక్తంతో కూడిన మొలలు, మలద్వారంలో నొప్పి, వీటికి కారణమైన మలబద్ధకం ఇవన్నీ తగ్గుతాయి. (చరక సంహిత)

^ బియ్యం నూకతో జావ తయారు చేసుకొని, దానికి కొద్దిగా చింతపండు రసాన్ని కలిపి తీసుకుంటే రక్తస్రావంతో కూడిన ఆర్శమొలలు, మల ద్వారంలో దురద ఇవన్నీ తగ్గుతాయి. (చరక సంహిత)

^ విరేచనాలు, వృద్ధాప్యం తదితర కారణాల వల్ల కొంతమందికి మలద్వారం జారుతుంది. ఇలాంటి సందర్భాల్లో మలద్వారాన్ని తిరిగి స్వస్థానంలో ఉంచి, చింత గింజలను వేయించి, పొడిచేసి కొద్దిగా నీళ్ల కలిపి పేస్టులాగా చేసి మలద్వారం మీద పూసి బ్యాండేజీ కట్టుకోవాలి. దీంతో మల ద్వారపు కండరాలు గట్టిపడి చీటికీమాటికీ మలద్వారం జారకుండా ఉంటుంది. (సిద్ధోషజ మణిమాల)

^ చింతపండ్ల ఒలుపు 1 భాగం, పసుపు 2 భాగాలు, సర్జ రసం 3 భాగాలు, గలిజేరు వేరు 1 భాగం, జాజికాయ ఆకులు 9 భాగాలు ఈ మొత్తాల్లో వీటిని తీసుకొని ఎండబెట్టి పొడిచేసి నీళ్లతో కలిపి నూరి కణికలు చేసి ఎండబెట్టాలి. దీన్ని నిప్పుల మీద వేసి పొగని పీల్చితే దగ్గు తగ్గుతుంది. (హుక్కా యంత్రంతో కూడా పీల్చవచ్చు) (వైద్య మనోరమ)

^ చింత పండు, చింతాకు రసం వీటిని కలిపి పేస్టులాగా తయారుచేసి కొద్దిగా వేడిచేసి ప్రమాదాల్లో ఏర్పడిన గాయం మీద వాపు మీద పూసి కట్టుకుంటే వాపు, నొప్పి వంటివి తగ్గుతాయి. (భవప్రకాశ)

^ ఎముకలు విరగడం వల్ల వాపు, నొప్పి వంటివి తయారైతే చింతపండ్ల గుజ్జును వేడిచేసి, పుల్లని మజ్జిగను, నువ్వుల నూనెనూ కలిపి పట్టు వేసుకోవాలి. దీంతో వెంటనే విరిగిన ఎముకల కారణంగా తయారైన వాపు తగ్గుతుంది. (భవ ప్రకాశ)

^ చింతపండ్ల గుజ్జుకు నిమ్మరసం, సున్నం మీద తేటను కలిపి విరిగిన ఎముక మీద పూసి కట్టు కట్టుకుంటే వాపు, నొప్పి వంటివి తగ్గుతాయి. త్వరగా ఎముక అతుక్కుంటుంది. (సిద్ధ భేషజ మణిమాల)

^ చింత చెట్టు వేరు పైనుండే బెరడును సేకరించి సానరాయి మీద నీళ్లు చిలకరిస్తూ గంధం తీసి నల్లని బిందువుల మీద పూసుకుంటూ వాటిలోని గాఢత తగ్గుతుంది. (అష్టాంగ సంగ్రహం)

^ చింత గింజలను ఒకరోజంతా నీళ్లల్లో నానబెట్టి పాలతో కలిపి మెత్తగా నూరి, ఒక టీస్పూన్ మోతాదుగా తీసుకుంటుంటే మహిళలను ఇబ్బంది పెట్టే తెల్లబట్ట సమస్య తగ్గుతుంది. ఇలాగే ఎముక మూలగ నుంచి కారే స్రావాలు కూడా తగ్గుతాయి. (వైద్య మనోరమ)

^ చింతాకులను, పసుపును కలిపి చన్నీళ్లతో తీసుకుంటే చికెన్ పాక్స్, స్మాల్ పాక్స్, మీసిల్స్ వంటి వైరల్ వ్యాధులు నియంత్రణలో ఉంటాయి. (చక్రదత్త)

^ చింతపండుతో చారు లేదా రసం తయారు చేసుకొని వాడితే జలుబు, ముక్కు కారటం వంటి సమస్యలు తగ్గుతాయి. కఫం ముదిరిన తరువాత షడ్బిందు తైలాన్ని ముక్కులో చుక్కల మందుగా వాడాలి. (చక్రదత్త)

^ జముడు, మోదుగ, ఉత్తరేణి, చింత, జిల్లేడు, నువ్వు చెట్టు, యవక్షారం, స్వర్జికాక్షారం (షోడా ఉప్పు) ఈ క్షారాలను కలిపి గాని, విడివిడిగా గాని చాలా అల్పమాత్రలో తీసుకుంటుంటే కడుపులో పెరిగే పెరుగుదలలు తగ్గుతాయి. (భవ ప్రకాశ)

^ చింతాకులను, నువ్వు పువ్వులను (మగవి) కలిపి మెత్తని ముద్దగా నూరి వేడిచేసి నొప్పి ఉన్న చోట పట్టుగా వేసుకుంటే వాతపు నొప్పి, నరాల నొప్పి తగ్గుతుంది. (వంగసేన)

^ బియ్యం నూక, నువ్వులు, ఆముదం గింజలు వీటిని వేయించి, పొడిచేసి నీళ్లు కలిపి గుజ్జుగా తయారు చేసి కండరాలు బిగదీసుకు పోయిన చోట లేపనం చేసుకుంటే కండరాలు పట్టుకుపోవడం, నొప్పి వంటి సమస్యలు తగ్గుతాయి. (వైద్య మనోరమ)

^ చింత ఆకులతో కషాయం తయారు చేసి వాపు తయారైన భాగం మీద ధారగా పోస్తే వాపు తగ్గుతుంది. (హారిత సంహిత).

- డాక్టర్. యన్. క్రిష్ణ ప్రియ, అగ్రికల్చర్ పి.హెచ్.డి.,
వ్యవసాయ విస్తరణ విభాగం, ఫోన్ : 9493588885
యం.చంద్రశేఖర్ రెడ్డి, సైంటిస్ట్ (అగ్రికల్చరల్ ఎకనామిక్స్),
లాం ఫారం, గుంటూరు.

సమస్య - పరిష్కారం

నోవా రైతు సేవా కేంద్రం వారి సౌజన్యంతో

మీ ప్రశ్నలు పంపించవలసిన చిరునామా :
అగ్రి క్లినిక్ సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
ప్లాట్ నెం. 5, MJR రెసిడెన్సీ,
విరల్ నగర్, చినతోకట్ట,
న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్ - 11
Phone : 040 - 40206238
E-mail : agriclinic.org@gmail.com

X అపరాలు వేసి (మినుము, పెసర) వేసి 15 రోజులవుతుంది. మొక్కల పెరుగుదలకు ఏంచేయాలి?

శ్రీనివాస రెడ్డి, పిఠాపురం (గ్రామం) & (మండలం),
తూర్పు గోదావరి (జిల్లా),
ఫోన్ : 9290664354

- పంట వేసిన 30 రోజుల్లోపు పెరుగుదల అనేది చాలా ముఖ్యం. పంట బాగా ఎదగాలంటే మొక్కకి కావలసిన పోషకాలన్నీ సరైన సమయంలో అందేలా చేయాలి. దీనికి **నోవా వారి వండర్** గుళికలు వేసుకున్నట్లయితే మొక్కకి కావలసిన పోషకాలు సకాలంలో అందేలా చేస్తుంది. మొక్క వేరు వ్యవస్థను వృద్ధి చేసి భూమి నుండి అధిక మోతాదులో పోషకాలను గ్రహించేలా చేస్తుంది. **నోవా వారి వండర్ గ్రాన్యుల్స్** ఎకరానికి 1.5-3 కిలోలు మొక్క మొదళ్ళ దగ్గర పైపాటుగా ఇతర కాంప్లెక్స్ ఎరువులతో కలిపి గాని, విడివిడిగా గాని వేసుకోవచ్చు. *నోవా మ్యాక్స్* 2.5 గ్రా. / లీటరు నీటికి దీనితో పాటు **పినాకిల్** 2.5 మి.లీ. / లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే మొక్కపెరుగుదల బాగుంటుంది.

X వంగలో మొవ్వు , కాయ తొలుచు పురుగు నివారణ తెలపండి?

బిక్కు, ఈముకుంట (గ్రామం)
వాంకిడి (మండలం), ఆదిలాబాద్ (జిల్లా),
ఫోన్ : 9948724663

- ఈ పురుగు నాటిన 30-40 రోజుల నుండి ఆశిస్తుంది. మొక్క పెరుగుదల దశలో మొవ్వును, తరువాత దశలో కాయలను తొలచి నష్టాన్ని కలుగచేస్తుంది. తద్వారా కాయలు వంకర్లు తిరిగిపోతాయి. కొమ్మల చివర్ల పెరుగుదల ఆగిపోతుంది. దీని నివారణకు **నోవా వారి కాన్ఫిడ్లస్** 100 మి.లీ. / ఎకరానికి లేదా **నోవా వారి నోమోర్** 150 మి.లీ. / ఎకరానికి దీనితోపాటు **నోవా వారి ప్రోమిన్** 5 గ్రా. / లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే ఈ పురుగును నివారించవచ్చు.

X టమాటాలో ఆకుమాడు తెగులు నివారణ తెలపండి?

ధనుంజయ రెడ్డి, ఉగ్గుమూడి (గ్రామం)
శ్రీకాళహస్తి (మం), చిత్తూరు (జిల్లా)
ఫోన్ : 9704227119

- ఈ తెగులు ఆశించిన మొక్కల ఆకుల మీద, కాండం మీద, కాయల మీద గోధుమ రంగుతో కూడిన మచ్చలు ఏర్పడి క్రమేణా ఆకులు మాడి, ఎండిపోతాయి. తద్వారా పంట దిగుబడి తగ్గుతుంది. దీని నివారణకు **నోవా వారి కాండ్రియా** 250 మి. లీ. / ఎకరానికి లేదా **ఎక్స్‌ట్రీం** 250 మి.లీ. / ఎకరానికి దీనితో పాటు **నోవా సూపర్ 789** 250 గ్రా. / ఎకరానికి కలిపి పిచికారి చేసినట్లయితే ఈ తెగులును నివారించవచ్చు.

X మిరపలో కొమ్మ ఎండు తెగులు ఎక్కువగా ఉంది నివారణ తెలపండి?

మాధవ రెడ్డి, ఇక్కంపల్లి (గ్రామం)
షాద్‌నగర్ (మం), మహబూబ్‌నగర్ (జిల్లా)
ఫోన్ : 9949869210

- ఈ తెగులు ఆశించిన మొక్క యొక్క ముదురు కొమ్మల బెరడుపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. కొమ్మలు పై నుండి కిందకు ఎండుతాయి. కొమ్మకుళ్ళు తెగులు ఆశించిన మొక్కల్లో లేత చిగుళ్ళు మాడిపోయి కొమ్మల కణుపుల వద్ద కుళ్ళు కనబడి కొమ్మలు విరిగిపోతాయి. దీని నివారణకు **నోవా వారి కాండ్రియ** 2.5 మి.లీ. / లీటరు లేదా **సంజీవని** 3 గ్రా. / లీటరు నీటికి దీనితోపాటు *నోవా మ్యాక్స్* 2.5 గ్రా. / లీటరు నీటికి కలిపి పిచికారి చేసి నివారించవచ్చు.

X మిరపలో వైరస్ అధికంగా ఉంది. నివారణ తెలపండి?

రాము, సంజీవ పురం (గ్రామం)
నార్పల (మం), అనంతపురం (జిల్లా)
ఫోన్ : 9000932257

- ఈ జెమిని వైరస్ అనేది ఎక్కువగా తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది. తెగులు ఆశించిన మొక్కల ఆకులు చిన్నవిగా మారి పైకి ముడుచుకొని పడవ ఆకారంలోకి మారతాయి. ఆకులు ఈనెలు ఆకుపచ్చగానూ, ఈనెల మధ్య లేత ఆకుపచ్చ లేదా పసుపు పచ్చ రంగు కలిగి ఉండి కణుపుల మధ్య దూరం తగ్గుతుంది. ఆకుల మీద బొబ్బలు బొబ్బలుగా ఏర్పడి ముడుచుకుంటాయి. పెరుగుదల లోపించి మొక్కలు గిడసబారతాయి. పూత, కాత ఉండదు, తెల్లదోమలు నివారించడానికి **నోవా వారి పంచామృత్** 2.5 మి.లీ / లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. వైరస్ తెగులు వ్యాప్తి చెందకుండా **ఐ-స్టాప్** 400 గ్రా. / ఎకరానికి లేదా **యూనిక్ ప్లస్** 100 మి.లీ. దీనితో పాటు **ప్రోమిన్** 500 గ్రా. / ఎకరానికి కలిపి పిచికారి చేయాలి.

Q వేసవి లోతు దుక్కుల వల్ల ఉపయోగాలు తెలపండి?

ముని స్వామి, ఉగ్గుమూడి (గ్రామం)
శ్రీకాళహస్తి (మం), చిత్తూరు (జిల్లా)
ఫోన్ : 9959751947

- వేసవిలో లోతుగా దుక్కి దున్ని తొలకరి వర్షాలకు గొర్రు గుంటకతో దున్నినప్పుడు నేల బాగా గుల్లబారుతుంది. దీని ద్వారా నేలలో వాయు ప్రసరణ బాగా జరుగుతుంది. తద్వారా తొలకరిలో వేసే పైర్ల వేర్లు బాగా విస్తరించడానికి అనుకూలంగా ఉంటుంది. లోతుగా దుక్కి దున్నినప్పుడు పొలంలో ఉండే కలుపు మొక్కలు, హానికర పురుగుల కోశస్థ దశలు మరియు తెగుళ్ళను కలుగచేసే బ్యాక్టీరియా శిలీంధ్రాల అవశేషాలను నశింపచేయవచ్చును. అంతేకాకుండా ఎక్కువగా తెగుళ్ళను కలుగచేసే శిలీంధ్రం పంట మొక్కల అవశేషాల్లో మరియు కలుపు మొక్కలపై జీవించి ఉంటాయి. లోతుగా దుక్కి దున్నడం వల్ల ఇటువంటి తెగుళ్ళను చాలా వరకు అరికట్టవచ్చు. తద్వారా తొలకరిలో విత్తుకునే పంటకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

Q కూరగాయ పంటలైన (టమాటా, వంగ, బెండ) తోటల్లో దోమ అధికంగా ఉంది నివారణ తెలపండి?

రమణ, పులగాల వారి పల్లి (గ్రామం)
మదనపల్లి (మం), చిత్తూరు (జిల్లా)
ఫోన్ : 9177739514

- తెల్లదోమ ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చివేయడం వల్ల ఆకులు పసుపురంగుకు మారి పైకి ముడుచుకొని ఎండిపోతాయి. బెండ పంటలో తెల్లదోమ పల్లాకు తెగులును (వై.వి.యం.వి) వ్యాప్తి చేస్తాయి. దీని నివారణకు **నోవా వారి జాజి** 100 గ్రా. / ఎకరానికి దీనితో పాటు **నోవా వారి నోవా మ్యాక్స్** 250 గ్రా. / ఎకరానికి కలిపి పిచికారి చేసుకోవచ్చు.

నోవా రైతు సేవా కేంద్రం

వ్యవసాయ సలహాలకై సంప్రదించు సమయం : ఉ॥ 9.30 గం॥ల నుండి సా॥ 6.30 గం॥ల వరకు

రైతులు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు :
7416068789, 7416061789, 7842024789, 8008503789, 8885510789, 9100933354, 9100933357, 9177515789

అగ్రిక్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

చందా వివరములు

విడి ప్రతి రూ. 30/-

సంవత్సర చందా	
సంస్థలు, కంపెనీలు	రూ. 360/-
రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు	రూ. 300/-
3 సంవత్సరముల చందా :	
సంస్థలు, కంపెనీలు	రూ. 1,000/-
రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు	రూ. 850/-
జీవిత చందా :	
సంస్థలు, కంపెనీలు	రూ. 5,000/-
రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు	రూ. 3,500/-

చదవండి! చదివించండి!! నేడే చందాదారులు కండి.

డిడి/చెక్‌లు అగ్రిక్లినిక్, హైదరాబాద్ పేరుమీద ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

అగ్రిక్లినిక్ సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
ఫ్లాట్ నెం. 5, M.J.R. రెసిడెన్సీ, విఠల్‌నగర్, చిన్నతోకట్ట,
న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్ - 500 011.
Phone : 040-40206238, Fax : 040-27957081
Email : agriclinic.org@gmail.com

వివిధ తెలుగు ఛానళ్ళు - వ్యవసాయ కార్యక్రమాలు

అన్నదాత ఈ టీవి
ప్రతిరోజూ ఉ॥ 6.30 నుండి 7.00 గం. వరకు

రైతే రాజు సి.వి.ఆర్ న్యూస్
ప్రతి రోజు ఉ॥ 6.30 నుండి 7.00 గం. వరకు


రైతన్న రాజ్యం సాక్షి
ప్రతి రోజు ఉ॥ 6.30 నుండి 7.00 గం. వరకు

జైకిసాన్ ఈ టీవి - ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
ఆది - శని సా॥ 6.30 నుండి 7.00 గం. వరకు

రైతు నేస్తం సప్తగిరి ఛానెల్
ప్రతి రోజు సా॥ 5.30 నుండి 6.00 గం. వరకు


అన్నపూర్ణ టివి 5
ప్రతి రోజు సా॥ 5.30 నుండి 6.00 గం. వరకు

చేను-చెలక టి న్యూస్
ప్రతి రోజు సా॥ 6.30 నుండి 7.00 గం. వరకు

వ్యవసాయ వార్త హెచ్.ఎం.టి.వి
ప్రతి రోజు సా॥ 5.00 నుండి 5.15 గం. వరకు

భూమిపుత్ర మా టి.వి (ప్రతి శనివారం ఉ॥ 8.00 గం.లకు)
మా గోల్డ్ (ఆదివారం సా॥ 5.30 గం.లకు)

రైతన్న మహాటివి
(సోమ, మంగళ) సా॥ 5.30 నుండి 6.00 గం. వరకు

Navshakti
the R.I.S.I.N.G

పేదరిక నిర్మూలన మరియు ఉపాధి కల్పన
వృత్తి విద్యల అభివృద్ధి ద్వారా సాధ్యం

శిశు విభాగము : రూ. 50,000/- వరకు రుణం
కిశోర్ విభాగము : రూ. 50,000/- పైబడి రూ.5 లక్షల వరకు రుణం
తరుణ్ విభాగము: రూ. 5 లక్షల పైబడి రూ. 10 లక్షల వరకు రుణం

శిశు విభాగ రుణాల ముఖ్యాంశాలు :

- కొల్లేటరల్ హామీ అవసరం లేదు
- ప్రాసెసింగ్ ఫీజు లేదు
- రుణ వడ్డీ రేటు నెలకు కేవలం ఏ1%
- రుణ చెల్లింపు గరిష్ఠకాలవ్యవధి 5 సం॥ల వరకు
- నిర్వహణవ్యయ రుణాలను(సిసి) ముద్ర కార్డుల ద్వారా ఇస్తారు.

प्रधानमंत्री mudra योजना

ముద్ర కార్డు ముఖ్యాంశాలు :

- అడ్డంకులు లేని, సరళమైన పరపతి కార్డు.
- యూనిట్ నిర్వహణ వ్యయాన్ని సమకూరుస్తుంది.
- బ్యాంకు నేరుగా కాని, ఎంఎఫ్ఐతో కలిసి కాని జారీ చేస్తుంది.
- 'రూపే' డెబిట్‌కార్డుగా జారీ చేస్తారు.
- అన్ని ఏటిఎంల నుంచి నగదు తీసుకోవచ్చు లేదా పిఒఎస్ యంత్రాల ద్వారా/ ఈకామర్సు ద్వారా వ్యాపార సంస్థలలో వస్తువులు కొనుగోలు చేయవచ్చు.

అంధ్రాబ్యాంక్
Andhra Bank
Where India Banks

Toll Free No. 1800 425 1515

(భారత ప్రభుత్వ సంస్థ)

www.andhrabank.in

తిరుపతి డెయిరీ కళాశాల పాల ఉత్పత్తుల కేంద్ర విజయగాథ

'చదువుతోనే సంపాదన' కార్యక్రమంతో విద్యార్థులకు ఊరట

రైతులకు శిక్షణ... వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు

విశ్వ విద్యాలయాలు కుల కక్షలతో, కళాశాలలు రాజకీయ నేతల తయారీ వేదికలుగా మారిపోయిన నేపథ్యం మనం చూస్తున్నాం. జాతీయ స్థాయి గల మానవ వనరుల శాఖకు చెందిన జాతీయ విశ్వ విద్యాలయాలు తమ ప్రతిష్టను కోల్పోయి, సంకుచిత అవసరాల కోసం, విద్యార్థులను వాడుకుంటున్న నేపథ్యంలో ఒక ఆచార్యుడు వారిని విలువైన మానవ వనరులుగా తీర్చిదిద్దడం, అధ్యయన సమయంలోనే సాంకేతిక ప్రగతి ఫలాలను ముందే పొందుతూ తమ కాళ్ళపై తాము నిలబడి ఒక విలువైన పరిశ్రమకు ప్రదాతలుగా మారిన తీరును ఇప్పుడు మనం ఈ వ్యాస రచన ద్వారా గమనిస్తాం. శ్రీ వేంకటేశ్వరా పశువైద్య విశ్వ విద్యాలయం అనుబంధంగా ప్రారంభమైన తిరుపతి డెయిరీ కళాశాల పాల ఉత్పత్తుల కేంద్రంగా సాధించిన విజయం వెనుక ఉన్న వారు మరెవరో కాదు. ఆ కళాశాలలోని డెయిరీ విభాగం అధిపతి, సాక్షాత్తు ప్రధాన ఆచార్యులు వై. కోటి లింగారెడ్డి అనడంలో ఎట్టి సందేహం లేదు. విద్యార్జన కాలం నుండే విద్యార్థులను కర్తవ్యోన్ముఖులను చేయడం, భావి జీవితానికి బాటలు వేసుకోవడం, శ్రమ శక్తి, మేధస్సును ఆచరణలో పెట్టడం ద్వారా వారికి దశ - దిశను నిర్దేశించారు కోటిలింగారెడ్డి. భారత విద్యావ్యవస్థ గమనాన్ని నిర్దేశించే ఈ కళాశాల విద్యార్థులు - అధ్యాపకుల కృషిని అక్షర సత్యంగా వై. కోటి లింగా రెడ్డి స్వహస్తాలతో లిఖించిన అనుభవాలను పాఠకుల ముందు ఉంచుతున్నాం.

- సంపాదకులు

రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధిలో మానవ వనరుల ఉత్పత్తి చేసేందుకు ఒక ముఖ్యమైన కేంద్రంగా శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం తిరుపతిలో డెయిరీ టెక్నాలజీ కళాశాలను 1983వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా 25 మంది విద్యార్థులకు 4 సంవత్సరాలల బి.టెక్ (డెయిరీ టెక్నాలజీ), డిగ్రీ నిమిత్తం ఇంటర్మీడియట్ యం.పి.సి. చదివిన పిమ్మట ఎమ్‌సెట్ ద్వారా ర్యాంక్‌లు సంపాదించిన వారిని ప్రభుత్వ నిబంధన మేరకు ఈ కోర్సులో చేర్చుకుంటారు. ఈ కళాశాల ఆంధ్రప్రదేశ్‌కు ఒకేఒక్క కళాశాలగా ఉండి ఇందులో అయిదు విభాగాలు న్నాయి. అందులో ముఖ్యమైనది. పరిశ్రమ అవసరాలు తీర్చే ముఖ్య విభాగం డెయిరీ టెక్నాలజీ విభాగం. ఈ విభాగంలో మార్కెట్‌లో లభించే పాలు, పాల ప్రాసెసింగ్, పాలసేకరణ మార్కెటింగ్‌లతో పాటు వివిధ రకాల పాల ఉత్పత్తుల గురించి, ప్యాకింగ్, పాల పదార్థాల నాణ్యత గురించి పది రకాల సబ్జెక్టులను 4 సంవత్సరాల కాలంలో బోధిస్తున్నారు. పాల

ఉత్పత్తుల విజయ గాధలోని పాత్ర చాలా ముఖ్యమైనది. కోటి లింగారెడ్డి 1986లో ఈ విభాగంలో అధ్యాపకునిగా చేరిన నాటి నుండి 10 రకాల పాల ఉత్పత్తులను గురించి బోధించడం, తయారీ విధానం విద్యార్థులకు నేర్పడంలో ఆసక్తిచూపారు. ఇదే సమయంలో ఈ విశ్వ విద్యాలయంలో 19వ సంవత్సరం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా

విద్యార్థులతో సమాజసేవ చేసే అవకాశం కూడా ఆయనకు దొరికింది. గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అందులో విద్యార్థుల ద్వారా పాలపదార్థాల తయారీ వ్యాపార విషయాలను ప్రజలతో పంచుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా గ్రామీణ మహిళలకు, నిరుద్యోగ యువకులకు పాల వ్యాపారం మీద అవగాహన కల్పించడం ప్రత్యేకతను సాధించుకుంది.

చదువుతో సంపాదన :

1998 సంవత్సరంలో తమ విద్యార్థుల్లోని ఆసక్తిని చూసి 'చదువుతో సంపాదన' అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో మూడవ సంవత్సరం చదువుతున్న ఆసక్తిగల విద్యార్థులను ఎంపికచేసి తీరిక వేళల్లో అంటే కోర్సు శిక్షణా తరగతుల పిమ్మట సాయంకాలం, రాత్రి సమయాల్లో వారి ద్వారా పాల పదార్థాలు చేయించి మార్కెటింగ్ చేయడం ప్రారంభించారు. ముఖ్యంగా అప్పటి వరకు విద్యార్థులు నేర్చుకున్న సాంకేతిక విజ్ఞానం ఆధారంగా వివిధ పాల పదార్థాల తయారీ విధానాన్ని అనుభవంలోకి తీసుకొని రావడం కొరకు, ఈ 'చదువుతో సంపాదన' అనే కార్యక్రమం చేపట్టారు. దీనికి సహకారంగా రివాల్వింగ్ ఫండ్‌గా విశ్వవిద్యాలయం వారు రూ. 10 వేల సహాయం అందించారు. దీన్ని పెట్టుబడిగా విద్యార్థులు ఉపయోగించుకొని క్రమక్రమంగా తమ విభాగంలోని వివిధ యంత్రసామగ్రి సహాయంతో, అధ్యాపకుల సహకారంతో వివిధ రకాల పాల పదార్థాలు అంటే పాలకోవా, సుగంధపాలు, గులాబ్‌జామూన్, రసగుల్లా, ఐస్‌క్రీములు మొదలగునవి తయారుచేసి తిరుపతి యూనివర్శిటీ ప్రాంతంలోని వివిధ కళాశాల హాస్టల్స్‌లో సరఫరా చేస్తూ వచ్చారు. ఈ ప్రాజెక్టులోని లాభాలను మొత్తం సంవత్సరం ఆఖరున విద్యార్థులకు సమానంగా పంచుతున్నారు. యూనివర్శిటీ వారి పెట్టుబడి సొమ్ము తిరిగి ఖాతాలో జమ చేస్తున్నారు. సగటున ప్రతి ఏటా దాదాపు పదిమంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని నెలకు దాదాపు 1200 రూపాయలు ఆదాయం పొందుతున్నారు. ఆఖరులో ప్రశంసాపత్రం కూడా విద్యార్థులకు ఇస్తున్నారు. ఆర్థిక స్తోమత లేని అనేక మంది విద్యార్థులకు ఈ ప్రాజెక్టు ఈ కళాశాలలో కల్పతరువుగా రూపొందుతోంది.

ఆదాయ ఉత్పత్తి యూనిట్ :

ఆదాయ ఉత్పత్తి యూనిట్ అనే ఒక పథక రూపకల్పన కోటిలింగారెడ్డి మదిలో మెరిసిన మరొక మచ్చు తునక. ఈ యూనిట్‌ను విశ్వవిద్యాలయం ఇచ్చే కంటెంజెన్సీ బిల్లులతో డిపార్టుమెంట్ నడుపుకుంటూ సాగడం కన్నా స్వయంప్రతిపత్తితో స్వయం సమృద్ధిగా వనరుల సమీకరణ ధ్యేయంగా 2001 సంవత్సరం అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఈ విభాగం ద్వారా ఆదాయం పొందుటకు ఈ యూనిట్‌ను స్థాపించారు. ఈ విభాగంలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్స్, ఆఫీస్ బాయ్స్ ద్వారా ప్రతిరోజు పది లీటర్ల పాలతో 2.1/2 కిలోల పాలకోవా తయారుచేసి 200 గ్రా. పాలథీన్ ప్యాకెట్స్‌లో ఉంచి సైకిల్‌ద్వారా ఒక వ్యక్తి ద్వారా యూనివర్సిటిలోని ఆఫీసుల్లో టేబుల్ దగ్గర తీసుకొని వెళ్ళి, ఒక్కొక్కటి 20 రూపాయల చొప్పున అమ్మకం చేయడం ప్రారంభించారు. వచ్చిన డబ్బుతో పాలు, చక్కెర, గ్యాస్ ధరలు చెల్లించి మిగతావి యూనివర్సిటీ ఖాతాలో జమ చేస్తూ వచ్చారు.

అటు తరువాత ప్రొఫెసర్ విభాగాధిపతిగా 2006 సంవత్సరంలో పదోన్నతి పొందిన తరువాత తమ ఆధీనంలో యూనివర్సిటీ ఇచ్చిన ప్రోత్సాహంతో మరింతగా ఈ యూనిట్‌ను అభివృద్ధి చేశారు. యూనివర్సిటీ వారు రూ. 30 వేల రివాల్వింగ్ ఫండ్‌గా మంజూరు చేశారు. ఈ యూనిట్ అంచలంచెలుగా పెరిగి గొప్పగా విస్తరించింది. 'ఐసిఎఆర్' సంస్థ గుర్తించింది. వారి సౌజన్యంతో దాదాపు రూ. 65 లక్షల విలువైన వివిధ యంత్రసామగ్రిని మంజూరు చేశారు. ఇందులో ముఖ్యంగా పాలకోవా యూనిట్, సుగంధపాల యూనిట్, పెరుగు తయారీ యూనిట్, మల్టిపర్పస్ వ్యాట్స్, ప్యాకింగ్ యంత్రాలు కోల్డుస్టోర్సు, రూ. 24 లక్షల ఖరీదు చేసే నిరంతర ఐస్‌క్రీమ్ యూనిట్ ఉన్నాయి. అంతేకాక ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు 20 మందికి ఇందులో పనిచేయటానికి అవకాశం లభించింది. వీరు ప్రతిరోజు పాలకోవా, గులాబ్‌జామూన్, పన్నీరు, రసగుల్ల, బాసుంది, రసమలాయి, బాదంపాలు, లస్సీ, శ్రీఖండ్, పెరుగు, మిల్క్ అగార్ కేక్, కుల్ఫీ, మిల్క్‌షేక్, ఐస్‌క్రీము, నెయ్యి, 'వే'డ్రింక్ వీటితో కూడా ద్రాక్షరసం వివిధ రకాల ప్యాకింగ్ సైజుల్లో స్వచ్ఛమైనవిగా, కల్తీ లేకుండా వినియోగదారులకు అనుకూలంగా అందిస్తున్నారు. కేవలం ప్రతి దినం దాదాపు 300 లీటర్ల పాలతో 18 రకాల పాల పదార్థాలు తయారు చేస్తున్నారు.

మార్కెటింగ్ నిపుణత :

పదార్థాలు తయారీ ఒక ముఖ్యమైన విషయమైతే, అమ్మకం చాలా ప్రాముఖ్యమైనది. అమ్మకం పెరిగితేనే పదార్థాల తయారీ పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటీ వారి సహకారంతో 2012లో తిరుపతి – చిత్తూరు హైవేలో తమ కాలేజి మెయిన్ గేటు పక్కన రూ.17 లక్షలతో 3 కౌంటర్లలో విశాలమైన పార్కింగ్ నిలుపు స్థలంలో నిర్మించడం జరిగింది. పాల పదార్థాలు విద్యార్థులు, డిపార్టెమెంట్ సేల్స్‌బాయ్స్ ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు అమ్మకం సాగిస్తారు. సగటున ప్రతి రోజు రూ. 20 వేల పాలపదార్థాలు విక్రయించడం జరుగుతుంది. యూనివర్సిటీ వ్యాన్ ద్వారా బల్క్ సరఫరా కూడా చేస్తున్నారు. తిరుపతి పట్టణంలో జరిగే మేళాలు, ఎగ్జిబిషన్, ఆటల పోటీలు, కాలేజ్ ఫంక్షన్స్, వివాహాది కార్యక్రమాలకు కూడా వారికి అవసరమైన పదార్థాలు అందిస్తున్నారు. ఈ (2015-16) ఆర్థిక సంవత్సరం ఈ యూనిట్ ద్వారా 12,14,536/- రూపాయల లాభం గడించారు.

తయారు చేసే పదార్థం	ప్యాకెట్ సైజు	రేటు (రూ.లలో)
ఆవు పాలు	1 లీటరు	40.00
సుగంధ పాలు	200 మి.లీ. ప్యాకెట్	15.00
లస్సీ	200 మి.లీ. ప్యాకెట్	18.00
బాసుంది	100 మి.లీ. కప్	20.00
రసమలాయి	100 మి.లీ. కప్	25.00
గులాబ్ జామున్	1	8.00
రసగుల్లా	1	8.00
శ్రీఖండ్	100 మి.లీ. కప్	25.00
కుల్ఫీ	1	15.00
పెరుగు	200 మి.లీ. కప్	15.00
పెరుగు	500 మి.లీ. కప్	30.00
దూద్‌పేడ	1 కిలో	260.00
పన్నీరు	1 కిలో	400.00
ద్రాక్ష రసం	200 మి.లీ. ప్యాకెట్	10.00
నెయ్యి	500 మి.లీ.	251.00
పాల అగార్ కేక్	100 గ్రా.	15.00
మిల్క్‌షేక్	200 మి.లీ.	30.00
'వే' డ్రింకు	200 మి.లీ.	5.00
ఐస్‌క్రీమ్	90 మి.లీ. కప్	15.00
ఐస్‌క్రీమ్	250 మి.లీ. కప్	40.00
ఐస్‌క్రీమ్	500 మి.లీ. కప్	80.00

'వినియోగదారులు నమ్మకస్తుల కొరకు ఎదురు చూస్తుంటారు. అలాంటి నమ్మకం మనం కల్పిస్తే మనలను విడిచి వెళ్లరు'

విద్యార్థులను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమం :

కాలేజి సిలబస్‌లో భాగంగా నాలుగవ సంవత్సరం మొదటి సెమిస్టర్ అంతా తాము చదివిన అంశాలను అనుభవంలోకి తెచ్చుకునేందుకు, విద్యానంతరం స్వయం ఉపాధి ద్వారా విద్యార్థులను వ్యాపారవేత్తలుగా సొంతంగా డెయిరీ యూనిట్స్ ఏర్పాటు చేసుకొనుట ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం కొరకు యూనివర్సిటీ వారు 50 వేల రూపాయలు రివాల్వింగ్ ఫండ్‌గా మంజూరు చేశారు. ఈ పెట్టుబడి ఆధారంగా నాలుగవ సంవత్సరం విద్యార్థులు వివిధ రకాల పాల పదార్థాల గురించి వ్యాపార ప్రణాళిక తయారీ, యంత్ర సామగ్రి, ముడి సరుకు సేకరణ, వాటి వినియోగం, పాలపదార్థాల లాభాల పట్టిక, నాణ్యత, మార్కెటింగ్‌లలో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేస్తారు. అంతేకాక వీరు 18 రకాల పదార్థాలు, గ్రూపులుగా చేరి ఒక్కొక్క గ్రూపు మూడు పదార్థాలు తయారు చేయడం, వాటి నాణ్యత, మార్కెటింగ్ చేసిన ఆరు నెలల తరువాత సెమిస్టరు చివరలో తాము చేసిన వ్యాపార పద్ధతి, గడించిన లాభాలు, అందులోని

ఇబ్బందులు మెలకువల గురించి ఒక సమగ్ర నివేదిక రూపొందిస్తారు. ఈ ట్రైనింగ్ సమయంలో వారు గడించిన లాభాలు శిక్షణలో విద్యార్థులకు సమానంగా పంచుతారు. దాదాపు ఒక్కొక్కరు నెలకు 2 వేల రూపాయల చొప్పున లాభం పొందుతున్నారు.

శిక్షణా కార్యక్రమాలు :

ఈ విభాగంలోని పాల ఉత్పత్తుల కేంద్రం రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం క్రమం తప్పకుండా యూనివర్శిటీ ఆతిథ్యమిచ్చే సంవత్సరానికి నాలుగుసార్లు ఒకరోజు ట్రైనింగ్ కార్యక్రమం గ్రామీణ మహిళలకు, నిరుద్యోగ యువకులకు నిర్వహిస్తున్నారు. ఇందులో 1. శీతాకాలంలో మిగులు పాలతో వివిధరకాల పాల ఉత్పత్తుల తయారీ, 2. శీతాకాలంలో మిగులు పాల వినియోగం, 3. అధిక లాభాల కొరకు విలువ ఆధారిత పాల పదార్థాల తయారీ విధానం, 4. పాల వ్యాపారంలో మెలకువలు మొదలగు వాటి గురించి అవగాహన కల్పించి వారి చేతనే పాల పదార్థాలు తయారు చేయిస్తున్నారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో 'మెప్మా' (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఎంపిక చేయబడిన 1500 మంది స్వయం సహాయక గ్రూపులలోని మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన అనేక మంది వివిధ జిల్లాల్లో చిన్న, మధ్యతరహా పాల పదార్థాల కేంద్రాలు స్థాపించడం తమ విశ్వవిద్యాలయానికి ఎంతో గర్వకారణం గాను, చాలా ఆనంద దాయకంగాను అనుభూతి లభిస్తున్నది.

పాల వినియోగం పై అవగాహనా కార్యక్రమం :

ప్రస్తుతం వ్యవసాయ రంగంలో ఒడిదుడుకులు, వర్షాభావ పరిస్థితుల ప్రభావం వల్ల గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజలు ప్రతినెల ఆదాయమిచ్చే పాడి పరిశ్రమ వైపు మొగ్గు చూపడం జరుగుతోంది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పరిస్థితుల ప్రభావాన్ని బట్టి రైతులు పాడి ఆవులను, గేదెలను పోషించడం జరుగుతున్నది. అంతేకాక, విద్యావంతులైన యువకులు అనేక మంది శాస్త్రీయ పద్ధతులతో పాడి పశువుల పెంపక కేంద్రాలు ఏర్పాటు చేయటం ద్వారా పాల ఉత్పత్తి పెరిగింది.

శీతాకాలంలో మిగులు పాలు, వేసవికాలంలో కొరత చూస్తున్నాము. ఈ సమస్య పరిష్కారం చేసుకోవాల్సిన అవసరమున్నది. ముఖ్యంగా వేసవిలో ఉత్పత్తి అయిన పాలకు తగిన గిట్టుబాటు ధర

లభిస్తోందిగాని, శీతాకాలంలో అధిక పాల దిగుబడి వల్ల పాలసేకరణ ధరలు పడిపోవటం, గిట్టుబాటు కాకపోవడం, పాడి రైతులను నష్టానికి గురిచేస్తోంది. పాడి రైతుకు పాల ఉత్పత్తికి తగిన ధర లభించాలంటే అన్ని కాలాల్లో పాల వినియోగం పెరగాలి. రాష్ట్రంలో పాల వినియోగం పెంచేందుకు పాల ఉత్పత్తుల మీద వినియోగదారులకు అవగాహన కల్పించాలి.

ఇందులో భాగంగానే వీరు ప్రతి సంవత్సరం శీతాకాలంలో పాల పదార్థాల ప్రదర్శన, పాల పండుగ అనే కార్యక్రమాలు నిర్వహించి వివిధ రకాల మాధ్యమాల ద్వారా పాల పోషక విలువలు, పాల పదార్థాలు తినడం ద్వారా శరీర పోషణలో కలిగే మేలు గురించి ప్రజలకు, విద్యార్థుల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో ప్రజలకు పాల కల్తీని గురించి కూడా వివరిస్తున్నారు. ఈ ప్రదర్శన విద్యార్థులతో 'పాలతో 80 రకాల పాలపదార్థాలు' తయారు చేయించి ప్రదర్శనలో ఉంచుతున్నారు. "పాల వ్యాపారంలో విలువ ఆధారిత పాల పదార్థాల తయారీ", "పాలతో 80 రకాల పాల పదార్థాలు" అనే తెలుగులో ముద్రించిన రెండు పుస్తకాలు కూడా ఈ ప్రదర్శనలో విక్రయిస్తున్నారు..

"పాలు, పాల పదార్థాలు తినండి ! పాడి రైతును ఆదుకోండి!"

వివరాలకు :

ప్రొఫెసర్ వై. కోటిలింగారెడ్డి, విభాగాధిపతి,
డెయిరీ టెక్నాలజీ విభాగం, డెయిరీ టెక్నాలజీ కళాశాల,
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి,
ఫోన్ : 9985823127

మిరపలో చీడపీడల నివారణ

ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా వినియోగించే మిరప పంటను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రైతులు విస్తృతంగా పండిస్తున్నారు. భారీ పెట్టుబడి, అధిక సంఖ్యలో కూలీలకు ఉపాధి కల్పించే ఈ వాణిజ్య పంటను రైతులు లక్షలు ఖర్చుపెట్టి సాగు చేస్తారు. అయితే తరచుగా చీడపీడలు, తెగుళ్ళ సోకి, చివరిలో కోత సమయంలో అఫ్లాటాక్సిన్ అనే బూజు ఫురుగు వల్ల రైతులు విపరీతంగా నష్టపోతున్నారు. చూడంలా సాగే మిరప పంట సాగు ఒక్కోసారి రైతులకు అదృష్టాన్ని మరెన్నో సార్లు దురదృష్టాన్ని కల్పిస్తున్నది. ఈ పంటలో రైతు విజయం సాధించడానికి సస్యరక్షణ ప్రాముఖ్యతను ఈ వ్యాసం ద్వారా మీ ముందుంచుతున్నాం.

పురుగులు

పై ముడత (త్రిప్స్):

రెక్కల పురుగులు ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చటం వల్ల ఆకుల అంచులు పైకి ముడుచుకొంటాయి. ఆకులు, పిందెలు రాగి రంగులోకి మారి పూత, పిందె నిలిచిపోతుంది. దీని నివారణకు ఎకరానికి కార్బరిల్ 600 గ్రా. లేదా ఫాసలోన్ 400 మి.లీ. లేదా ఎసిఫేట్ 30 గ్రా. లేదా ఫిప్రోనిల్ 400 మి.లీ. లేదా స్పైనోసాడ్ 75 మి.లీ. లేదా పెగాసస్ 300 గ్రా. ఆకుల అడుగు భాగంగా తడిచేటట్లు పిచికారి చేయాలి. నాటిన 15, 45వ ఫిప్రోనిల్ 0.3 శాతం గుళికలు ఎకరానికి 8 కిలోలు చొప్పున భూమిలో తగినంత తేమఉన్నప్పుడు మొక్కలకు అందజేయటం ద్వారా పై ముడతను నివారించుకోవచ్చు.

ముందు జాగ్రత్త చర్యగా ఇమిడాక్లోప్రిడ్ మందుతో విత్తనశుద్ధి చేయాలి. రసాయన సేంద్రియపు ఎరువుల సమతుల్యత పాటించాలి. పై ముడతతో బాటు కింది ముడత (తెల్లనల్లి) కూడా ఉంటే కార్బరిల్, ఎసిఫేట్ మందులు వాడకూడదు.

కింది ముడత (తెల్లనల్లి):

తెల్లనల్లి పురుగులు ఆకుల రసాన్ని పీల్చటం వల్ల ఆకులు కిందకి ముడుచుకొని తిరగబడిన పడవ ఆకారంలో కనపడతాయి. ఆకుల కాడలు సాగి ముదురు ఆకుపచ్చగా మారతాయి. మొక్కల పెరుగుదల ఆగిపోయి లేత ఆకులు ముద్ద కడతాయి. దీని నివారణకు ఎకరాకు డైకోఫాల్ ఒక లీటరు లేదా నీళ్ళలో కరిగే గంధకం 600 గ్రా. పిచికారి

చేయాలి. సింథటిక్ పైరిత్రాయిడ్ మందులు వాడరాదు. నత్రజని ఎరువులు తగ్గించాలి. పై ముడత, కింద ముడత ఉధృతి ఒకేసారి గమనించినట్లయితే ఉధృతిని బట్టి ఎకరానికి జోలోన్ 400 మి.లీ. లేదా పెగానస్ 300 గ్రా. లేదా ఇంట్రిపిడ్ 400 మి.లీ. పిచికారి చేసుకోవాలి.

పేను బంక :

పేను బంక లేత కొమ్మల, ఆకుల అడుగున చేరి రసాన్ని పీల్చటం వల్ల పెరుగుదల తగ్గుతుంది. తియ్యటి పదార్థాన్ని విసర్జించటం వల్ల చీమల్ని ఆకర్షిస్తుంది. ఆకులు, కాయలు, నల్లటి మసి పూసినట్లుగా మారిపోతాయి. దీని నివారణకు ఎకరానికి మిథైల్ డెమెటాన్ 400 మి.లీ. లేదా ఎసిఫేట్ 300 గ్రా. పిచికారి చేయాలి.

పూత పురుగులు :

పూత పురుగు దోమ జాతికి చెందినది. పిల్ల పురుగులు మొగ్గలు, పూత పిందెలను ఆశించి నష్టపరుస్తాయి. పురుగు సోకిన పూతలో అండాశయం తెల్లగా ఉబ్బుతుంది. అండాశయం తొలిచి చూస్తే ఈ ఈగ యొక్క పిల్ల పురుగులను, ప్యూపాలను గమనించవచ్చు. ఈ పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే దాదాపు 40 శాతం వరకు మిరప పూత రాలిపోతుంది. ఈ పురుగు సోకిన ఎడల పూత ఎండి రాలిపోవడం వల్ల కాయలు ఏర్పడవు. ఏర్పడినా కాయలు గిడసబారి పరిమాణం మారిపోయి వంకరలు తిరిగి ఉండటం వల్ల నాణ్యత కోల్పోయి మార్కెట్‌లో ధర పలకదు. దీని నివారణకు ట్రైజోఫాస్ ఎకరానికి 250 మి.లీ. లేదా మార్షల్ 400 మి.లీ. పిచికారి చేసి వారం రోజుల తర్వాత మరల క్లోరిపైరిఫాస్ 500 మి.లీ. పిచికారి చేసి ఈ పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చు.

కాయ తొలుచు పురుగు :

(పొగాకు లద్దె పురుగు, శనగ పచ్చపురుగు, పచ్చ రబ్బరు పురుగు) :

లద్దె పురుగులు మొదటి దశలో ఆకులను నష్టపరిచి తర్వాత కాయల్లో చేరి గింజలను తినివేస్తాయి. పంటకు విపరీతమైన నష్టం వాటిల్లుతుంది. దీని నివారణకు ఎకరానికి థయోడికార్బ్ 200 గ్రా. లేదా ఎసిఫేట్ 300 గ్రా. లేదా క్లోరిపైరిఫాస్ 500 మి.లీ. లేదా స్పైనోసాడ్ 75 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 400 మి.లీ. పిచికారి చేయాలి. సమగ్ర

సస్యరక్షణ అవలంబించాలి. పెరుగుదల నియంత్రణ కారులు నవల్యూరాన్ 150 మి.లీ. లేదా డైఫ్లుబెంజురాన్ 200 గ్రాములు లాంటి మందులతో గుడ్ల నుండి అప్పుడే బయటకు వచ్చే పిల్ల పురుగులను అరికట్టవచ్చు. విషపు ఎరల ద్వారా బాగా ఎదిగిన లద్దెపురుగులను నివారించవచ్చును. దీన్ని 5 కిలోల తవుడు, 500 గ్రా. కార్బరిల్ లేదా 500 మి.లీ. క్లోరిపైరిఫాస్, 500 గ్రాముల బెల్లంతో తగినంత నీటిని కలిపి తయారు చేయాలి. ఈ విధంగా తయారు చేసిన చిన్న చిన్న గుళికలను సాయంత్రం చేలో సమానంగా చల్లితే నెర్రలలో దాగి ఉన్న పురుగులను రాత్రులందు బయటకు వచ్చి తినటం వల్ల చనిపోతాయి.

కాయతొలుచు పురుగుల ఉధృతి, ఉనికిని గుర్తించటానికి ఎకరానికి కనీసం 4 లింగాకర్షణ బుట్టలు అమర్చాలి. ఎరలను మాత్రం 25 రోజులకోసారి మార్చాలి. వేసవిలో నిద్రావస్థలో ఉన్న పురుగులు బయట పడేలా లోతు దుక్కులు దున్నాలి. విచక్షణా రహితంగా పురుగు మందులు వాడరాదు. ఆకర్షణ పైర్లుగా ఆముదం, బంతి మొక్కలు చేలో వేసుకోవాలి. జీవ నియంత్రణ ద్వారా శనగ పచ్చ పురుగు నివారణకు హెచ్.ఎన్.పి.వి.ని పొగాకు లద్దె పురుగు నివారణకు ఎస్.ఎన్.పి.వి.ని వాడాలి.

తెగుళ్ళు

నారు కుళ్ళు తెగులు :

లేత మొక్కల కాండం మెత్తబడి గుంపులు గుంపులుగా నారు చనిపోతుంది. దీని నివారణకు విత్తనం మొలకెత్తిన వెంటనే ఒకసారి మరల వారం రోజులకు ఒకసారి, 3 గ్రా. కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటిలో కలిపి లేదా ఒక శాతం బోర్డోమిశ్రమంతో పిచికారి చేయాలి. ఎత్తయిన నారుమడుల్లో నారును పెంచాలి. విత్తనం వత్తుగా విత్తకూడదు. నారుకుళ్ళు తెగులు కనపడిన వెంటనే తడులను ఆపివేయాలి.

బాక్టీరియా ఆకు మచ్చ తెగులు :

వాతావరణం మబ్బుగా ఉండి, ముసురు వర్షాలు పడినపుడు, ఈ తెగులు ఎక్కువగా కనబడుతుంది. ఆకుల మీద గోధుమ రంగు

మచ్చలు ఏర్పడి, ఆకులు పండుబారి రాలిపోవటం జరుగుతుంది. దీని నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 30 గ్రా. + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

సెర్కోస్పారా ఆకు మచ్చ తెగులు :

ఆకులపై బూడిద రంగు మచ్చలు ఏర్పడి, ఆకులు పండుబారి రాలిపోతాయి. దీని నివారణకు మాంకోజెబ్ 500 గ్రా. లేదా కార్బండిజమ్ 200 గ్రా. పిచికారి చేయాలి.

కేనఫోరా కొమ్మ కుళ్ళు తెగులు :

లేత చిగుళ్ళు మాడిపోయి, కొమ్మల కణుపుల వద్ద కుళ్ళు కనపడి కొమ్మలు విరిగిపోతాయి. దీని నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 30 గ్రా. + 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ 10 లీటర్ల నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

కొమ్మ ఎండు, కాయ కుళ్ళు తెగులు :

ముదురు కొమ్మల బెరడుపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. కొమ్మలుపై నుండి కిందకు ఎండుతాయి. పండుకాయలమీద నల్లటి మచ్చలు ఏర్పడి కాయలు కుళ్ళిపోతాయి. దీని నివారణకు కాప్టాన్ 400 గ్రా. లేదా మాంకోజెబ్ 500 గ్రా. లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ 600 గ్రాములు లేదా ప్రొపికొనజోల్ 200 మి.లీ. లేదా డైఫెనకొనజోల్ 100 మి.లీ. పూత సమయంలో కాయలు పండు బారే సమయంలో పిచికారి చేయాలి. కిలో విత్తనానికి 3 గ్రా. కాప్టాన్ లేదా 3 గ్రా. మాంకొజెబ్‌తో విత్తన శుద్ధి చేయాలి. కాయకుళ్ళు తెగులు సోకిన మొక్కల నుండి విత్తనం సేకరించరాదు.

మొక్కల ఎండు తెగులు :

మొక్కలు వడలిపోయి, ఎండిపోయి, పూతపిందె, ఆకులు రాలిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపిన ద్రావణంతో వడలిపోయినచెట్ల మొదళ్ళు చుట్టు పక్కల చెట్ల మొదళ్ళు తడిపి నత్రజని మరియు నీరు తడులు తగ్గించాలి.

బూడిద తెగులు :

ఆకుల అడుగున తెల్లటి బూడిద కలిగిన మచ్చలు ఏర్పడతాయి. ఆకులు పండుబారి, ఆకులు, కాయలు రాలిపోతాయి. దీని నివారణకు

ఎకరానికి నీటిలో కరిగే గంధకం 600 గ్రా. లేదా కెరాథేన్ 200 మిల్లీ లీటర్లు పిచికారి చేయాలి.

వైరస్ తెగులు :

మొక్కలు గిడసబారతాయి. ఆకులు చిన్నవిగా తయారై, కుచ్చులుగా మారి, పండు బారతాయి. పూత, పిందె ఆగిపోతుంది. పీనట్ బడ్ నెక్రోసిన్ వైరస్ ఆశించడం వల్ల మొవ్వు భాగం కుళ్ళి ఎండిపోతుంది. వైరస్ తెగులుకు మందులు లేవు. వైరస్ సోకకుండా జాగ్రత్త వహించాలి. వైరస్‌ను తట్టుకొనే రకాలైన జి4, యల్.సి.ఎ.235, 334 రకాలను సాగు చేసుకోవాలి. పేనుబంక, ఆకు ముడుత పురుగులు సోకకుండా ఫిప్రోనిల్/కార్బోఫ్యూరాన్ గుళిక మందులు వాడాలి. వైరస్ సోకిన మొక్కల నుండి విత్తనం సేకరించకూడదు. విచక్షణా రహితంగా ఎరువులు, పురుగు మందులు వాడకూడదు. విత్తనాన్ని లీటరు నీటికి 150 గ్రా. ట్రైసోడియం అర్థోఫాస్ఫేటుతో విత్తన శుద్ధి చేయాలి. చేను చుట్టూ జొన్న, మొక్క జొన్న మొదలైన ఎత్తైన పైరులు పెంచాలి. వైరస్ సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి.

- డి. శశాంక్, డి. విజయలక్ష్మి, సి. పద్మవేణి,
కృషి విజ్ఞాన కేంద్రం, రుద్రూరు,
నిజామాబాద్, ఫోన్ : 8897121635

NOVA™
AGRI SCIENCES PVT. LTD

అన్ని రకాల పురుగుల ఆట కట్టించే డాన్
నోవా వారి ఒకే ఒక్క షేర్‌ఖాన్

Nova Agri Sciences Pvt Ltd.,

Survey No. 251/A, Singannaguda Gram Panchayat (Village),
Mulugu (Mandal), Medak Dist-502279, Telangana State, India
Phone: 08454 253446, e-mai: info@novagrisciences.com

.....for Better Protection

An ISO 9001-2015, ISO 14001:2004 & OHSAS 18001:2007 Certified Company

Designed by SSB/2016/9849585219

జాతీయ ఇ-ట్రేడింగ్‌లోకి 44 తెలంగాణ మార్కెట్లు

నేరుగా నిజామాబాద్ మార్కెట్‌తో మోది ముచ్చట్లు

పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు

ఆధునిక సేద్య పద్ధతులను అవలంబించి, ఉత్పాదక ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోది రైతులకు పిలుపునిచ్చారు. డా॥ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రైతుల సంక్షేమం కొరకు రూపొందించిన జాతీయ వ్యవసాయ మార్కెట్ల అనుసంధాన ప్రక్రియను ప్రధాన మంత్రి ఇటీవల లాంఛనంగా ప్రారంభించారు. నిజామాబాద్ మార్కెట్‌ను జాతీయ స్థాయి ఇ-ట్రేడింగ్ పరిధిలోకి తెచ్చారు.

ఈ సందర్భంగా ఆన్‌లైన్ ద్వారా నిజామాబాద్ మార్కెట్ రైతులకు ప్రధాన మంత్రి తమ సందేశాన్ని వినిపించారు. ట్రేడర్ల దోపిడీ నుండి రైతులను కాపాడేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న మార్కెట్లలో తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు ఇ-ట్రేడింగ్ దోహదపడుతుందని ప్రధాన మంత్రి తెలిపారు. ఇ-ట్రేడింగ్ పోర్టల్‌తో రైతులతో పాటు

వినియోగదారులకు కూడా లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా రైతుల ఖాతాలో వెంటనే డబ్బులు జమచేయడం జరుగుతుందని తెలిపారు. నాణ్యత నిర్ధారణకు మార్కెట్లలో వసతులు కల్పిస్తామని క్రయ విక్రయాలను ఇ-పోర్టల్ ద్వారా కేంద్రం మానెటరింగ్ చేస్తుందని ప్రధానమంత్రి తెలిపారు. రైతుల దృక్పథంలో మార్పు రావాలని, ఆధునిక సేద్య పద్ధతులు, నీటి సంరక్షణ, భూసార పరీక్షలు, హేతుబద్ధంగా ఎరువులను వినియోగించడం లాంటి యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆయన రైతులకు సూచించారు. ఇ-ట్రేడింగ్‌తో దేశ వ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తుల డిమాండ్ / సప్లయిలకు సమతుల్యత లభిస్తుందని తెలిపారు.

నిజామాబాద్ మార్కెట్‌ను ఇ-ట్రేడింగ్‌తో అనుసంధానం చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మొదటి దశలో 244 మార్కెట్లను అనుసంధానం చేస్తుంటే అందులో తెలంగాణ నుండి 44 మార్కెట్‌లను అనుసంధానం చేసినట్లు ఆయన తెలిపారు.

తెలంగాణలో నిజామాబాద్–పసుపు, తిరుమలగిరి, నల్గొండ–వరి, వరంగల్–మొక్కజొన్న, మలక్‌పేట–హైదరాబాద్ మిర్చి, బాగేపల్లి, మహబూబ్‌నగర్–వరి పంటలను జాతీయ మార్కెట్లతో ఇ–ట్రేడింగ్ చేసినట్లు మంత్రి తెలిపారు.

రూ. 285 కోట్లతో మార్కెట్ యార్డుల ఆధునీకరణ పనులు చేపట్టామని, ఆయా రైతు మార్కెట్‌లలో కోల్డు స్టోరేజ్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరలు కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ సంకల్పమని, అందువల్ల రైతులు రైతు బంధు పథకాన్ని కూడా సక్రమంగా వినియోగించుకోవాలని హరీష్ రావు సూచించారు.

రైతులకు కనీస మద్దతు ధర, పంట నష్ట పరిహారం చెల్లించేందుకు స్వామినాధన్ కమిటీ సిఫార్సులను అమలుచేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రాధామోహన్ సింగ్, రవిశంకర్ ప్రసాద్, సంజీవకుమార్ శుక్లా, తెలంగాణ వ్యవసాయ శాఖ సంచాలకులు డా॥ ఎ. శరత్, పార్లమెంట్ సభ్యులు కల్వకుంట్ల కవిత, బిబి పాటిల్, ఎమ్మెల్సీ యు.జి గౌడ్, ఎ. లలిత, జిల్లా పరిషత్ చైర్మన్ రాజు, నిజామాబాద్ కలెక్టర్ డా॥ యోగితా రాణా, ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, జీవన్ రెడ్డి, ప్రశాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సోదరులు తమ సరుకును మార్కెట్‌లో అమ్ముకునేటప్పుడు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తూ రైతుల సరుకులను ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోని వ్యాపారస్తులకు కూడా అమ్ముకునేందుకు వీలుకల్పిస్తూ, వారికి అధిక ధర, క్రయ విక్రయాల్లో పారదర్శకతను, అనధికారిక మినహాయింపులకు గురికాకుండా ఉండుటకు రైతులకు భారత ప్రభుత్వం జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని (నామ్) భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది ఏప్రిల్ 14వ తేదీన పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ విధానం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 44 మార్కెట్లను, ఇతర రాష్ట్రాల్లో వ్యవసాయ మార్కెట్ల ద్వారా ఆన్‌లైన్ పోర్టల్‌ను అనుసంధానం చేశారు.

నామ్ అంటే రైతు తమ సరుకులను సమీప మార్కెట్‌లలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోని వ్యాపారస్తులకు కూడా అమ్ముకునే సౌకర్యం ఉంటుంది. ఈ జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానంలో క్రయ విక్రయాలు ఇ–బిడ్డింగ్ విధానం ద్వారా నిర్వహిస్తారు. రైతులకు అధిక పోటీ ధర, పారదర్శకతతో నిర్వహిస్తారు.

ఇ-ట్రేడింగ్ ద్వారా రైతులకు కలిగే లాభాలు :

- రైతులు తమ సరుకును తమ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోని మార్కెట్లలో కూడా అమ్ముకోవచ్చు.
- పంటలు ఎక్కువగా పండినప్పుడు ధర తక్కువగా ఉండి నష్టపోకుండా, డిమాండ్ ఉన్న రాష్ట్రాల్లోని ఆన్‌లైన్ మార్కెట్ల ద్వారా తమ సరుకులను అమ్ముకోవచ్చు.
- రైతులు ఎప్పటికప్పుడు ఇతర మార్కెట్లలోని ధరల సమాచారాన్ని కూడా ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవచ్చు.
- అమ్మిన సరుకుకు ఖచ్చితమైన అమ్మకపు విలువను ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తారు.
- రైతు సరుకుకు ఎక్కువ పోటీ ధర లభిస్తుంది.
- రైతు చెల్లించవలసిన ఇతర అధికారిక చార్జీల వివరాలను తెలియపరుస్తారు.
- ఖచ్చితమైన సరుకు తూకాలు రైతులకు నచ్చిన ధరకే అమ్ముకునే సౌలభ్యం ఉంటుంది.
- రైతులకు వచ్చే డబ్బుల వివరాలు కూడా సమగ్రంగా తెలియబరుస్తారు.
- తక్పట్టి వెంటనే లభిస్తుంది.
- తక్కువ సమయంలో సరుకును అమ్ముకొని ఇంటికి వెళ్ళే అవకాశం ఉంటుంది.
- ఎలక్ట్రానిక్ బిడ్డింగ్‌లో వచ్చిన ధర రైతుకు సమ్మతి లేనట్లయితే నిలిపివేయబడును. తిరిగి మరలా వేలంలో ప్రవేశపెట్టబడును.
- వ్యాపారస్తులు కుమ్మక్కుగా మారి రైతు సరుకులను తక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు ఆస్కారం ఉండదు. ఎలాంటి మోసాలకు పాల్పడకుండా పారదర్శకమైన క్రయ విక్రయాలు జరుగుతాయి.
- ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా రైతులకు చెల్లింపులు జరుపుతున్నందువల్ల రైతులు మధ్య దళారీల నుండి ఎగవేత దారుల నుండి రక్షించబడతారు.

- ఆకుల చంద్రశేఖర్, సీనియర్ జర్నలిస్టు,
నిజామాబాద్, ఫోన్ : 9440070330

నేల ఎంత మంచిదో... నీరంత గొప్పది!

భూమి కొన్ని వేల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన అనంతరం అనేక పరిణామక్రమాల మధ్య తన స్వభావాన్ని మార్చుకుంటూ వచ్చింది. పశుపక్ష్యాదులు, జంతువులు, చెట్లు, నదులు, తటాకాలు, సరోవరాలు, భూమి స్వభావానికి, దాని మనుగడను స్థిరీకరించే అంశాలుగా పరిగణించవచ్చు. క్రమేణా మానవజాతి ఉనికి ప్రారంభం కావడం, ఇతర జంతువుల కంటే మేధస్సు అధనపు అర్హతగా కలిగిన మానవుడు ప్రకృతి వనరులపై సర్వాధికారాలను పొందిం, భూమి దానిపైన ఉన్న వనరుల వినియోగానికి అలవాటుపడిం, సంఘ జీవిగా మారిన అనంతర పరిణామాల్లో ఇప్పటి వైపరీత్యాలు మానవుడు స్వయంగా తనకు తాను తెచ్చిపెట్టుకున్నవే.

ఒకవైపు భూకంపాలు, మరో వైపు పెరుగుతున్న భూతాపం, తరిగిపోతున్న ఓజోన్ పొర, అకాల వర్షాలు, అంతులేని కరువు వీటన్నింటినీ అధిగమించడానికి మనిషి తిరిగి తాను నివసించే భూమిని ఆదిమకాలం నాటి స్వాభావికతకు తీసుకువెళ్ళడానికి ఎంతో ప్రయత్నం జరగాలి. ప్రకృతిపై పోరాటం చేసి ఎన్నో విజయాలను సాధించామని చెప్పుకునే మానవ జాతి తిరిగి నవనవోన్మేషమైన ఆ ప్రకృతిని ఆ స్థాయికి తీసుకువెళ్ళగలిగే చిత్తశుద్ధిని ప్రదర్శించాలి. దేశాల సమాఖ్యగా ఉన్న ఐక్యరాజ్య సమితిలోని ఆహార వ్యవసాయ విభాగం (ఎఫ్ఏఒ) ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను, పరిశోధనల వివరాలను ఎప్పటికప్పుడు ప్రపంచ దేశాలకు తెలియచేస్తూ, నానాటికీ ప్రశ్నార్థకమౌతున్న మానవ మనుగడను నిలబెట్టేందుకు చేస్తున్న కృషిలో భాగమే ఈ వ్యాసం పరమార్థం.

వ్యవసాయక ప్రజాస్వామ్యం లేదా రైతు సాధికారత :

మానవ జాతికి నాగరికత అలవడిన అనంతరం, లండన్ సమీపంలో ఆవిరి యంత్రాన్ని కనుగొని, అనంతరం మాంచెస్టర్‌లో ప్రారంభమైన పారిశ్రామిక విప్లవం ప్రపంచానికి ఒక దశ-దిశను సూచించింది. యజమానులు, కార్మికులు, ఇతర అసంఘటిత మానవ వనరులుగా సమాజం విభజించబడి, అప్పటి వరకు సంపదను, ఆహారాన్ని సృష్టించిన రైతుల కులం వేరు పడిపోయింది. పారిశ్రామికీకరణతో పాటు పెరిగిపోయిన నాగరికత ప్రజాస్వామ్యమనే ముచ్చటైన జీవన విధానాన్ని మనం అమలు చేసుకుంటున్నాం. ఈ నేపథ్యంలో మన మనుగడకు మాతృకైన భూమికి, వ్యవసాయానికి కూడా ప్రజాస్వామ్యం కావాలనే కొత్త నినాదాన్ని ఐక్యరాజ్య సమితి

ఆహార హక్కుపై ప్రత్యేక ప్రతినిధి ప్రొఫెసర్ హిలల్ ఎల్వెరి ఇటీవల చేపట్టారు. ప్రపంచ ప్రజలకు 70 శాతం ఆహారాన్ని అందిస్తున్నది చిన్నరైతులేనని, వారికి ప్రాధాన్యత లేకుండా వివిధ దేశాల్లో వ్యవసాయ కంపెనీలకే అత్యధిక సబ్సిడీలు అందుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసమానత పోవాలని ముఖ్యంగా గ్రామీణ యువతకు ప్రోత్సాహకాలను, కొత్త అవకాశాలను ప్రభుత్వం కల్పించాలని, పెరుగుతున్న ఆహార విధానాలకు తగిన విధంగా వ్యవసాయ దిగుబడులను పెంపొందించాలని ఆయన అభిలషించారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా ఆహార భద్రతను సాధించడానికి సరికొత్త రుజువులు ఉన్నట్లు ప్రొఫెసర్ హిలల్ సమితికి ఇచ్చిన నివేదికలో పేర్కొనడం ప్రాముఖ్యతను సంతరించుకుంది. 2014ను అంతర్జాతీయ వ్యవసాయ కుటుంబ సంవత్సరంగా

ప్రకటించిన నాటినుండి ఎఫ్ఏఒ వైఖరిలో వచ్చిన ఈ మార్పు చిన్న సన్నకారు రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ఉపకరిస్తుందని చిన్న రైతుల క్షేమం కోరే 70 మంది వ్యవసాయ నిపుణులు హర్షం వ్యక్తం చేయడం గమనార్హం.

నీటి నిల్వల లక్ష్యంగా వ్యవసాయ విధానం :

ఎఫ్ఏఒ తాజా సూచనల ఆధారంగా వారి వ్యవసాయ విధానాలపై ఖచ్చితంగా, స్పష్టమైన మార్పువచ్చినట్లు మనం గమనించ గలుగుతాం. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ పద్ధతులు ఆరోగ్యదాయకంగానూ, చిరకాలం ఆధారపడే విధంగానూ, మన్నే విధంగానూ మార్చడానికి ప్రభుత్వ అధినేతలు, విధాన నిర్ణేతలు దూరదృష్టితో చర్యలు తీసుకోవాలని ఈ ఐక్యరాజ్యసమితి సంస్థ ప్రపంచ దేశాలకు పిలుపునిస్తుంది. వాటి ఆధారంగానే భారత్ వంటి దేశాలు, ఇతర వర్ధమాన దేశాలు నీటి పొదుపుకు ప్రధాన ప్రాధాన్యతను ఇస్తున్నాయి.

ఈ ప్రపంచ వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ జోస్ గ్రజియానో డసిల్వా ఇటీవల ఒక సమావేశంలో మాట్లాడుతూ "ఖరీదైన ఉపకరణాలను, అధికంగా ప్రకృతి వనరులను ఉపయోగిస్తూ వ్యవసాయ ఉత్పత్తిని పెంచే (ఇన్‌పుట్ ఇంటెన్సివ్ మోడల్)పై ఇక ఏ మాత్రం ఆధారపడలేని పరిస్థితి. దీనికి పరిమితులున్నాయి. సాగునీరు, రసాయనాలను తక్కువగా ఉపయోగిస్తూ ఉత్పాదకతను పెంపొందించడమే ఇప్పుడు మనముందున్న అతిపెద్ద సవాలు. అన్ని దేశాల వ్యవసాయ విధానంలో ఈ దిశగా మార్పు" రావాలని డైరెక్టర్ జనరల్ అభిలషించారు.

నీటి వనరులను సృష్టించగలిగేది... నిలువరించగలిగేది మొక్కలే :



భూమిలో నీటిని నిల్వ చేసి, భూమి కోతను, భూసారపు నష్టాన్ని అరికట్టగలిగేది మొక్కలు మాత్రమేనని అందరికీ తెలిసిన సత్యమే. భూమికి నీరు వర్షం ద్వారా అందుతుంది. అయితే పడిన వానలో కొంత మాత్రమే మొక్కలకు ఉపయోగపడి మిగిలింది రకరకాలుగా పోతుంది. భూమి మీద పడిన మొత్తం వర్షాన్ని "అసలు వర్షపాతం" అంటాం. ఉపరితల ప్రవాహం ద్వారా, ఆవిరి కావడం ద్వారా నష్టపోయింది పోగా, భూమిలో నిల్వ ఉండి మొక్కలకు, పంటలకు అందుబాటులో ఉండే వర్షపు నీటిని "ఉపయోగపడే వర్షపు నీరు" అంటాం. ఇదే మొక్కలకు, జంతువులకు, తోటల పెంపకానికి ఉపయోగపడుతుంది. వర్షపు నీటి ఉపయోగాన్ని వర్షం పడే తీరు, నేల రకం, నేలను మొక్కలు ఎంత బాగా కప్పి ఉంచుతున్నాయి అనేది నేల వాలు వంటివి నిర్ణయిస్తాయి.

సేంద్రియ పదార్థం ఎక్కువగా ఉన్న నేల బాగా ఆరోగ్యవంతంగా ఉంటుంది. ఖనిజ లవణాలు, జీవన ద్రవ్యాలు (హ్యూమస్) వంటి ఘన పదార్థాలతో పాటు నీరు, గాలి ఎంతెంత మోతాదులో ఉన్నాయి అన్నదాన్ని బట్టి నేల నిర్మాణం ఆధారపడి ఉంటుంది. ఘన పదార్థాలు 40 శాతం, (ఇందులో హ్యూమస్ 5 శాతం) 30 శాతం నీరు, 30 శాతం గాలి ఉన్న మట్టి నుండి నిర్మాణంగలదని గుర్తించవచ్చు. ఇటువంటి నేలలు ఎక్కువ నీటిని పీల్చుకోగలుగుతాయి. ఈ నేలలు పీల్చుకున్న నీరు స్వచ్ఛంగా ఉంటుంది.

సేకరణ : వై.వి నరసింహారావు,

(షింపే మురాకామి "ప్రకృతి నేర్పిన పాఠాలు", ఎఫ్ఏఒ సౌజన్యంతో)

అన్నీ ఉన్నా.... అల్లుడి నోట్లో శని ఉన్నట్లుగా...
మామిడి రైతుకు అన్నీ కష్టాలే

ఒకవైపు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం, తీవ్ర నీటి కొరతతో సీజన్‌లో బాగా పూత కలిగి కూడా కాపు నిలబడకపోవడంతో నూజివీడు డివిజన్‌లో మామిడి దిగుబడి బాగా తగ్గిపోయింది. మరోవైపు కాయలు పండేందుకు కాల్షియం కార్బైడ్‌ను వినియోగించడం పై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఇటు రైతులు, అటు కొనుగోలు దారులు ఆందోళన చెందుతున్నారు. నూజివీడు డివిజన్‌లోని 1.30 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న మామిడి తోటలు, ఇటు ఆహార భద్రతకు, అటు పర్యావరణ పరిరక్షణకు పెట్టనికోటలుగా శతాబ్దాల తరబడి నిలుస్తున్న నేపథ్యంలో కనీ-వినీ ఎరుగని వర్షాభావ పరిస్థితులు రైతులను కుదేలు చేస్తున్నాయి. సస్య రక్షణ, కాయకోత దుర్భరంగా మారిన నేపథ్యంలో మామిడి పంటలో ఏర్పడిన తీవ్ర సంక్షోభం డివిజన్‌లోని 10 మండలాల రైతులను మిక్కుటంగా కలవరపరుస్తుంది. చాట్రాయి, ముసునూరు, విస్సన్నపేట, తిరువూరు, గంపలగూడెం, ఏ కొండూరు, మైలవరం, జి కొండూరు మండలాల్లో మామిడి కాపు మునుపెన్నడూ లేనంతగా కనిష్టస్థాయిలో పడిపోయింది. వ్యవసాయ సందర్శనాలయాలుగా, నిండైన కాపుతో, కళ కళలాడే తోటలు పండ్లు కానరాక విలవిలలాడుతున్నాయి. మరో రెండు నెలలు ఇదే విధంగా వడగాల్పులు, వర్షాభావ పరిస్థితులు కొనసాగితే తమ పరిస్థితి ఏమిటో? ఎండిపోయిన తోటలను ఎలా దక్కించుకోవాలో తెలియక రైతులు దిగాలు పడిపోతున్నారు.

నూజివీడు, ఆగిరిపల్లి, రెడ్డిగూడెం, విస్సన్నపేట మండలాల్లో దిగుబడి కొంత ఆశాజనకంగా ఉన్నా, కార్బైడ్‌తో కాయలను మగ్గబెట్టడం వల్ల క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టు హెచ్చరిక చేయడంతో రాష్ట్ర ప్రభుత్వాలు తూచ తప్పక మార్కెట్‌లలో కార్బైడ్ వినియోగంపై ఆంక్షలు విధించి అంకుశం ప్రయోగించింది. దీనితో పూర్తిగా పక్వానికి రాక ముందే కాయలను కోయడంతో, మంచి రంగుతో ఆకర్షణీయంగా కనిపించే మామిడి పంట వినియోగదారుల కంటపడడం దుస్సాధ్యంగా కనిపిస్తుంది. ప్రత్యామ్నాయంగా ఇథనాల్‌ను వినియోగించి కాయలను పండించే అవకాశమున్నా కార్బైడ్ వినియోగించినంతగా వచ్చే ఫలితం లభించకపోవడంతో రైతులు వ్యాపారులు ఇబ్బందుల పాలవుతున్నారు.

విస్సన్నపేట, నూజివీడు, విజయవాడ సమీపంలోని నున్న గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు అప్పుడే ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా మామిడి వాణిజ్యం ఊపందుకోలేదు. ఇప్పటికే గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఇతర ఉత్తరాది రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున వర్తకులు ఆయా ప్రాంతాలకు చేరుకొని కొనుగోళ్ళు ప్రారంభించారు. అయితే తమకు కావలసిన ప్రపంచ ప్రసిద్ధి చెందిన బంగినపల్లి మామిడి రకాలు తక్కువగా మార్కెట్‌కు రావడం, జూస్ పరిశ్రమకు మాత్రమే ఉపయోగపడే తోతాపురి (కలెక్టర్) రకం లభ్యం కావడంతో నిరాశ చెందుతున్నారు. గత సంవత్సరం ఏప్రిల్ మొదటి వారంలోనే రోజుకు 50 వేల టన్నుల నుండి 60 వేల టన్నుల

వరకు ఈ మార్కెట్ల నుండి రోజువారి ఎగుమతులు కాగా, ఈ సంవత్సరం ఇప్పటి వరకు రోజుకు 15-18 టన్నుల సరుకు మాత్రమే ఎగుమతి జరుగుతున్నది. గత 2 సం॥లుగా నూజీవీడు రైల్వేస్టేషను నుండి అత్యంత ఘనంగా ప్రత్యేక ప్యాకింగ్ ద్వారా ఉత్తర భారతానికి మామిడి ఎగుమతులు ఊపందుకోగా ఈ సంవత్సరం ఇంతవరకు ఆ కోలాహలం కనబడటం లేదు.

అత్యధికంగా వినియోగదార్లు కోరుకునే పసందైన 12 రకాల మామిడి పండ్లు వాటి విశిష్టత.

1. బంగిన పల్లి :

ఇది తెలుగు వారు మెచ్చుకునే ముచ్చటైన, పసందైన పండు. ఆంధ్రుల అభిమాన ఫలం, ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ గల కోత రకం.

2. హిమామ్ పసంద్ :

మధురమైన, తియ్యనైన మామిడి ఫలం. ఇది కూడా కోత రకమే.

3. మల్గోబా :

ఇది కూడా కోత పండే. ఎరుపు, ఆకుపచ్చ, పసుపు వర్ణాల కలయికగా మధురమైన కోత పండు.

4. పెద్ద రసాలు :

చిన్న, పెద్ద అనకుండా కుటుంబంలోని అందరూ ఇష్టపడే గొప్ప ప్రకృతి వరం.

5. చిన్న రసాలు :

మహా అద్భుతమైన ఫలం. పుట్టిన ప్రతివాడు చచ్చేలోపు ఒక్కసారైనా ఆస్వాదించి, రసం జుర్రుకొని తనువు చాలించాల్సిందే.

6. చెరుకు రసాలు :

రసం కోవలోనిదే అయినా అద్భుతమైన రుచికరమైన మామిడి రకం.

7. పంచదార కలశం :

ఇది బంతి లాగా గంద్రంగా ఉండి పసందైన రుచి. ఇది కూడా రసం కోవకే చెందుతుంది.

8. కలక్టరు మామిడి :

ఇది జ్యూస్ వెరైటీ, వాణిజ్య రకం.

9. చిత్తూరు మామిడి :

ఇది అన్ని రకాల మామిడి పళ్ళు అయిపోయిన తరువాత అందుబాటులోకి వస్తుంది. త్వరగా చెడిపోవు. ఇది కోత కాయ. పచ్చిది కూడా తియ్యగా ఉంటుంది.

10. జొన్నల రాసి మామిడి :

ఇది పచ్చిగా ఉన్నప్పుడు పుల్లగా ఉండి, పండితే తియ్యగా రసంలా ఉంటుంది. చిన్నసైజు పండు. చెట్లకు గుత్తులుగా వేలాడతాయి. విపరీతంగా కాస్తుంది. అందుకే జొన్న రాసి అని పేరు.

11. జలాలు :

ఇది గొప్ప ఊరగాయ రకం. కండ కలిగి బలమైన టెంకె కలిగి ఆంధ్రులంతా ఇష్టపడే పచ్చడి కాయ. కొంచెం లేటుగా మార్కెట్‌కు వస్తుంది. ఎంత కష్టమైనా ఈ కాయతోనే ఆవకాయ పెట్టాలని ఆంధ్రులు ఆశిస్తారు.

12. తెల్ల గులాబి :

ఇదీ కండ కలిగి ఆవకాయకు బాగా పనికొచ్చే రకమే. పండితే తియ్యగా ఉంటుంది.

సస్య, నీటి యాజమాన్యంతో అధిక దిగుబడి :

రైతులు ఆశించినట్లు ఈ సీజన్‌లో ఎక్కువ డిమాండ్ కలిగిన బంగినపల్లి రకం దిగుబడి అధికంగా రాదు. తోతాపురి ఇప్పటికే మార్కెట్ల నిండా ఉంది. అత్యధికంగా తోతాపురి రకం కేవలం టన్ను రూ. 11 వేలకే ఎగుమతి కావడం విశేషం. గతంతో పోల్చుకుంటే ఈ ధర చాలా తక్కువ. నూజీవీడు డివిజన్‌లోని 10 మండలాల్లో తియ్యమామిడి కోత రకం అక్కడక్కడా దర్శనమిస్తుండగా విజయవాడ, గుంటూరు ఇతర నగర మార్కెట్లలో ప్రత్యక్షమౌతుంది. గుంద్రంగా, పెద్ద సైజులో కనువిందు చేసే ఈ రకం ఒక్కో కాయ రూ. 50-70 వరకు నాణ్యతను బట్టి ధర పలుకుతుంది. అయితే కాయ దిగుబడికి రైతులు అనుసరించాల్సిన పద్ధతులను అనుసరించి ఆగిరిపల్లి మండలం, అడవినెక్కలం గ్రామంలో 6 ఎకరాల తోటలో మాదాల కృష్ణారావు అనే రైతు తోతాపురితో పాటు బంగినపల్లి మామిడి రకంలో కూడా అధిక దిగుబడిని సాధించి ఆనందంగా ఉన్నారు.

గత సంవత్సరం 6 ఎకరాల తోటకు రూ. లక్ష మాత్రమే ఆదాయం పొందిన కృష్ణారావు ఇప్పుడు తన తోటను రూ. 2 లక్షలకు పైగా ధర చెల్లించి కొనేందుకు బేరగాళ్ళు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తక్కువ దిగుబడి సమయంలో కూడా మంచి ఆదాయాన్ని పొందడానికి, చెట్లపై కాయలు అధికంగా దర్శనమివ్వడానికి కారణం సస్య, నీటి యాజమాన్యాలేనని, వీటికి తోడు **నోవా ఉత్పత్తులు బాగా సహకరించాయని కృష్ణారావు కుమారుడు సురేష్ తెలిపారు.**

శతాబ్దాలుగా, తరతరాలుగా మామిడి తోటల సాగులో ఆరి తేరిన తమ కుటుంబం ఇప్పటి వరకు మామిడి పంటలో ఇంత సంక్షోభాన్ని ఎదుర్కోలేదని సురేష్ పేర్కొన్నారు. **పశువుల ఎరువును తగినంత మోతాదులో వేయడంతో పాటు నోవా కంపెనీ సరఫరా చేసిన మందులు దశల వారీగా వినియోగం, సకాలంలో చెట్లకు కావలసినంత నీటిని, పోషకాలను అందించడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు.**

మామిడి తోటల్లో నీటి బెడదను తట్టుకోవడానికి ఇకపై రైతులంతా తప్పనిసరిగా బిందు, తుంపరల సేద్యాన్ని చేపట్టాలని, లేత తోటలు వేసేవారు మల్చింగ్ సౌకర్యాన్ని కూడా వినియోగించుకోవడం వల్ల ఇటు చెట్లను కరువు నుండి పచ్చగా ఉండేటట్లు కాపాడుకోవడం, ప్రతి నీటి బిందువును మొక్కకు బంధువుగా మార్చుకోవడం ద్వారా, సకాలంలో చెట్ల ప్రూనింగ్, బాగా వయసున్న తోటల పునరుద్ధరణ కార్యక్రమాలను చేపట్టాలని సురేష్ అభిలషిస్తున్నారు. కార్బైడ్ సమస్య నుండి రక్షించుకునేందుకు రైతులు నిల్వ సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని, కేవలం ఒక్క రైతుతోనే ఇది సాధ్యం కాదు కాబట్టి రైతులు సంఘటితపడి ఉత్పత్తిదారుల సంఘాన్ని (ఎఫ్‌పిఒ) ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం, ఉద్యాన అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ప్రపంచానికి విలువైన తీపిని, మధురమైన ఫలాలను అందించే మామిడి రైతులను ఆదుకోవాలని సురేష్ విజ్ఞప్తి చేశారు.

ప్రకాశం జిల్లా ఉలవపాడులో కూడా ఈసారి మామిడి దిగుబడి అంతగాలేదని తెలుస్తున్నది. తియ్యదనానికి, పచ్చళ్ళకు పెట్టింది పేరుగా ఉన్న మామిడి తోటలు ఈసారి వర్షాభావ పరిస్థితులవల్ల రైతులు కాపు లేక నిరాశచెందుతున్నారు. మార్టూరు మండలం కోలలపూడి మామిడి అంటేనే మధురతకు నిదర్శనం. పరిమితంగానే సాగవుతున్నప్పటికీ ఈ గ్రామంలో పండే మామిడి కొరకు ఇప్పుడే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎగబడుతున్నారు కానీ కాపు అంతగాలేకపోవడంతో పరిమితంగా పండినా కూడా రైతులు మంచి ధరపలుకుతుందని భావిస్తున్నారు. అయితే మే నెలలో గాలివానల ప్రభావం అధికంగా ఉంటుందని భావిస్తున్న నేపథ్యంలో కొద్దిగా ముదిరిన కాయలను రైతులు ముందుగానే కోసేసి మార్కెట్‌కు పంపుతున్నారు.

మామిడి పరిశ్రమకు కార్బైడ్ కష్టాలు :

మామిడి, ఇతర పండ్లను పక్వానికి తేవడానికి కాల్షియం కార్బైడ్‌ను వినియోగించడాన్ని తీవ్రంగా తప్పుపట్టిన ఉమ్మడి హైకోర్టు నిషేదాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడానికి కార్యాచరణ ప్రకటించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అన్ని పండ్ల మార్కెట్లలో కార్బైడ్ వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు దాడులు జరుగుతున్న నేపథ్యంలో, ఇన్నేళ్ళుగా ఇదే పద్ధతిలో కాయలు పండించి వినియోగదారులకు అందచేస్తున్న వర్తకుల్లో గుబులు ప్రారంభమైంది. చెట్టు మీద పండి ఒకేసారి పక్వానికి వచ్చిన పండ్లు ఎగుమతి సమయంలో కుళ్ళిపోయే అవకాశమున్నందువల్ల ముందుగానే వాటిని కోసి కార్బైడ్‌తో పండించడం ఇన్నాళ్ళు సాగుతూ వచ్చింది. ఇక ఈ పద్ధతిని విడనాడేందుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దిలీప్ .బి. బోస్‌లే, జస్టిస్ నవీన్ రావులతో

కూడిన ధర్మాసనం ఎట్టి పరిస్థితుల్లో మామిడి సీజన్‌లోనే నిషేధం అమలు కావాలని, మిగిలిన పండ్లలో కూడా నిషేధాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేసింది. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం కింద హైకోర్టు చేపట్టిన విచారణతో వర్తకులు, కొనుగోలు దారులు ఆందోళన వ్యక్తం చేస్తూ, అసలే తక్కువగా పండిన పంటను ఎగుమతి చేయడానికి వీలులేని పరిస్థితిలో రైతుల వద్ద నుండి కొనుగోలుకు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. దీనితో పంట తక్కువగా ఉండి అధికంగా ఆదాయం వస్తుందని భావిస్తున్న రైతులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. కార్బైడ్‌కు ప్రత్యామ్నాయంగా ఇథలిన్ గ్యాస్‌ను వినియోగించి మామిడిని పక్వానికి తీసుకువచ్చే అవకాశమున్నా రైపనింగ్ ఛాంబర్స్ ఏర్పాటుతోనే అది సాధ్యమని, ఒక ఒంటరి రైతు ఈ పరిశ్రమను స్థాపించలేని నేపథ్యంలో మార్కెట్లలో ప్రభుత్వమే చొరవ తీసుకొని రైతులకు అనుగుణంగా ఛాంబర్లను ఏర్పాటు చేసి ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు.

మామిడి, అరటి, బొప్పాయి పండ్లను శాస్త్రీయంగా పండించే విధానం :

సాధారణంగా మామిడి, అరటి, బొప్పాయి పండ్లను పూర్తిగా పండకుండానే చెట్ల నుండి కోసి తరువాత వాటిని మగ్గబెడతారు. సహజ సిద్ధంగా పండడానికి ఎక్కువ సమయం పడుతుంది. పండు బరువు తగ్గిపోయి, ఎండిపోతుంది కూడా. పండ్లు అన్నీ సమాన రీతిలో పండవు. థైవాన్ రెడ్ లేడీ వంటి కొన్ని వాణిజ్య రకాల బొప్పాయి పండ్లలో అంచులు గట్టిగా ఉండి మధ్యలోని గుజ్జు మాత్రమే

మెత్తబడుతుంది. సాధారణంగా పండ్లను మగ్గబెట్టడానికి ఎథ్రెల్ స్ప్రే చేయడం గాని వాటిని ఎథ్రెల్ ద్రవంలో ముంచడం గాని చేస్తారు. అయితే ఇది శ్రమతో కూడిన పని. అదీగాక బయట అమ్మే ఎథ్రెల్‌లో కల్తీరసాయనాలు ఉండి సమస్యలు వస్తాయి. దీనికి ప్రత్యామ్నాయంగా పండ్లను మగ్గబెట్టే గోదాములో ఇథలీన్ గ్యాస్‌ను ఉపయోగిస్తున్నారు. అయితే దీనికి ఎక్కువ పెట్టుబడి అవసరం అవుతుంది. రైతులకు, చిన్న వ్యాపారులకు ఆర్థికంగా గిట్టుబాటు అవదు. కాబట్టి తక్కువ పెట్టుబడితో మగ్గించడానికి ఇథలీన్ గ్యాస్‌ను వదలి పండ్లను మగ్గబెట్టడం జరుగుతుంది.



ఈ విధానంలో ఇథలీన్ గ్యాస్ వదలడానికి ఎథ్రెల్‌కు స్వల్ప పరిమాణంలో ఆల్కలీని కలుపుతారు. గాలి చొరబడడానికి వీలు లేని, మోసుకెళ్ళగలిగే, ప్లాస్టిక్ టెంట్లలో ఈ గ్యాస్ వదులుతారు. పండ్లను చిల్లులున్న ప్లాస్టిక్ క్రేట్‌లలో ఉంచి ఆ టెంట్లలో ఉంచుతారు. టెంట్‌లోపల ఒక డబ్బాలో తగినంత పరిమాణంలో ఎథ్రెల్ ఉంచి, ఇథలీన్ గ్యాస్ వదలివలసివచ్చినప్పుడల్లా కొద్ది కొద్దిగా ఆల్కలీని (సోడియం హైడ్రాక్సైడ్)ను ఎథ్రెల్ కు కలుపుతూ, వెంటనే టెంట్‌లోకి గాలివెళ్ళకుండా సీల్ చేస్తారు. విడుదలైన ఇథలిన్ గ్యాస్ టెంట్లో అన్ని వైపులా వెళ్ళడం కోసం, లోపల బ్యాటరీతో నడిచే ఒక ఫ్యాన్ ఉంచుతారు. 18-24 గంటలు అలా గ్యాస్ తగిలేలా ఉంచిన తరువాత పండ్లను బయటకు తీసి సాధారణ గది ఉష్ణోగ్రతలో పెడతారు. అప్పుడు పండ్లు పూర్తిగా పండుతాయి.

సాధారణంగా మామిడికాయలను మగ్గబెట్టాలంటే 10 రోజులు పడుతుంది. అయితే 100 పిపియం ఇథలీన్ గ్యాస్‌ను 24 గంటలపాటు తగిలేలా చేస్తే అదే కాయలు 5 రోజుల్లో పండుతాయి. పైగా నాణ్యత కూడా చెడిపోదు. బొప్పాయి పండ్లను ఇథలీన్ గ్యాస్ తగిలేలా చేస్తే రంగు, గట్టిదనం ఒకే రకంగా ఉండి నాలుగు రోజుల్లో పండిపోతాయి.

మరింత సమాచారం కోసం...

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్ (ఐఐహెచ్ఆర్), హెస్సరఘట్ట, బెంగుళూరు, కర్ణాటక వారిని సంప్రదించవచ్చు.

వాసిలోనూ, రాసిలోనూ విస్తారమైన మీ వ్యాపార సువర్ణావకాశాలను సుసంపన్నం చేసేందుకు సంసిద్ధమైన సువిశాలమైన వేదిక అగ్రిటెక్స్ 2016. ఏకకాలంలో కస్టమర్లతో ప్రత్యక్ష సంబంధాలు; పరిశ్రమకు చెందిన అతి కీలకమైన వ్యక్తులతో, నిర్ణాయక శక్తులతో విలువైన విషయాలపై సంప్రదింపులు, సమావేశాలు; పోటీ మార్కెట్లో మరింత దృఢంగా నిలబడి పురోగతిని పెంచుకునే వ్యూహ నిర్మాణావకాశాలు; మీ అభివృద్ధి కి అందమైన సోపానాలను సమకూర్చే సంగమ స్థలం అగ్రిటెక్స్ 2016.

4th EDITION AGRITEX 2016 8-10 SEPTEMBER

Dairy Show 2016

వ్యవసాయానికి వినూత్న తేజం పాడి పరిశ్రమకి మహాసోపానం

వ్యవసాయం - పాడి పరిశ్రమల అంతర్జాతీయ మహా ప్రదర్శన

సెప్టెంబర్ 8,9,10 తేదీలలో

హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హైదరాబాద

రైతులు,ఎగ్జిబటర్ల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా, వ్యవసాయం, పశు సంవర్ధన, పాడి పరిశ్రమకి సంబంధించిన సమకాలీన సాంకేతిక పరిజ్ఞానాలు, అధునాతన మైన పద్ధతులను అందుబాటులోకి తెచ్చేందుకు తలపెట్టిన మహా సంకల్పానికి ఆచరణ రూపమే అగ్రిటెక్స్ 2016 అనే ఆలోచన. నలుగురూ మెచ్చేలా నాలుగోసారి నిర్వహించబోతూన్న ఈ మహా ప్రదర్శన కు ముహూర్తం సెప్టెంబర్ 8, 9, 10 తేదీలు. పంటల పరిరక్షణ, ఆహార భద్రత వంటి అనేక కీలకమైన అంశాలపై మనల్ని జ్ఞాన సంపన్నులను చేసే విలువైన సమాచార, విజ్ఞాన సదస్సులు;

అందుబాటులో వున్న సాంకేతిక పరిగ్నానాలు; అధునాతన మైన అన్వేషణలను గురించి అంతర్జాతీయ స్థాయికి చెందిన వివిధ దేశాల వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ ప్రముఖులు ఈ సదస్సులో పాల్గొనటం ఒక ప్రత్యేక విశేషం.

వ్యవసాయం, పాడి పరిశ్రమాభివృద్ధి రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా వస్తూన్న విప్లవాత్మకమైన మార్పుల్ని మీ స్వంతం చేసి, మీ అభివృద్ధి క్రమాన్ని మరింత వేగవంతం చేసేందుకు తీర్చిదిద్దిన ప్రత్యేక ప్రదర్శనారూపమే అగ్రిటెక్స్ 2016.

Organized by: kenes exhibitions

Supported by:

In Association with:

Media Partners: Agriculture Information.com, వైతన్యం, అగ్రిక్లినిక్, తొలకరి

Pradeep Bandari, Exhibition Manager
+91 779 902 8687 | pradeepb@kenes-exhibitions.com
Level 3, Trade Fair Office Building, HITEX Exhibition Center, Izzat Nagar, Hyderabad 500 084 Telangana. India
+91 040 6522 1616 | www.kenesexhibitions.com

ఆయిల్ పామ్‌కు కేంద్రం మద్దతు ధర

★ సాగులో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం శుభ సూచకమా? ★ రైతుల వెతలు తీరేనా?

ఆయిల్ పామ్ తోటల సాగులో విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ కేంద్రం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనిపై ఆయిల్ ఉత్పత్తిదారుల సంఘం సహజంగానే హర్షం వ్యక్తం చేసింది. ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు సంజయ్ గోయంక ఇటీవల ఈ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. దేశంలో వంట నూనెల కొరత తీర్చడానికి ఈ ఒక్క నిర్ణయమే సరిపోదని గోయంక ఆ సమావేశంలో ముక్తాయింపు కూడా ఇచ్చారు. ప్రభుత్వం ఇంకా అనేక చర్యలు తీసుకోవాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. రైతులను ప్రోత్సహించేందుకు సుదీర్ఘకాలం వారికి సబ్సిడీలు వర్తింప చేయాలని ఒపిడిపిఎ అధ్యక్షుడైన సంజయ్ గోయంక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూపరిమితి చట్టాల నిబంధనల నుండి ఆయిల్ పామ్ తోటలను మినహాయించాలని గోయంక విజ్ఞప్తి చేశారు. ఈ నిబంధన ఉన్నంతకాలం విదేశీ పెట్టుబడులు రావడం కష్టమని ఆయన పేర్కొన్నారు.

ఆయిల్ పామ్ అధికంగా పండించే ఇండోనేషియా, మలేషియా దేశాల నుండి దిగుమతులపై ఆంక్షలు విధించాలని, దేశీయ ఆయిల్ పామ్ రైతులకు అప్పుడే గిట్టుబాటు ధర లభిస్తుందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నాయి. పామాయిల్ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రత్యేక పామాయిల్ బోర్డు ఏర్పాటు చేయాలని పరిశ్రమ వర్గాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా 2 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ తోటలు సాగులో ఉన్నాయని ఇందులో దాదాపు 1.75 లక్షల హెక్టార్లు తెలుగు రాష్ట్రాల్లోనే సాగవుతున్నాయని గోయంక పేర్కొన్నారు.



దిగుబడిలో 90 శాతం పైగా ఉత్పత్తిని రెండు తెలుగు రాష్ట్రాలే అందిస్తున్నాయని పరిశ్రమ వర్గాల నివేదికలు తెలుపుతున్నాయి. ప్రత్యక్షంగా 20 వేల మందికి పరోక్షంగా మరికొన్ని వేల మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ పామాయిల్ రంగంలో దేశంలోని నూనె కొరతను తీర్చేందుకు మరో 25 లక్షల హెక్టార్లు సరైన పంథా ద్వారా వెలితే సాగులోకి తీసుకురావచ్చునని మార్కెట్ వర్గాలను ఉటంకిస్తూ పరిశ్రమ నివేదికను కేంద్రానికి సమర్పించింది. క్వింటాల్‌కు రూ. 7,500 లను మద్దతు ధరగా కేంద్రం ప్రకటించడం ఊరటనిస్తుందని గోయంక ప్రకటించారు. పామాయిల్, ఇతర వంట నూనెల దిగుమతి విధానాన్ని సమూలంగా మార్చి దేశ అవసరాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకుంటే జాతీయ వినియోగదారులపై సుంకాలు తగ్గుతాయని, రైతులకు మేలు జరుగుతుందని అసోసియేషన్ ప్రకటించింది.

ఉత్పత్తి దారుల సంఘంగా ఏర్పడాలి :

రైతు ప్రతినిధులు చక్రపాణి, బాలాజి

దేశంలో, తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా పండిస్తున్న పామాయిల్ గెలలకు మద్దతు ధర రావాలంటే, ధరపై రైతుకు సాధికారత

లభించాలంటే పామాయిల్ ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటై, పరిశ్రమ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టాలని, పామాయిల్ రైతు నాయకులు ఉప్పలపాటి చక్రపాణి, తూతుక బాలాజి "అగ్రిక్లినిక్" ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ముఖ్యంగా కొనుగోలు ధరలు స్థిరంగా లేకపోవడం, పంట ఖర్చులు పెరిగిపోవడం, కోత ఖర్చులు అధికం కావడంతో గిట్టుబాటు ధర లేక రైతులు అల్లల్లాడిపోతున్నారు. అల్లారు ముద్దుగా పెంచిన తమ ఆయిల్‌పామ్ తోటలను తామే నరికి వేసుకునే దుస్థితి దాపురించింది. ఆయిల్‌పామ్ తోటలు తొలిగా ఆవిర్భవించిన పశ్చిమగోదావరి జిల్లాలో నేడు రోడ్ల పక్కన నరికి పడవేసి శిథిలావస్థలో ఉన్న అవశేషాలు రోడ్లకిరువైపులా దయనీయంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఏలూరు–జంగారెడ్డి గూడెం రహదారికి ఇరుపక్కలా ఈ దుంగలను మనం చూడవచ్చు. ఆయిల్ పామ్ చెట్లను తొలిసారిగా నాటిన తడికెలపూడిలో నేడు ఆయిల్‌పామ్ రైతుల ఆవేదనకు నిదర్శనంగా నిలుస్తుందని వారు వెల్లడించారు.

వాస్తవానికి ఆయిల్‌పామ్ పండిస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కలిపి సాలీనా 90 శాతం వాటా కాగా ఉత్పత్తి విలువ సుమారు రూ. 8 వందల కోట్లు. 1.36 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ పంట సాగవుతుంది. 80 వేల మంది రైతులు దీనిలో పాలుపంచుకుంటున్నారని, సిఎసిపి ప్రకటించిన మద్దతు ధరను ఇంకా పెంచాలని, భారీ ఎత్తున సబ్సిడీలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఒకనాడు దేశంలో వంటనూనెల కరువు విపరీతంగా ఉన్న సమయంలో ఇండోనేషియా, మలేషియా నుండి ఆయిల్ పామ్ పంటను మన ప్రభుత్వాలు ఏరి కోరి తీసుకువచ్చాయి. మెట్ట ప్రాంతాల్లో, నీరు అంతగా లభించని ఎర్ర నేలలకు అనుకూలమైన ఈ పంట మన జీవన విధానంలో భాగంగా మారిపోయింది. పామాయిల్ నూనె మన వంట ఇంటి అత్యవసర సరుకుగా స్థిరపడి పోయింది. రైతులకు అధిక ఆదాయాన్నిచ్చే పంటగా అంతకుముందు పత్తి, మిరప, పొగాకు, వరి ఇతర పంటలు వేసి చేతులు కాల్చుకున్న వారు పామాయిల్ తోటలను విపరీతంగా పెంచడం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లోనూ, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలోని అనేక మెట్ట ప్రాంతపు మండలాలు పూర్తిగా పామాయిల్ పంటతో నిండిపోయాయి. ఇప్పుడు పరిస్థితి చూస్తే 25–30 అడుగుల ఎత్తుకు పెరిగి, అటు పర్యావరణానికి, ఇటు ఆయిల్ ఉత్పత్తికి పెట్టని కోటలుగా పచ్చని ఈ తోటలు ఆహార భద్రతా నిలయాలుగా పేరుగాంచాయి. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అస్తవ్యస్త దిగుబడుల విధానం, ప్రపంచీకరణ వల్ల ఏర్పడిన దుష్పలితాలు ఈ పంట మనుగడపై ప్రభావం చూపుతున్నాయి.

- వై.వి నరసింహారావు

పలు పంటలు, అంతర పంటలతో అలరిస్తున్న రైతు లక్ష్మణుడు

పశ్చిమ గోదావరి జిల్లా, మండల కేంద్రమైన తడికెలపూడి గ్రామంలో అనేక రకాల పంటలను పండిస్తూ, వినూత్న రీతిలో ఇతర రైతులకు స్ఫూర్తినిస్తున్న ఆదర్శరైతు తూతుక లక్ష్మణరావు. పంటలతో పాటు పశు పోషణ, పశుగ్రాస క్షేత్రాలను నిర్వహిస్తూ, సంపూర్ణ, సమృద్ధి వ్యవసాయాన్ని లక్ష్మణరావు తనదైన శైలిలో సాగుచేస్తూ ముందుకు వెళుతున్నారు. ఆయిల్‌పామ్ పంట భారత దేశంలో ప్రారంభమయ్యే తొలిదశలో తడికెలపూడి గ్రామంలో తొలిసారిగా ఆయిల్‌పామ్ చెట్లను తెచ్చి నాటిన వ్యక్తి. ఆధునిక వ్యవసాయ పద్ధతులను సత్వరమే అందుకొని పంటలు పండించడంలో గత నాలుగు దశాబ్దాలుగా తనదైన శైలిలో సాగును నిర్వహిస్తున్నారు.

ఆయిల్ పామ్ పంట ప్రవేశానికి ముందు లక్ష్మణ రావు కుటుంబం పొగాకు, వరి పంటను విస్తారంగా పండించేవారు. గ్రామంలోని చెక్ డ్యాంకు, చెరువుకు అనుబంధంగా ఉన్న పొలంలో తరువాత కాలంలో ఈ విదేశీ పంట సాగుకు శ్రీకారం చుట్టారు. ఆయిల్ పామ్ వేసిన పొలంలో దశాబ్దాలు గడచిపోయినా, ఇంకా పరిణతి చెందిన వ్యవసాయ దారులుగా ఆటు పోట్లను ఎదుర్కొంటూనే సాగు కొనసాగిస్తున్నారు. రెండు వేరు వేరు ప్రాంతాల్లో ఉన్న ఆయిల్ పామ్ తోటల్లోని ముదురు తోటల్లో కోకోను అంతర పంటగా వేసి అధిక ఫల సాయాన్ని పొందుతున్నారు. మూడేళ్ళుగా కరువు పరిస్థితులు నెలకొన్న, భూగర్భజలాలు అడుగంటినా, గెలల కోతకు కూలీలు దొరకకపోయినా కర్తవ్యదీక్షతో ఆయిల్ పామ్ సాగును కొనసాగిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ విడిపోయిన అనంతరం చాలా మంది అనుకున్నట్లు ఆయిల్ పామ్ రంగం ప్రత్యామ్నాయ ఆర్థిక వనరుగా, ఇటు రైతుకు, అటు ప్రభుత్వానికి ఊరటనివ్వగలదని అంచనా వేశారు. అనుకోని విధంగా గిట్టుబాటు ధర లభ్యంకాకపోవడం, తీవ్రమైన నీటి కొరత, రెండు సంవత్సరాలుగా ఉత్పత్తి పడిపోవడం, ప్రభుత్వాలు మద్దతు ధర ప్రకటించకపోవడం వంటి సమస్యలు పట్టి పీడిస్తుండగా అనేక మంది తమ తోటలను నిర్దాక్షిణ్యంగా నరికి వేసి, రోడ్డుపైన దుంగలను పడేస్తుండగా అన్ని కష్టాలను ఎదుర్కొని లక్ష్మణ రావు స్థిరంగా సాగులో కొనసాగుతున్నారు.

తడికెలపూడి గ్రామంలో అనాదిగా పండిస్తున్న సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఒక పదెకరాల ప్రాంగణంలో కొబ్బరి తోటలో కోకోను అంతర పంటగా పండిస్తూ, పరిమితంగా మామిడి, సపోటా, పనస, విస్తృతంగా వక్క చెట్లను నాటారు. మధ్య మధ్యలో మిరియం

పాదులను ఎత్తైన కొబ్బరి చెట్లకు పాకించి అద్భుతమైన ఉద్యాన వనాన్ని నందన వనంగా రూపొందించారు. చెట్టు నిండా విరగకాసిన పనస కాయలు, తోటంతా సువాసనలు వెదజల్లే సంపెంగలు, మధుర మల్లెలు, ముద్దమందారాలు, వయ్యారాలొలికించే సీతాకోక చిలుకలు, అంబా అని అరిచే ఆవు దూడలు ఒక గొప్ప ఉద్యాన పర్యాటక క్షేత్రంగా కన్నుల విందుగా కనిపించే ఆ బృందావనాన్ని ఎవరైనా తనివితీరా చూడవలసిందే.

కొబ్బరి పంట కొనుగోళ్ళు లేక రైతులు దిగాలుపడుతున్న నేపథ్యంలో కోకోవా తమను ఆదుకుంటున్నదని రైతు వివరించారు. అదే విధంగా తగినంత పశుగ్రాసం తమ క్షేత్రంలో ఉత్పత్తి మెరుగైన రీతిలో పశుపోషణ నిర్వహించడం, తద్వారా వచ్చే పశువుల విసర్జితాలను సేంద్రియ ఎరువుగా మార్చుకోవడం వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మరల్చుకోవడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

క్షేత్రంలో నెలకొల్పిన వర్మికంపోస్టు యూనిట్‌లో తయారైన ఎరువుతో పాటు సహజ మల్చింగ్ ద్వారా భూమిని ఎప్పటికప్పుడు సారవంతం చేయడం, వ్యర్థాలను పారవేయకుండా భూసారానికే వినియోగించడం వల్ల అధిక ఉపయోగాలు కనిపిస్తున్నాయని లక్ష్మణ రావు తెలిపారు.

పశువులకు సాలీనా సరిపోయే ఎండు గడ్డి వాములు ఒకవైపు, సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్న అరటి మరో వైపు తోటలో ప్రవేశించేవారికి సంపూర్ణ వ్యవసాయ చిత్రంగా కనువిందు చేస్తాయి. ఆయిల్ పామ్ తోటలో వ్యర్థాలను ముఖ్యంగా మండలు, ఆకులను చెట్టు చుట్టూతా తవ్వి భూమిలో నిక్షిప్తం చేయడం ద్వారా వర్షపు నీటిని చెట్టు వేళ్ళు ఆకట్టుకునేందుకు, సహజ ఆచ్ఛాదనగా తగిన ఫలితాలు మొక్కకు అందేందుకు వినియోగిస్తున్నారు. భూగర్భ జలాల మట్టాలు పడిపోవడంతో వాటిని పెంచడానికి ఇంకుడు గుంతలు నిర్మించడం, పక్కనే ఉన్న నీటి కుంటల లోతులను పెంచడం ద్వారా వినూత్నమైన పద్ధతులను అనుసరిస్తూ, నిరంతరం నీటిని పొదుపు చేసేందుకు బిందు, నీటి తుంపరల పద్ధతిని తోటలు పెంచేందుకు వినియోగిస్తున్నారు.

ఒకనాడు పొగాకు పంటకు నిలయమైన ఈ తడికెల పూడి ప్రాంతం నిజంగా ఒ సహజ అరణ్యంలాగా ఉండేది. పొలాల అభివృద్ధి తరువాత ఈ ప్రాంతంలో భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రత్యామ్నాయ పంటగా వచ్చిన ఆయిల్ పామ్ పంటను సజీవంగా నిర్వహించుకొని అటు పచ్చదనాన్ని కాపాడుకుంటూ ఇటు ఆహార భద్రతకు ముఖ్యంగా విదేశాల నుండి నూనె దిగుమతిని అరికట్టి స్వయం సమృద్ధి సాధించేందుకు రైతులకు ప్రోత్సాహమివ్వాలని లక్ష్మణ రావు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.

ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ పథకాల్లో ఆయిల్ పామ్ తోటలను కూడా కలపాలని, కొబ్బరికి గిట్టుబాటు ధర కల్పించేందుకు నాఫెడ్‌ను రంగంలోకి దించి ఆదుకోవాలని, కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపన ముఖ్యంగా కొబ్బరి నుండి వాణిజ్య సరళిలో నీరాను వెలికి తీసి, బ్రాండింగ్ చేసుకోవడం ద్వారా కొబ్బరి అభివృద్ధికి, ఉపాధి కల్పనకు అవకాశం కల్పించాలని తూతుక కోరుతున్నారు.

- వై.వి నరసింహారావు

NOVA™
AGRI SCIENCES PVT. LTD.

రూలర్ తో నేస్తం
కలుపు రహిత సేద్యం

Nova Agri Sciences Pvt Ltd.,

Survey No. 251/A, Singannaguda Gram Panchayat (Village),
Mulugu (Mandal), Medak Dist-502279, Telangana State, India
Phone: 08454 253446, e-mai: info@novagrisciences.com

.....for Better Protection

An ISO 9001-2015, ISO 14001:2004 & OHSAS 18001:2007 Certified Company

Designed by SSB/2016/9849585219

ఔషధ మొక్కల నగరిగా అమరావతి

కేంద్రమంత్రిని కలిసిన విజయవాడ ఆయుర్వేద అధ్యాపక బృందం

కోస్తా ప్రాంతాల్లో ముఖ్యంగా విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల్లో ఇటీవల చక్కెర వ్యాధి గ్రస్తులు అధికంకావడం, పెనుభూతంలా క్యాన్సర్ కేసులు నమోదుకావడం, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలి, విలువైన మానవ వనరులు కబళించబడడం చూస్తున్నాం. విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తెనాలి ప్రాంతాలను కలుపుతూ వీర్పడనున్న అమరావతి రాజధానిని ఔషధ నగరిగా తీర్చిదిద్దడానికి, ప్రత్యామ్నాయ వైద్యానికి ప్రజలను సిద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. విజయవాడ కేంద్రంగా ఉన్న నోరి నరసింహశాస్త్రి ఆయుర్వేద కళాశాల, దానికి అనుబంధంగా ఉన్న ఆయుర్వేద ఆసుపత్రి ఈ బాధ్యతను స్వీకరించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి డా॥ కామినేని శ్రీనివాస్ చొరవతో ఈ ఆసుపత్రి, కళాశాల ప్రాంగణం ఔషధ మొక్కల నర్సరీ కేంద్రంగా రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న కళాశాల ప్రొఫెసర్ డా॥ టి. బుల్లయ్య ఈ అంశాలను అగ్రిక్లినిక్‌కు వివరిస్తూ కళాశాల ప్రిన్సిపల్ డా॥ ప్రసాద్, వైద్యశాల సూపరింటెండెంట్ డా॥ బలరాం సహకారంతో ప్రత్యామ్నాయ వైద్య విధానాలను అనుసరించి ప్రజలు తక్కువ ఖర్చుతో మంచి వైద్యాన్ని పొందగలరని వెల్లడించారు.

ఎటువంటి ప్రమాదకరమైన వ్యాధైనా రోగనిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా అదుపులో ఉంచుకోవచ్చునని ఆయుర్వేద వైద్యశాస్త్రం రుజువుచేస్తుందని, భారతీయ ఆయుర్వేదం ఎన్నో శతాబ్దాలుగా ప్రాచుర్యం పొందిందని వివరించారు. ఇక్కడి నర్సరీలో ఉచితంగా లభించే ఉసిరి, బ్రహ్మి, నల్లేరు, వామాకు, గుగ్గిలం, అర్జున, నేల వేము, అనేక రకాల తులసి, వావిలి, మారేడు, పిప్పళ్ళు, గానుగ, కలబంద, తమలపాకు, తిప్పతీగ, అడ్డరసం, రణపాల, అశ్వగంధ వంటి మొక్కలను రోగులకు ఉచితంగా అందచేస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లో ఉచిత శిబిరాలు నిర్వహించి మొక్కలు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విజయవాడ నగరంలో ఇప్పటికే ప్రభుత్వం, పురపాలక శాఖ ఆధ్వర్యంలో రెండున్నర లక్షల గానుగ మొక్కలను నాటడానికి సహకరించామని, వేసవిలో నీడతోపాటు, ఆక్సిజన్‌ను తగు పాళ్ళలో గాలిలోకి విడుదల చేసి, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు.

మధుమేహ నివారణకో మొక్క:

ఈ మొక్కనే ఇన్సులిన్ అని కూడా అంటారు. టైప్-2 మధుమేహ గ్రస్తులకు ఈ మొక్క దివ్యౌషధం. ఆయుర్వేద వైద్యులు నగరంలోని డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో ఈ తరహా ఔషధ మొక్కల పెంపకం జరుగుతుంది. దాదాపు 20 వేల మొక్కలను పెంచేందుకు ఏర్పాటు చేశారు. ఆకుపచ్చటి రంగులో దళసరిగా ఉన్న ఈ ఆకులను టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు రోజూ రెండు

తీసుకుంటే వ్యాధి అదుపులో ఉంటుందని అసోసియేట్ ప్రొఫెసర్ మోడల్ నర్సరీ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ టి. బుల్లయ్య చెప్పారు. ఇక్కడ మొక్కలను పెంచి వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేయడానికి సిద్ధం చేస్తున్నారు. మరో నెలా పదిహేను రోజుల్లో ఈ మొక్కలు అందుబాటులోకి రానున్నాయి. ఒక ప్రత్యేక శిబిరం నిర్వహించి వీటిని పంపిణీ చేస్తామని డా॥ బుల్లయ్య చెప్పారు. ఆయుర్వేద ఆస్పత్రికి చికిత్సకు వచ్చిన వారికి సంబంధిత వ్యాధిని నిర్ధారించిన తరువాత ఏ ఔషధం ద్వారా వారికి ఉపశమనం కలుగుతుందో సూచించిన తరువాత వారికి ఒక మొక్కను ఉచితంగా ఇస్తారు. దాన్ని పెంచాల్సిన విధానం, ఆకులను, కాడలను, వేర్లను ఎలా ఔషధంగా వినియోగించాలో కూడా అవగాహన కల్పిస్తున్నారు.

- అగ్రిక్లినిక్ డెస్క్

ఆదర్శం.. అంకిత భావంతో ఆకాశమే హద్దుగా 'నోవా' ఎదగాలి

వ్యవసాయ శాఖా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆకాంక్ష

రైతు సంక్షేమమే ధ్యేయంగా, వాణిజ్యాన్ని ప్రజాహితంగా నిర్వహిస్తున్న నోవా గ్రూపు సంస్థలు అనతికాలంలోనే జాతీయ స్థాయికి ఎదగడం, రైతులు, డీలర్ల మన్ననా పొంది 9 సంవత్సరాల్లో అనూహ్యరీతిలో అభివృద్ధి చెందడం ముదావహమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమల శాఖామాత్యులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. వ్యవసాయ ఉత్పాదకాల రంగంలో నూతన శకానికి నాంది పలుకుతూ, రామోజీ ఫిల్మ్ సిటీలో ఏప్రిల్ 17వ తేదీన నోవా అగ్రిసైన్సెస్ ప్రై. లిమిటెడ్ ఉత్పత్తులను ప్రారంభిస్తూ జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యాపార పరంగానూ, ప్రజా ప్రతినిధిగానూ తనదైన శైలిలో అభ్యుదయ పథంలో పయనిస్తున్న సంస్థ చైర్మన్, శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు నేతృత్వంలో నోవా కంపెనీ ఆకాశమే హద్దుగా దూసుకుపోవాలని అభిలషించారు.

ఇప్పటివరకు అనేక ప్రామాణిక ఉత్పత్తులతో ప్రాచుర్యం పొందిన నోవా కంపెనీ, నోవా అగ్రి సైన్సెస్ పేరుతో ఏర్పాటు చేసిన కొత్త సంస్థ ఒకేసారి 36 రకాల పురుగు మందులు, రసాయనాలు, కలుపు మందులను మార్కెట్‌లోకి విడుదల చేయడం హర్షణీయమని చెప్పారు. మంచి ఆలోచన కలిగి, మంచి శాసన సభ్యుడిగా ఉన్న ఏలూరి ఎప్పుడు కలసినా వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం గురించే ప్రస్తావిస్తుంటారని, ఆధునిక వ్యవసాయంలో అనుభవం కలిగి ఉన్న ఈ వ్యవసాయ విద్యావేత్త ఇచ్చే అమూల్యమైన సలహాలు ఆచరణలో పెట్టడానికి తమ ప్రభుత్వానికి దోహదకారిగా ఉపయోగ పడుతున్నాయని తెలిపారు. రైతులకు వీలైనంత ఎక్కువ పంట పండించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మపోషకాలను, మెరుగైన విత్తనాలను, సబ్సిడీలో అందచేస్తూ, యాంత్రీకరణ ద్వారా వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చేందుకు చంద్రబాబు నాయుడు

నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందని పుల్లారావు వెల్లడించారు. రానున్న రోజుల్లో వ్యవసాయ రంగానికి మంచి భవిష్యత్ ఉన్న నేపథ్యంలో అంకిత భావంతో ఉన్న సిబ్బంది, అధీకృత డీలర్ల

విశ్వాసం మరింత పొంది ఈ కంపెనీ దిగ్విజయంగా ముందుకు వెళ్ళాలని మంత్రి ఆకాంక్షించారు.



ప్రపంచంలోని నూతన ఆవిష్కరణలు ఎక్కడ ఉన్నా, ఆధునిక వ్యవసాయ జాడలు ఎక్కడ కనబడుతున్నా వాటిని రైతులకు అందచేసేందుకు, వ్యవసాయ సమాచార రంగంలో ఏలూరి నేతృత్వంలోని 'అగ్రిక్లినిక్' మాసపత్రిక విజయవంతమైనందుకు పుల్లారావు అభినందించారు. లాభార్జనే ధ్యేయంగా కాకుండా, వ్యవసాయం, రైతు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఏలూరి, నోవా అగ్రిటెక్ సిబ్బంది. డీలర్లకు నూతన ఉత్పత్తుల విడుదల సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

రైతు హితుడు, స్ఫూర్తి ప్రధాత ఏలూరి - కొల్లు రవీంద్ర

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన వర్గాల, ఆబ్కారీశాఖా మంత్రి కొల్లు రవీంద్ర ప్రసంగిస్తూ రాష్ట్రంలో రైతుల సంక్షేమంకోసం అహరహం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక పథకాలను అమలులోకి తెస్తూ, రైతు పక్షపాతిగా అనేక కార్యక్రమాలకు సారధ్యంవహిస్తున్న వ్యవసాయ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చేతులమీదుగా నోవా అగ్రిసైన్సెస్ కంపెనీ ప్రారంభంకావడం శుభసూచికమని అన్నారు. 9 ఏళ్ళ క్రితం ఒక చిన్న మొక్కగా ప్రారంభమై నేడు జాతీయస్థాయి సంస్థగా నోవా అగ్రిటెక్ కంపెనీ ఎదగడం గర్వకారణమని, ఏలూరి నాయకత్వ లక్షణాలు ఇటు వాణిజ్యంతో పాటు అటు ప్రజా జీవితంలోనూ, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లోనూ ప్రస్ఫుటమౌతున్నాయని అభినందించారు. వ్యవసాయ ఉత్పాదకాలతో పాటు రైతుహితంతో ప్రచురిస్తున్న అగ్రిక్లినిక్ మాసపత్రిక రైతుల మానస పుత్రికగా ఎదగడం, నోవా రైతుసేవా కేంద్రం పేరుతో నిరంతరం రైతులతో సన్నిహితంగా మెలుగుతున్న వారి విశిష్ట సేవలను మంత్రి కొనియాడారు. వ్యవసాయ రంగానికి సేవచేస్తూ రైతుల అభ్యున్నతికి కంకణం కట్టుకున్న స్ఫూర్తిప్రదాత ఏలూరి సాంబశివరావు తమ సహచరుడైనందుకు సంతోషిస్తున్నానని కొల్లు హర్షం వ్యక్తం చేశారు. నియోజక వర్గ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ, మంచి వ్యక్తిగా, ఉత్తమ ప్రజాప్రతినిధిగా ఉంటూ, వర్ధమాన పారిశ్రామిక వేత్తగా ఏలూరి ప్రతిభావంతమైన నాయకత్వ లక్షణాలను మంత్రి కొనియాడారు.

విజయాల వెనుక ఎందరో మహానుభావులు - ఏలూరి

సభకు అధ్యక్షత వహించిన నోవా గ్రూపు సంస్థల చైర్మన్, పర్చూరు శాసన సభ్యులు, అగ్రిక్లినిక్ సంపాదకులు ఏలూరి సాంబశివరావు తొలుత మంత్రులకు స్వాగతం పలికారు. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి నేతృత్వంలోని మంత్రి మండలిలో కీలకమైన వ్యవసాయ అనుబంధ రంగాల మంత్రిగా ప్రత్తిపాటి పుల్లారావు ఈ సభకు వచ్చి తమను ఆశీర్వదించడం ముదావహమని పేర్కొన్నారు. రూ. 22 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత, తొలిసారిగా అసెంబ్లీలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కర్తవ్యదీక్ష, రైతు సాధికారతసమితి ఏర్పాటు, సంక్షోభంలో ఉన్న వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చేందుకు పడుతున్న తపనను సభ దృష్టికి తీసుకువస్తూ, ఎన్నో కార్యక్రమాలున్నప్పటికీ తమపై అభిమానంతో విచ్చేసిన ప్రత్తిపాటికి ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి మంత్రి వర్గంలో మరో కీలకమైన బలహీన వర్గాల సంక్షేమం, ఆబ్కారీశాఖను నిర్వహిస్తున్న యువ మంత్రివర్యులు

కొల్లు రవీంద్ర తమను సంస్థను దీవించేందుకు విచ్చేసినందుకు ఆయనకు ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు.

2007లో ఒక చిన్న సంస్థగా ప్రారంభమై నేడు 9 రాష్ట్రాల్లో శాఖలను ఏర్పరచుకొని, అనేక వైవిధ్యమైన రైతుహిత కార్యక్రమాలతో ముందుకువెళుతున్న నోవా గ్రూపు సంస్థలకు వెన్నంటి నిలిచిన 2850 మంది అధీకృత డీలర్లకు ఆయన స్వాగతం పలికారు. నోవా కుటుంబంలో సభ్యులుగా ఉన్న ఆత్మీయులు అధీకృత డీలర్లని, వారికి వెన్నంటి ఉన్న 300 మంది వివిధ స్థాయి సిబ్బంది, సంస్థ ఉన్నతికి వారు చేస్తున్న సేవ వెలకట్టలేనిదని ఏలూరి అభివర్ణించారు.

కేవలం వ్యాపారమే పరమావధికాకుండా రైతులకు సస్య యాజమాన్యంలో, అతి క్లిష్టంగా ఉన్న నీటి యాజమాన్యంలో, కోత అనంతర ప్రక్రియల్లో సహాయపడేందుకు స్థాపించిన వ్యవసాయ పరిశోధనా – అభివృద్ధి క్షేత్రాలు తమ కంపెనీ లక్ష్యాలను సుగమం చేశాయని వివరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించేందుకు, మిగిలిన సామాజిక వర్గాల్లో దిగ్గజాలుగా కొంత మంది సునాయాసంగా పొందుతున్న ప్రచారం కష్టపడి పనిచేసే రైతుకు దక్కాలనే ఉద్దేశంతోనే రంగుల హరివిల్లులాగా అగ్రిక్లినిక్ పత్రికను గత 6 సంవత్సరాలుగా ప్రచురిస్తున్నామని తెలిపారు.

రైతులతో వారి కష్టాల్లో పాలు పంచుకునేందుకే నోవా రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించామని, వ్యవసాయ విద్యలో పట్టభద్రులైనవారిచే రైతుకు సంబంధించిన సస్య, నీటి యాజమాన్య పద్ధతులను ఇతర ఆధునిక వ్యవసాయ ఆవిష్కరణలను ప్రతినిత్యం సమాచార సాంకేతిక ప్రక్రియ ద్వారా రైతులకు చేరవేస్తున్నామని కార్యకలాపాలను సోదాహరణంగా వివరించారు.

తొలుత ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులకు, ఇతర ప్రముఖులకు సంస్థ బిజినెస్ హెడ్ మహమ్మద్ అలీ పేరు పేరునా స్వాగతం పలికారు. సంస్థ ఉత్పాదకాలపై వై. శ్రీకాంత్, ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య వ్యవహారాలపై పి. అజయ్‌బాబు, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాలపై పి. సుధాకర్, ఉత్తర భారతదేశ కార్యకలాపాలపై సయ్యద్ ఫాజల్ అహ్మద్ ప్రసంగించారు.

మంత్రుల చే 'అగ్రిఫెస్ట్' బ్రోచర్ ఆవిష్కరణ :

ఈ సందర్భంగా తొలిసారిగా జూన్ 3,4,5 తేదీల్లో అగ్రిక్లినిక్ మాసపత్రిక, వీనస్ ఇండియా ఈవెంట్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో గుంటూరు ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగే గొప్ప వ్యవసాయ ప్రదర్శనకు సంబంధించి పోస్టర్‌ను, బ్రోచర్‌ను మంత్రులు, ఏలూరి, కంపెనీ ఉన్నతాధికారులు కలసి ఆవిష్కరించారు. ఇదే సందర్భంగా నూతన సంస్థ నోవా అగ్రిసైన్సెస్ ప్రైవేటు లిమిటెడ్ ఉత్పత్తుల వివరాలను తెలిపే బ్రోచర్లను, కంపెనీ వెబ్‌సైట్‌ను, డైరీని ఆవిష్కరించారు. ఇప్పటి వరకు పురుగు మందులు, ఇతర రసాయనాల, కలుపు మందులకు సంబంధించి 148 ఉత్పత్తుల తయారీకి కంపెనీకి అనుమతి రాగా 36 రకాలను ప్రస్తుతానికి విడుదల చేశారు. కొత్త మాలిక్యూలతో భవిష్యత్‌లో మరిన్ని వినూత్న ఉత్పత్తులు తయారీ, మార్కెటింగ్‌కు రంగం సిద్ధంచేస్తున్నారు. ప్రస్తుతం సస్య యాజమాన్యంలో ఉన్న అగాధాలను పూడ్చేందుకు కంపెనీ మరిన్ని ఉత్పత్తులను రంగంలోకి దించనుందని సిఎండి ఏలూరి తెలిపారు. ఉత్పత్తుల్లో మంచి ప్రమాణాలు అమలు అయ్యేందుకు, నూతన ఆవిష్కరణలు, పంటలపై అవగాహన, పరిశోధన చేసేందుకు నిపుణులతో కూడిన ఆధునిక అభివృద్ధి-పరిశోధనాశాల అందుబాటులో ఉందని కూడా ఏలూరి వెల్లడించారు.

ఆనందోత్సాహాల మధ్య నోవా అగ్రిసైన్సెస్ నూతన ఉత్పాదకాల విడుదల వేడుకల్లో కంపెనీతో చిరకాల అనుబంధముండి, ఉత్తమ సేవలందిస్తున్న డీలర్లను మంత్రుల చేతుల మీదుగా ఏలూరి సత్కరించారు.

- అగ్రిక్లినిక్ డెస్క్

రామోజి ఫిల్మ్‌సిటీలో నోవా అగ్రిసైన్సెస్ ప్రై. లిమిటెడ్ ప్రారంభోత్సవ దృశ్య మాలిక

AGRI FEST - 2016
Empowering Rural India

Mega AgriFest 2016

NTR Stadium Gunturu, June 3, 4, 5

Farmers,
Trade, Technologies,
Inputs and Extension
under one Roof

Organizer

Venus
INDIA EVENTS PVT. LTD.

Introduction

•Agriculture along with allied sectors, is the only largest employment provider in India. It also contributes a significant figure to the Gross Domestic Product (GDP). Sustainable agriculture, in terms of food security, rural employment and environmentally sustainable technologies such as soil conservation, natural resource management and bio-diversity protection are essential for real rural development. Indian agriculture and allied activities have witnessed a green revolution, a white revolution, a yellow revolution and a blue revolution.

Profile

- Around 200 Exhibitors
- Pesticides and fertilizers , Seeds, Flori & Horticulture, Drip Irrigation , Farm mechanism, Technology based companies. Plastic culture , Poultry, Dairy , Aqua Culture , Agri Business, nurseries and other sectors.
- Daily Work Shops / Seminars will be addressed by prominent and reputed scientists and technologies.
- Daily Cultural Programs related to rural culture and development
- Spread Over 10,000 sq meters, Daily 30 thousands visitors expected , Comprehensive free work shops/seminors, Thousands of farmers participating in the work shops.

Seeds, Pesticides, **Fertilizers, Dairy, Horticulture,** Aqua Culture **Farm Mechanization,** Plastic Technology and **Water Management**

Flat No. 401, Medha Residency, Pochamma Colony,
Manikonda, Rajendranagar Mandal,
R.R District, Hyderabad- 500089.

Ph : +91 7331141228 / 08413402926
Email: venusevents999@gmail.com

www. veenavenusevents.com

Sponsors :

ANDHRA PRADESH Sunrise State

అగ్రిక్లినిక్ సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

Department of Agriculture Department of Horticulture

రైతు సాధికార సంస్థ

ATMA Agricultural Technology Management Agency GUNTUR (AP)

NOVA AGRI SCIENCES PVT. LTD

భారత దేశ సేద్య రంగానికి నోవా అగ్రిటెక్ వారి మరో కానుక.....

వ్యవసాయ, రైతు సేవలో నవశకం....

NOVA™

AGRI SCIENCES PVT. LTD

అన్ని రకాల పురుగు, తెగుళ్ళు మరియు కలుపు మొక్కల నివారణకు

నోవా అగ్రిసైన్సెస్ వారి అత్యద్భుత

ఉత్పాదనలు మీ చెంతకు....